# తెలుగు జ్యోతి

తెలుగు కళా సమితి వారి సారస్వత మాస పత్రిక

# Telugu Jyothi

A Literary Magazine from
The Telugu Fine Arts Society, Inc.


## MAHA SIVARATHRI



## మహా శివరాత్రి

FEBRUARY 25, 1998

ఫిబ్రవరి 25, 1998

Bulk Rate
US Postage
Paid

Address Correction Requested

FEBRUARY 1998

# ABSON
# IMPORTS, INC.

1628 Oak Tree Road, Suite #4
Edison, NJ 08820 (opp. Burger King)
TEL: (732) 205-1515; FAX: (732) 205-1516

email: absil@aol.com

On other days by appointment only

నాణ్యత కలిగి అపురూప నైపుణ్యతతో తీర్చిదిద్దిన

మా షోరూమును సందర్శించండి

మీ సలహాలు మాకు అత్యంత ప్రీతికరం

**We carry Freshwater Pearls, Coral, Goldstone, Jade & Semi-Precious Beads, Readymade Semi-Precious Stone Necklaces ... and much, much more! You are invited to come and visit our new showroom and**

## TAKE ADVANTAGE OF OUR GOOD QUALITY & PRICES

*On Other Days By Appointment Only*




1096/997

# TFAS NEWS AND FUTURE EVENTS

Dear friends,
On January 25, 1998, TFAS new executive meeting took place at my residence. More than 30 people including the new and the past committee members as well as several non-committee members attended this meeting and expressed their opinions. I thank everyone for their input and interest in the organization. Hopefully TFAS turns a new leaf in near future.

Here are some upcoming events. On February 22, TFAS is arranging the 'New Telugu Meet' - an informal gathering to welcome all new Telugus into the community. Please introduce a new member to the organization.

The next executive committee meeting will be held on March 8. Anyone interested to attend, please contact Kalasapudi Srinivasa Rao.

We are also starting a group of performing artists. Anyone interested in music and drama, please contact me to join the group. More details next time.

**Janani Krishna, President, TFAS**

వేమూరి చంద్రావతి ట్రస్టువారు ప్రతిసంవత్సరం తెలుగుజ్యోతిలో జనవరి నుండి డిసెంబరు వరకు ప్రచురించిన వ్యాస, కథలలో ఉత్తమమైన వాటికి బహుమతులనివ్వాలని నిర్ణయించారు. వ్యాస, కథారచయితలు అమెరికాలో నివసిస్తూవుండాలనేదొకటే నిబంధన. శ్రీ వేమూరి వేంకటరామనాథం గారు ఈ ట్రస్టును నిర్వహిస్తున్నారు కాబట్టి వారి వ్యాసాలు పోటీలలో స్థానం లేదని ఆయన కోరికపైనే నిశ్చయించాం.

**1997లో బ హుమానానికి ఎన్నికైన కథ**

## శ్రీ యం.యస్. ప్రకాశరావుగారి "బళ్లా – ఒడలు"

**1997 లో బ హుమానానికి ఎన్నికైన వ్యా సం**

## శ్రీ మూర్తి భావరాజుగారి "అసలు కంటే ఎక్కువది"

ఏప్రిల్ నెలలో ఈ బహుమానాలు అందజేయబడుతాయి. తె.క.స., తెలుగు జ్యోతులు బహుమతి గ్రహీతలనభినందిస్తున్నది.

**Ugadi - Saturday, April 04,1998 - In Central NJ , ఉగాది పండుగ – శనివారం, ఏప్రిల్ 04, 1998, మధ్యంతర న్యూజెర్సీలో**

TFAS announces the 1998 Ugadi Celebrations on April 04, 1998. Time and location are to be announced shortly. There will be a cultural program with music, dance and drama. For participation please call Dr. Sathyam Upadrashta (732) 329-0908 before March 1, 1998. Please mark your calendar and celebrate TFAS Ugadi Function with family and friends. తెలుగు కళా సమితి ఏప్రిల్ 04,1998, శనివారంనాడు ఉగాది పండుగ జరుపనున్నది. స్థల సమయములు తరువాత తెలుపబడుతుంది. నృత్య, నాటక, సంగీత, సాహిత్య కార్యక్రమములలో పాల్గొనదలచినవారు మార్చి 1, 1998 లోపల డా. ఉపద్రష్ట సత్యం (732) 329–0908 గారిని సంప్రదించండి. మీరందరూ మీ సకుటుంబ, స స్నేహిత సమేతంగా ఈ తె.క.స. పండుగలలో పాల్గొనగలరని ఆశిస్తున్నాము.

New Telugus Meet,Saturday,Feb.22, 1998, 12.00-3.00PM at 10 Taylor Run, Holmdel, NJ 07733, (732) 947-0404.
TFAS extends an invitation to all New Telugu members of the community to attend an informal gathering and to get them introduced to the community. మన మధ్య క్రొత్తగా విచ్చేసిన తెలుగు మిత్రులకు పరస్పరం పరిచయ సమావేశం ఫిబ్రవరి 22, 1998, మధ్యాహ్నం 12 నుండి 3 గంటలవరకు 10 టేలర్ రన్, హోమ్‌డెల్, న్యూ.జె. 07733, 732–957–0404లో ఏర్పాటుచేయబడింది. తె.క.స. ఈ క్రొత్త మిత్రులను ఆహ్వానిస్తున్నది. For Info and RSVP: Dr. K. Srinivasa Rao, (718) 347-9070, Dr. Janani Krishna, (732) 957-0404, Mrs. Seetha Avatapalli (609) 275-2802.Mr. Shanthi Kumar (732) 389-3008, Mr. Ramanamurthy Mallela(732) 274-9356, Mr. Sarma Chitti (732) 777-1302.

Telugu Performing Artists' Group: తెలుగు కళాకారుల సమూహం,Sat.Feb.22, 1998, 4.00-6.00PM at 10 Taylor Run, Holmdel, NJ 07733, (732) 947-0404. Thoughts and efforts are being put together to start a group of Telugu performing artists. Any one interestd in light music and drama ( in New Jersey, New York and Philadelphia area) are requested to join the group. We can paln the entertainment for our tri-state Telugu functions well in advance through thsi group. Interested people are requested to attend the meeting .. న్యూజెర్సీ, న్యూయార్క్, ఫిలడెల్ఫియాలో నివసిస్తున్న లలితసంగీతకళాకారులను, నాటిక, నాటకముల నటీనటులను ఒక్కచోట కలిపేనిమిత్తం శనివారం, ఫిబ్రవరి 1998న 10 టేలర్ రన్, హోమ్‌డెల్, న్యూ.జె. 07733, ఫోను 732–957–0404, మధ్యాహ్నం 4 నుండి 6 వరకు సమావేశం ఏర్పరచబడింది. ఔత్సాహికులు ఈ క్రిందివారిని సంప్రదించమని ప్రార్థన.For Info and RSVP: Dr. K. Srinivasa Rao, (718) 347-9070, Dr. Janani Krishna, (732) 957-0404, Mrs. Seetha Avatapalli (609) 275-2802.Mr. Shanthi Kumar (732) 389-3008, Mr. RamanamurthyMallela(732) 274-9356, Mr. Sarma Chitti (732) 777-1302.

# తెలుగు జ్యోతి

************************************

సంపుటి:15   ఫిబ్రవరి 1998   సంచిక:2

************************************

**The Telugu Fine Arts Society, Inc.**
**(A tax exempt and not for profit corporation)**
**450 Westend Ave. #48, No. Plainfield, NJ 07060**

తెలుగు కళా సమితి



**Editor, Telugu Jyothi**
Dr.Kidambi Raghunath
1 Woodlake Drive
Piscataway, NJ 08854
P: (732) 463-0876
F: (732) 463-1221
Kidambi1@aol.com

**Associate Editor**
Dr. Murty P. Bhavaraju
1061 Vail Road
Parsippany, NJ 07054
P: (973) 334-4586
F: (973) 334-9086
murtypbhavaraju
@worldnet.att.net



**Board of Trustees**
**1998 & 1999**

_President_
Dr. Mrs. Janani K. Krishna
10 Taylor Run .
Holmdel, NJ 07733
P: (732) 957-0404
F: (732) 264-1102
sjkbkrish@worldnet.att.net

_Vice President_
Dr. Rama K. Narra
P: (732) 828-8268
F: (732) 828-9222
narrark@aol.com

_Secretary_
Dr. K. Srinivas Rao
76-22, 265th St.
New Hyde Park, NY 11040
P: (718) 347-9070
F: (718) 343-3429
rao@lij.edu

_Treasurer_
Mr. Rao. P. Potharlanka
P: (973) 927-5605
rao@nac.net

**Committees**

_Annual Events_
Dr. Satyam M. Upadrashta
P: (732) 329-0908
dsr@vnet.ibm.com

_Membership Services_
Mr. Murali R. Kolli
P: (914) 357-1196
mrkolli@aol.com

_Special Programs_
Mr. Dwarkanath Polepalle
P: (718) 969-4460

_Community Affairs:_
Mrs. Seetha Avatapalli
P: (609) 275-2802

_Youth Affairs:_
Dr. Prem Nandivada
(732) 536-6375

================

**_Advisor:_**
Mr. Venkaiah Dama
P:(718) 762-7173
F: (718) 359-7384

**_Year 2001 Coordinator_**
Dr.Rama K. Jonnada
P: (973) 267-1764
F: (973) 455-0874


## మామాట

జనవరి 25న తె.క.స. క్రొత్త కార్యవర్గము, కొంతమంది సమితి శ్రేయోభిలాషులు కలుసుకుని ఐదు గంటలు తీవ్రంగా మన సమితి యొక్క భవిష్యత్తు గురించి చర్చించారు. ఎటువంటి సాంస్కృతిక (cultural), సారస్వత (literary), వినోద (entertainment) కార్యక్రమాలు సభ్యులను ఆకర్షిస్తాయి? తెలుగు జ్యోతిలో సారస్వత వ్యాసాలు, కథలు, పద్యాలు, రోజు ఉండే మన సమస్యలకు సలహాలు, సభ్యుల గూర్చి వార్తలు, ఇతర విశేషాలు... వీటిలో ఏవి ముఖ్యం, ఎన్ని పేజీలు ఉండాలి? పెద్దల, పిన్నల క్లిష్ట సమస్యల (e.g. abuse) పరిష్కారానికి తె.క.స. తోడు పడాలా? మన పిల్లల కాలేజి, ఉద్యోగం, పెళ్ళిళ్ళు... వీటికి ఎంత సహాయం చేయాలి? భారతదేశాన్నించి వచ్చి పాట, నాట్యం, నాటకంతో మనని ఆనందింప జేసే కళాకారులు డబ్బు చేసుకునే బాధ్యత ఎంత మనకి? ఎప్పటికైనా తె.క.స. భవన నిర్మాణం జరుగుతుందా?

ఈ సమితి ప్రారంభించిన పెద్దలకి (ముసలివాళ్ళు కాదు) పిల్లల ఆసక్తులు, అవసరాలు తెలియవేమో నని కొంతమంది సందేహం తెలిపారు. కొత్త కార్యవర్గంలో అన్ని వయస్సులవారు ఉన్నారు కనుక ఈ విషయాలను ఇంకా చర్చించి, తగిన కార్యక్రమాలను ముందు, ముందు ఏర్పాటు చేస్తారని ఆశిస్తున్నాను.

అయితే ఒక ముఖ్య విషయం: 'మన తెలుగు సంస్కృతి ఈ దేశంలో మన ముందు తరాలలో వర్ధిల్లాలి ' అన్నది తె.క.స. అభ్యుదయం. ఈ అభ్యుదయం, సభ్యుల సంఖ్య పెంచడం, వినోద కార్యక్రమాలలో హాలు (తె.క.స.ఖజానా) నింపడం కన్న చాల కష్టమైనది. చదువులు పూర్తయి, ఉద్యోగాలలో చేరి, పెళ్ళిళ్ళు కూడ అయిన మన పిల్లలు వాళ్ళంతట వాళ్ళు తె.క.స. సభ్యులై, కార్యవర్గంలో చేరడానికి ముందుకు వస్తే కాని తె.క.స. అభ్యుదయం విజయవంతం అయినట్లు కాదు!

...భావరాజు మూర్తి

## విషయసూచిక


TFAS News and Future Events.............................. 3
మామాట.............................................. 4
కాళేశ్వరక్షేత్రం..... మాడుగుల నారాయణ మూర్తి...................... 5
శివరాత్రి............. మాడుగుల నారాయణ మూర్తి...................... 5
20 questions of the month... Bharati Kalasapudi ......... 7
TFAS Sangeetha Murthy Traya Dinovatsam ................ 8
మెఱుపులు..... వేమూరి వేంకటరామనాథం............................ 9
హైదరాబాదు లేఖ..... ముదిగొండ శివప్రసాద్.......................... 11
ఇంతేనా..... రాధిక నోరి............................................ 13
ఇరవయ్యవ శతాబ్దపు తెలుగు కవులు..... కల్లూరి శ్యామల............ 17
Who Am I!..... Sripriya Radhakrishna ......................... 20
Counting in Telugu..... V. Vemuri.................................. 21
When Two Cultures meet ..... S. Gavarasana............ 24
Yaksha ..... Sai Sivanand Tunuguntla............................ 25
లోయ–శిఖరం..... డి. శివప్రసాద్.................................... 26
అమ్మ ...... ఎల్.ఆర్. స్వామి ............................................ 28
సాహితీ పిపాసి తిరుమల రామచంద్ర .....నిఖిలేశ్వర్..................... 30
నేటి సాహిత్య విమర్శ ...... తిరుమల రామచంద్ర........................ 31
ప్రకృతి–పరమేశ్వరుడు..... సుప్రభ ......................................... 33
పాహిమాం..... సుప్రభ ...................................................... 34
స్మృతిలో ముగ్గు ..... సన్యాసి.................................................. 34
సినిమాల్లో స్త్రీ పాత్రలు..... జి. కృష్ణమోహన్................................... 35
Matrimonials.............................................................. 37
Answers to 20 Questions............................................. 38



**Advertisement Donations**

Inside full page: $300; Half Page: $175; Quarter Page: $100; Business Card: $50 per year. Please call the editor for cover page ads. Our year is usually from January to December, but we can prorate the rates for part year.

**************************************************

The views expressed in the articles published in this magazine are those of the authors and not necessarily of the editors or the Telugu Fine Arts Society.

**************************************************



We acknowledge with thanks Mr. Datla Narayanamurthy Raju, the Editor and the management of Andhra Jyothi weekly and Mr. K.V. Govinda Rao, the Editor of Wisdom magazine for permitting us to publish articles from their magazines.

# కాళేశ్వరక్షేత్రం

–మాడుగుల నారాయణ మూర్తి, Bambar, AP

త్రిలింగ క్షేత్రాల్లో ఒకటైన కాళేశ్వర క్షేత్రం వరంగల్‌కు ఉత్తరాన 100కి.మీ. దూరంలో గోదావరి తీరాన ఉంది. గోదావరి, ప్రణీత, సరస్వతీ నదులు త్రివేణి సంగమ తీరం. దండకారణ్యంలో వెలసిన ఈ పవిత్ర స్థలంలో శ్రీకాళేశ్వర ముక్తీశ్వర స్వామి వెలసి యున్నారు. ఎక్కడ చూచినా శివుడు ఒకే పానవాట్టంపై తానొక్కడే ఉంటాడు. కాని ఇక్కడ ప్రత్యేక రీతిలో ఒకే గద్దె (ప్రాణవట్టము)పై కాలేశ్వరుని (యముని పేరుతో) ఒక్క శివలింగం, ముక్తినిచ్చే ముక్తేశ్వరుని పేరుతో మరో లింగం వెలిసి ఉన్నాయి. యముని పేరు గల కాళేశ్వరునికి తొలి పూజ జరపాలని, ముక్తేశ్వరునికి మలి పూజ అని స్కాందపురాణంలో సనత్కుమార సంహితలో 16 అధ్యాయాలలోగల కాళేశ్వర ఖండం అనే భాగంలో పేర్కొన్నట్టు ఆచరిస్తారు. త్రిలింగ క్షేత్రాల్లో ఒక్కటిగా కాళేశ్వరం ఉన్నట్లు ప్రతాపరుద్రీయం అనే గ్రంథంతో కాకతీయ రాజుల ఆస్థాన పండితుడు విద్యానాథుడు పేర్కొన్నారు. యముని కోరికచే విశ్వకర్మ నిర్మించిన (కాల+ఈశ్వరం) కాలేశ్వరం గ్రామ పుట్టుక, ఒకే పానవాట్టంపై రెండు లింగాలుండటానికి గల కారణాలు స్కాంద పురాణంలో వివరింప బడ్డాయి. దాని ఆధారంగా ఒక రోజు బ్రహ్మదేవునికి ఇరువైపుల గంగ, గౌతమి ఆసీనులై ఉండగా నారదుడు వచ్చి ఇరువురిలో పవిత్రులెవరో వారికి నమస్కారమని అన్నాడు. తన తీరమున మృతి చెందిన వారికి ముక్తి నిచ్చే విశ్వేశ్వరుడున్నాడని గంగ వాదించగా, గోదావరికి తలవంపైంది. దర్శన మాత్రమునే ముక్తినిచ్చే విధంగా ముక్తేశ్వరుని కోసం గోదావరి తపస్సు చేసింది. ఆమె కోరిక మేరకు ముక్తి నిచ్చే ముక్తేశ్వరుడిగా వెలిశాడు. లోకంలోని భక్తులందరూ పుణ్యం చేసి స్వర్గానికి వెళ్ళగా యమునికి పని లేకుండా అయింది. అతను బ్రహ్మ గురించి తపస్సుచేసి భోళాశంకరుని తప్పిదం వల్ల తనకు ఏర్పడిన అవరోధాన్ని వివరించాడు. బ్రహ్మ సలహా మేరకు శివుడు యమునికి తన ప్రక్కన లింగరూపంలో ఉండమని ఆదేశించడంతో కాళేశ్వరుడై యముడు వెలిసాడు. ఎవ్వరైతే యముని గౌరవించి పూజించి తర్వాత ముక్తేశ్వరుణ్ణి పూజిస్తారో వారు స్వర్గానికి వెళ్ళుతారని, యమున్ని నిర్లక్షణ చేసిన వారు నరకానికి వెళ్ళుతారని వరం ఇచ్చాడు. అప్పటి నుంచి కాళేశ్వర ముక్తేశ్వరులకు వరుస క్రమంలో పూజించే పద్ధతి ఏర్పడింది. ఈ క్షేత్రంలో ముక్తేశ్వరునికి రెండు నాసికా రంధ్రాలున్నాయి. అభిషేక సమయంలో వాటిల్లో ఎంత ద్రవపదార్థాలు పోసినా నీళ్ళు పోసినా నిండవు. ఎక్కడికి వెళ్ళుతుందో మర్మం తెలియదు. ఆ నీళ్ళు సరస్వతి మరియు, గోదావరి, ప్రణీత నదుల కలిసే స్థలం లోకి వెళ్ళటం వల్లే త్రివేణి గా మారినట్టు స్థానికులు చెబుతారు.

శ్లో॥ కాళేశ్వరం మహాక్షేత్రం ముక్తీశ్వర సమన్వితం
కాళేశ్వరో మహాదేవో భుక్తి ముక్తిం ప్రదాస్యతి
కాళేశ్వర నివాసోవా కళేశ్వర నిరీక్షణం
కాళేశ్వరస్య స్మరణం సర్వ పాప ప్రణాశనం
గౌతమీ యామ్య దిగ్భాగే యమస్యాస్తి మహాపురీ
కాళేశ్వరేపి వసతాం మూర్తిం దద్యాన్మహేశ్వరః

'యవాధికః కుతో హేతో కాశ్యాత్ కాళేశ్వరో భవతు' కాశీకంటే కాళేశ్వరం వరముల్లంత వాసిగలదని శాస్త్రాధికం.

ముక్తీశః పరమోదేవః పార్వత్యా సహితో విభుః
భూతానాం దర్శనా దేవ మూర్తి లక్ష్మీం దాదిత్యజః

శివరాత్రి రోజు అన్నపూర్ణా సదాపూర్ణ సహిత కాళేశ్వర ముక్తీశ్వరులకు కల్యాణ మహత్యము చేసి సుమారు లక్షమంది భక్తులు పవిత్ర త్రివేణి స్నానమాచరించి ఈశ్వరునికి అభిషేకాలు చేసుకుని జాగరం చేస్తారు. భక్తులకు అవసరమైన వసతులు గల వసతి గృహాలు, అన్న సత్రాలు, బస్సు సౌకర్యం ఉంది.

# శివరాత్రి

కాలుని నామధేయమున కానలలోపల కాంతి మీటచున్
వేలుపు ముక్తినాథునిల వీడక ప్రక్కన తోడునుండగా
పాలిత శంకరుండలర పాపములన్నియు పారద్రోలుచున్
చాలగ వేడుకొన్న మదిశాంతిని భక్తిని పెంపుసేయునే

కాళేశ్వరంబులో కాలుని సేవించి
ముక్తీశు పూజించు ముదము మీర
శ్రీశైల పురమున శ్రీ మల్లిఖార్జును
తలవంచి మ్రొక్కితే ధనములొసంగు
ఆరామములలోన నాదరమ్మును పొందు ద్రా
క్షారామము గనిన కనులవిందు
భామిని పార్వతి భాగ్యమ్ము లీయగా
భీమేశు దయచేత భీతి తొలగు
పరమ శివ లీల ఏమని పలుకవచ్చు
భవము పోగొట్టి పాపులకు బాటజూపు
తెలుగు నేలన వెలసెను తేజమలర
మూడు లింగాలు మురిపాల మోక్షమిచ్చు

వేముల వాడలో నిలిచె వేలుపు నీశ్వరు రాజు పేరుతో
సోముడు పాలకుర్తినిల సొంపగు పార్వతి తోడునుండగా
రాముడు లింగధారియగు రామస నీశుడు; రుద్రదేవుడై
కామితమీయ వచ్చె కదా కాంక్షల కోరిన వేయికంబముల్

కాళేశా కరుణించు వేగ కలిమిన్ కాత్యాయనీ వల్లభ
భోళాశంకర పార్వతీశ పుడమిన్ బ్రోవనురావేలరా
నీలీలం దెలియంగ మాకు త్వరమా నిక్కమ్ము పోషించి మో
పాలాక్షా సతతమ్ము వేడు బలమున్ భాగ్యమ్ము మాకీయరా

గౌతమ తీరమందుగల కాలుని ముందర గ్రామ సీమలో
రైతులు సాగు చేయకనె రంజిలు భస్మము నారికేళమై
రౌతుల పంట పండె యల రారు యిక్కడి చోద్యమొకదా
ప్రీతిగ కాంతి నిచ్చునది భేషజమాగత దేహపుష్టికిన్

--మాడుగుల నారాయణ మూర్తి
బంబార, ఆం.ప్ర.

# WORLD CLASS TRAVEL

**A FULL SERVICE TRAVEL AGENCY**

IATA ARC CLIA





GOLF VACATIONS

**DOMESTIC & INTERNATIONAL AIR TICKETS**

**AMTRAK TICKETS & VACATIONS**

**HOTEL & CAR RESERVATIONS**

**VACATION PACKAGES DOMESTIC & WORLD WIDE**

**DREAM CRUISES TO FIT EVERY BUDGET**

SKI PACKAGES



**VISA SERVICES & PASSPORT PHOTOGRAPHS ON PREMISES**

**SPECIAL GROUP RATES**

**INCREDIBLE SPRING BREAK PACKAGES**

**FOR YOUR CONVENIENCE WE ARE OPEN**

**MONDAY THROUGH FRIDAY**
**9AM – 6PM**

**THURSDAY 9AM-- 8PM**
**SATURDAY 10AM – 5PM**

**1329 PRINCE RODGERS AVENUE**
**(ACROSS BRIDGEWATER COMMONS)**
**BRIDGEWATER**
**NEW JERSEY 08807**

**PHONE: (908) 722 8300 FAX: (908) 722 1990**

---

ప్రశాంతంగా మీ ప్రయాణం కొనసాగాలంటే, మీ విశ్రాంతి దినాలలో కులాసాగా గడపాలనుకుంటే మీ ప్రయాణసౌకర్యాల నిమిత్తం మా ఉపాధ్యక్షురాలు శ్రీమతి ప్రేమ రొద్దంను సంప్రదించండి.

0198/1298

# 20 Questions States in the United States

*- Bharati D. Kalasapudi, New Hyde Park, NY*

1. Which was the first state in the United States?
2. Which was the fiftieth state in the United States?
3. Which is the largest state in the United States?
4. Which is the smallest state in the United States?
5. What is the most densely populated state in the Unites States?
6. What is named for England's Queen Elizabeth the first?
7. Which state is named for one of the US presidents?
8. Which state did the first European to land on the mainland USA set foot in?
9. Which is the northern most state in the continental US?
10. Which is the largest state east of the Mississippi River?
11. Which state usually catches the most fish in the nation?
12. Which state is famous for its potatoes?
13. In 1909, the world's first paved road was laid in which state?
14. The rose is the state flower for which state?
15. Women in which state were first given the right to vote?
16. Which state is nicknamed the Lone Star State?
17. The Declaration of Independence was signed in which state?
18. Which state is nicknamed The Golden State?
19. Which state has the largest number of employees?
20. The first religious group landed in what is now this state?

.... Answers on P. 38





• 22 kt. GOLD SETS
EXCLUSIVELY DESIGNED
With.
• Precious & Semi Precious Stones
• Ear Rings, Rings, Bangles,
• Bracelets, Pendants, etc.
• Both South & North Indian Designs.

24 kt. GOLD BANGLES,
• CHAINS, COINS etc.
• PEARLS • CORAL
• JADE • GARNET
• CRYSTALS etc.

• FASHION JEWELRY SETS
(Gold Plated) In Semi Precious Stones, For All Occasions.

CORAL & JADE NOVELTY INC.
80-35 159th STREET, JAMAICA N.Y. 11432
CALL SHANTA BHAT • 718-591-5154

*"Sangeetha Gnanamu Bhakthivina Sanmargamu Galade Manasa"*

**THE TELUGU FINE ARTS SOCIETY, Inc.**
AND
**HINDU TEMPLE AND CULTURAL SOCIETY OF USA Inc.**
IN COOPERATION WITH
**THE TELUGU CULTURAL CENTER**

CORDIALLY INVITES YOU TO CELEBRATE

# *SANGEETHA MURTHY TRAYA DINOTSAVAM*
***in honor of Sarvasri Thyagaraja, Syama Sastri, and Muthuswamy Dikshitar***

**on Saturday, March 21, 1998**

***at Sri Venkateswara Temple (Balaji Mandir) and Community Center***
***780 Old Farm Road, Bridgewater, NJ 08807***
***(908) 725-4477***

| | |
|---|---|
| 08:30 - 09:00 AM - | Pooja |
| 09:00 - 10:30 AM - | Group Singing of Dikshitar's composition("Vathapi" in Hamsadhwani ragam), Thyagaraja's Pancharatna Kirtanas, and Syama Sastri's Swarajathi ("Kamakshi" in Bhairavi ragam) |
| 10:30 - 12:30 PM - | Participation in singing of the compositions of the Trinity* |
| 12.30 - 01.15 PM - | Lunch |
| 01.15 - 03.00 PM - | Participation in singing of the compositions of the Trinity* |
| 03:00 - 05.00 PM - | Vocal Concert: ***Srimathi Simantini Kauta***<br>Violin: ***Sri K.S. Mani,***<br>Mridangam: ***Sri Suresh Ramachandran***<br>Kanjira: ***Sri Kumarakanthan*** |

**<u>* CRITERIA FOR PARTICIPATION IN SINGING OF THE COMPOSITIONS OF TRINITY</u>**

In order to facilitate participation by a number of singers, the music teachers and singers were contacted and are encouraged to form groups for singing. Specific time limits are allotted for these groups. They are also requested not to duplicate the songs as far as possible. Individual groups can also participate, if the time permits.. Your cooperation is solicited in making this new format a succeess. Your comments and suggestions are welcome.

***For information, please call:Janani Krishna (732) 957-0404; Sathyam Upadrashta (732) 329-0908; Seetha Avatapalli (609) 275-2802; Anand Sastry (908) 281-7139; Murthy Mallela (732) 274-9356; Madhavi Polepalle (732) 264-7422; Manu Das (732) 463-8832; Prabha Raghunath (732) 463-0876; Bharathi Bhavaraju (973) 334-4586; Ramakrishna Chalikonda (732) 873-3773; Jyothi Rao (718) 886-4647.***

***Directions:*** **<u>1 From New York City</u>**: George Washington Bridge, Lincoln/Holland Tunnel to NJ Turnpike South - Exit 14 to 78 West - Exit 29 to I-287 North to Exit 22A (202/206S) - Pass through 4 lights (~ 3 miles) and make first right onto Old Farm Rd. Temple is on left .**<u>2. From Route 80:</u>** 287 South to Exit 22 (Pluckemin). After the exit at Stop Sign keep right and make jug handle U-Turn to 202/206 South and follow directions as in 1 above. **<u>3. From PA and South Jersey</u>**: Take US Route 1 North or New Jersey Turnpike North (Exit 10) to I-287 North to Route 22 West (Left Exit).~3 miles - 202/206 North (towards Morristown) ~ 5 miles. After you pass the Hoechst Celanese Bldg and one traffic light(Brown Rd) make left turn onto Old Farm Rd. Temple is on left.

# మెఱుపులు : ఉపాధ్యక్ష హర్యక్షములు

– వేమూరి వేంకట రామనాథం, Piscataway, NJ.

సంస్థ నిర్వహణలో దరిదాపు అధ్యక్షుని ప్రమేయం లేకుండానే ఉపాధ్యక్షుడు స్వతంత్రంగా వ్యవహరించేది విశ్వ విద్యాలయాలలోనే. అధ్యక్షుడిని మనం స్ఫుటంగా చూసేది ఒక్క స్నాతకోత్సవంలోనే.

ఉపమాలంకారం ప్రయోగించి ఉపాధ్యక్షుడిని (వైస్–ఛాన్సెలర్ ) హర్యక్షంగా పేర్కొనవచ్చును. అడవిలో హర్యక్షానికి ఉన్నట్లే విద్యారణ్యంలో ఈయనకు సార్వభౌమ్యం ఉంది. అంటే ఈయన పరిపాలన క్రమంలో, వివరాలలో అధ్యక్షుడు (ఛాన్సెలర్ ) జోక్యం కలుగచేసికొనరాదు. అయితే ఈ హక్కును అనుభవించే ఉద్యోగికి–వృత్తి పరమైన నైపుణ్యం ఎలాగో ఉంటుంది అనుకుందాం – వదాన్యత, ఉదాత్తత ఉండాలి. ఇవి సుహృదయతకు, శీలానికి సంబంధించిన సద్గుణాలు. పురాణాలలోని కణ్వాశ్రమంలో జంతు సంతతి అంతా హర్యక్షంతో పాటు కలసి మెలసి చనువుగా సాహచర్యంగా బ్రతికినట్లు తన పరిపాలనలో అందఱు– ఉపాధ్యాయులు, మిగత ఉద్యోగులు, విద్యార్థులు–పరస్పర స్నేహభావంతో మెలగుతూ ఉండాలి; వారలాఉండేట్లు వాతావరణం పెంపొందించ వలసిన బాధ్యత ఈ హర్యక్షంమీద ఉంది. ఈ యోగ్యత లోపిస్తే, తను సింహంగాను, మిగత వారు, పాపం, ఎఱ జంతువులు గాను పరిణమిస్తారు; అన్ని విధాల నిష్ప్రయోజకమైన పరిస్థితి ఏర్పడుతుంది.

ఈ శీర్షికలోని హర్యక్ష పదం సారస్వత సంప్రదాయంలో ఉపయోగించబడింది. మనకు తెలిసిన ఉపాధ్యక్షులలో హర్యక్షములన దగిన వారిని ఇద్దఱిని గూర్చి క్లుప్తంగా ముచ్చటించ వలెనని నాఉద్దేశ్యం. తొలుతనే ఒక గమనిక మనవి చేస్తున్నాను. ఆ యిరువురు వ్యక్తులను పొగడటం కోసం నేనీవ్యాసం వ్రాయటం లేదు – నారికి నా మెప్పు అవసరం లేదు ; వారిని ఉదాహరించటంలో వారి పదవికి గల–ఉండవలసిన–ఔన్నత్య స్థాయిని వ్యక్తీకరించటంనా ప్రధాన–ఉద్దేశ్యం. ఇది చదివి వారెవరో మీరు మఱచి పోవచ్చును, కాని ఉపాధ్యక్షుని స్వరూపం కొంతగానైనా ఆ వ్యక్తులను గూర్చిన చిత్రణం ద్వారా మనస్సులో నాటుకొంటే నా వ్రాతకు కృతార్థత కల్గుతుంది.

ఇది చదివే వారిలో పెక్కురికి ఈ యిరువురు ఉపాధ్యక్షులు ఏకాంతగానో వ్యక్తిగతంగా తెలిసి ఉండవచ్చును. వారికి నా వ్యాసాంశాలు పునశ్చరణ ప్రాయంగా ఉండవచ్చును.

కాని నేను వ్రాసేది కేవలం నేను వారిద్దఱిని ఎఱిగిన నేపథ్యంలో నుంచి మాత్రమే. వారి హర్యక్షత్వం నా మీద ఎలా ప్రభావం చూపిందో, అదివెల్లడి అవుతుంది యీ వ్యాసంలో. వారిని విశ్వ విద్యాలయ–ఉపాధ్యక్షులలో హర్యక్షములని ఎందుకు నేను విశ్వసిస్తున్నానో, తెలుస్తుంది.

మిగత హర్యక్షములు లేవని కాదు ; నాకు తెలిసినవే మఱి కొన్ని ఉన్నాయి– శ్రీ యస్. రాధాకృష్ణన్, శ్రీ లక్ష్మణస్వామి ముదలియార్. నా వ్రాత మాత్రం ఇరువురికి పరిమితమయింది–శ్రీ కట్టమంచి రామలింగారెడ్డి, (సి.ఆర్.రెడ్డి), శ్రీ డి. సదాశివరెడ్డి (డి.యస్.రెడ్డి)–నిజానికి వారి విద్యారంగ విశేషాలకు మాత్రమే. శ్రీ సి.ఆర్.రెడ్డి ఆంధ్ర విశ్వవిద్యాలయానికి ఎన్నో ఏళ్ళుగా ఉపాధ్యక్షులుగా ఉండేవారు; అలాగే శ్రీ డి.యస్.రెడ్డి ఉస్మానియాకు. మొదటివారు తమ రోజులలో విద్యావేత్తల ఎన్నికల ఫలితంగాఉపాధ్యక్షతను సంపాదించుతూ ఉండేవారు, ఎన్నోమార్లు; రెండవవారు ప్రభుత్వం నియోగించటం వలన ఆ పదవిని ఎన్నో ఏళ్ళు నిర్వహించారు. ఈ భేదం నేను తెలియపఱచటంలోఒక అంతర్గత–ఉద్దేశ్యం ఉన్నది. వారి పదవీలభ్యతామార్గం ఏది అన్నది అప్రధానాంశం–ఆరోజులలో, (ఈనాడు వెనుకటి "ఎన్నిక" మార్గం మూసివేయబడింది; అందఱు ఉపాధ్యక్షులను ప్రభుత్వమే నియోగిస్తున్నది.) ప్రభుత్వ నియోగిఅయినా శ్రీ డి.యస్.రెడ్డి 1960 దశాబ్దమధ్యంలో ముఖ్యమంత్రికెదురుగా భీష్మించి తన స్వాతంత్ర్యం తనపదవిగి గల హర్యక్షత్వం నిరూపించుకొన్నారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు, మిగత ఉద్యోగులు–అందఱు ఆయనతో అడుగు కలిపి ప్రవర్తించారు.

శ్రీ సి.ఆర్.రెడ్డి ఉపాధ్యక్షత రోజులలో నేను విద్యార్థిగా చేరాను. మా వక్తృత్వ సభాసన్నివేశాలో ఆయన చాలమార్లు స్వయంగా వచ్చి, సభలలో–ముఖ్యంగా మాక్ పార్లమెంటు వంటి సందర్భాలలో–పాల్గొనేవారు. ఆయన ఇంగ్లండులో విద్యార్థిగా ఉన్నప్పుడు వక్తగా పేరు పొందారు. అది జీవితాంతం నిల్పుకున్నారు. వారి వాగ్ధాటి శ్రీ రాధాకృష్ణన్, సరోజినీ నాయుడుల గంగాప్రవాహంలాంటిది కాదు. హాస్యరసంతో, క్లుప్తతతో కూడిన రసవంతమైన పద్ధతి ఆయనది. ఎదుటివారి హృదయానికి నేరుగా ఆయన పలుకు హత్తుకుపోయేది. ఒక మారు ఒక విద్యార్థి "ఉల్లిపాయ పై పొరను తీస్తాము, ఇంకొక పొర వస్తుంది, అది తీస్తాం, మఱొక పొర వస్తుంది. ఇలా చేయగా చేయగా చివరకు ఏమి వస్తుంది" అని తన ఉపన్యాస ధాటిలో ఉండగా, అధ్యక్షస్థానంలో కూర్చున్న శ్రీ సి.ఆర్.రెడ్డి "కళ్ళలో నీళ్ళు వస్తాయిరా" అన్నారు. (ఆయన పిన్నలను సాధారణంగా "రా" అనేవారు, అది మేము చనువుకు, ఆశీర్వచనానికి సూచనగా తీసుకునేవాళ్ళం.) ఆయన చమత్కారానికి మఱొక్క ఉదాహరణ ఇస్తాను. ఆంధ్ర విశ్వవిద్యాలయంలో ఆ రోజులలో ఆంధ్ర వారోత్సవాలు చేయటం అనువాయితీ అయింది. ఉద్దేశ్యం మన తొలి వైభవం స్మరించటం, మనకు ప్రత్యేక రాష్ట్రం (అప్పటికింకా) లేదన్న వగపును వ్యక్తీకరించటం. ఉత్సవరంగంలో విద్యార్థులు తమ ఉత్సాహం కొలది అలంకరణలు చేసేవారు. ఒక మారు "కాకతీయ ద్వారము, ఒరుగల్లు ద్వారము, విజయనగర ద్వారము" మొదలయినవి ఎత్తారు. శ్రీ సి.ఆర్.రెడ్డి ఆ ద్వారాలలో నడుస్తూ, అభినందిస్తూ, "ఏమిరా, రెడ్డి రాజుల ద్వారం మఱచిపోయినారే" అన్నారు. ఒక సరసుడైన విద్యార్థి తటాలున "అయ్యా, మేము పడిపోయిన రాజుల ద్వారాలే పెట్టాము" అన్నాడు. అతని చమత్కారానికి శ్రీ రెడ్డిగారు మురిసిపోయినారు.

శ్రీ డి.యస్.రెడ్డి వాగ్ధోరిణి కూడ హాస్య ప్రయోగాలతో, క్లుప్తంగా ఉండేది. ఒక స్నాతకోపన్యాస సందర్భంలో శ్రీ అశోక మెహతాను పరిచయం చేస్తూ, "ఆయన పండితుడే కాదు, అలా కనపడతారుకూడ" అన్నారు.

నా మూడేండ్ల విద్యార్థి దశ పూర్తికాగానే ఆంధ్ర విశ్వవిద్యాలయంలో నేను ఉపాధ్యాయుడినైనాను. శ్రీ సి.ఆర్.రెడ్డితో పరిచయం పరి పరి విధాల విస్తృతి చెందింది. ఒక అనుభవం సూచిస్తాను. నాకు చిన్నప్పటి నుంచి కవిత్వం వ్రాయటం అలవాటు. "సంయుక్త" అన్న పద్యనాటికను నాలనర్పు పూర్తి అవుతుండగానే పూర్తిచేసి ఆయనను "తొలి పలుకు" కోసం ప్రార్థించాను. నేనే స్వయంగా అదంతా ఆయనముందు కూర్చుండి చదివి వినిపించాను. అది నిజంగా సింహం గుహలో మేకపిల్ల గంతువేయటం వంటిది. అప్పటికే ప్రశస్తి పొందిన ఆయన సారస్వత విమర్శన దక్షత నేను ఆనాడు కన్నులార తిలకించి అనుభవించాను. శబ్ద స్వరూపానికి ఆపాదించ వలసిన శ్రద్ధ ఆయన నా మనస్సులో చెఱగని విధంగా నాటారు. "ప్రపంచకము" అని నేను ఒక పద్యంలో చదువగానే, "ఆ మాట భారతంలో చూపించరా" అన్నారు. మఱొక విశేషం. సంయుక్త తన తండ్రి జయచంద్రునితో

దేశభక్తి ప్రేరకంగా "భారతదేశము" దాని "అఖండ స్వరూపం" గుఱించి ఉపన్యసించటం గమనించి, నీ పద్యం బాగా ఉన్నది కాని, "భారతదేశం" అన్న ఒక అవిభక్త భావం ఎప్పటినుంచి వచ్చిందిరా? ఘోరీ రోజులలోనా?" అని నవ్వారు. నేపథ్యం భేదం పాటించవలసిన ఆవశ్యకతను ఆవిధంగా స్పష్టీకరించారు. నా పరిశోధన వ్యాసంగంలో ఈ సూక్తి ఎన్నడూ నేను మఱచిపోలేదు.

శ్రీ సి.ఆర్.రెడ్డి–తాను ఉపాధ్యక్షుడు కాక పూర్వమే–సారస్వతరంగంలో అత్యంత మేధావిగా పేరుగాంచారు. వారి "కవిత్వ తత్వ విచారము" అన్న విమర్శన గ్రంథంలో అపూర్వమే కాక, ఎన్నో నూతన దృక్పథాలను రేకెత్తించింది. పింగళి సూరనకు గల వైశిష్ట్యం విశదీకరించారు. వారు వ్రాసిన "ముసలమ్మ మరణము" అన్న చిన్ని పద్యకావ్యంలో త్యాగబుద్ధికి స్త్రీ పెట్టినది పేరు అన్న విషయం వక్కాణించారు. బిల్హణీయము "నీచ" మైన కథాసంవిధానమని వారికి చిన్ననాటి నుంచి నిశ్చితాభిప్రాయం. "నవయామిని" అన్న పేరిట ఒక చిన్న ఖండిక వ్రాసి తమ నూతన కథాచిత్రణం వ్యక్తీకరించారు, వెనుకటిదానిని సంస్కరిస్తూ.

వారికి గల సారస్వతాభిరుచి నా బోటి వారెందఱికో సారస్వత రచనలకనుకూలమైన వాతావరణం చేకూర్చింది. పెక్కురికి తెలియని మఱొక రచన వారు చేశారు, అర్థశాస్త్రం మీద, తెలుగులో. తరువాత వారు అర్థశాస్త్రరంగంలో పరిశ్రమ చేయలేదు కాని, ఒక లౌకికశాఖలోని ప్రజ్ఞకు, శాశ్వతానందంకూర్చే సారస్వతరంగంలోని ప్రతిభకు, వారొక వంతెనవలె ప్రవర్తించారు. విశ్వవిద్యాలయ హర్మ్యానికి ఇంతకన్న కావలసిన తాహతు ఏమంటుంది?

శ్రీ సి.ఆర్.రెడ్డికి, శ్రీ డి.యస్.రెడ్డికి గల సమానగుణం ఒకటి ఉన్నది: విశ్వవిద్యాలయ పరిపాలనలలో ప్రధానమైన గుణం వైజ్ఞానిక దృష్టి అని గ్రహించటం, గ్రహించటమే కాదు అది ఆచరణలో ప్రదర్శించటం. చట్టరీత్యాగాని, మిగత కారణాలవల్ల గాని–యీనాటివలె–ఆనాడు స్థల, కుల, మత తత్వాలకు ఎక్కువ స్థానం లేని మాట నిజమే కాని, ఏ కొలదిగా దేశంలో ఉన్నా, అది విశ్వవిద్యాలయ పరిధిలోనికి ప్రవేశించకుండా తమ పరిపాలన కార్యక్రమం దిద్దుకొన్నారీయిరువురు. వారు నియోగించిన ఉన్నతాధ్యాపకులను చూస్తేనే యీ విషయం తేటతెల్లమవుతుంది. అంతేకాదు, వారు విశ్వసించిన విద్యాలయవేత్తలు కూడ ఏ స్థలము, కులము వారైనా, వారిలో విశ్వసనీయత ఉన్నదా లేదా అన్నదొకటే వారి తాపత్రయం.

మఱొక గుణం, వారిద్దటిలో సమానంగా ఉన్నది, పేర్కొనాలి. ముఖ్య నిర్ణయాలలోను, ఆచార్య–ఉద్యోగ నియామకంలోను వారు ఆ శాఖలలో తమయొద్ద పనిచేస్తున్న వారి అభిప్రాయాలు తీసికొనేవారు. అవి త్రికరణశుద్ధిగా వస్తున్నవి అన్న ధైర్యం వారికి ఉన్నప్పుడే ఇలా చేసేవారు, అయితే వారు విలువకట్టి నియోగించిన వ్యక్తులలో వలసిన విశ్వసనీయతకు లోపం ఉండదుగదా, అది వారికి తెలుసు.

విద్యార్థుల నడవడిని సన్మార్గంలో పెట్టవలెనన్న ఆరాటం వారిద్దరిలోను ఉండేది. అంతేకాక, పిల్లల ఆలోచనావిధానాలు సరియైన మార్గాలలో పరిణతి చెందేట్లుగా వారు ప్రయత్నించేవారు. ఒకమారు ఉస్మానియాలో ఏదో ఒక దేశీయవిపత్తు సందర్భంలో చందాలు ప్రోగుచేయవలసి వచ్చింది. విద్యార్థులు తమ చిన్నచిన్న విరాళాలతో ముందుకు వచ్చారు. శ్రీ డి.యస్.రెడ్డి గారు అన్నారు "మీ కుతూహలం ప్రశంసనీయమే. అయితే మీరు వారానికొకపూటగా భోజనం మాని ఆ పొదుపును విరాళంగా ఈయండి. అప్పుడు ఈ దాతృత్వంలో ఇమిడి ఉన్న త్యాగబుద్ధి మీకు నిశితంగా అర్థమవుతుంది. పైగా కష్టానికి లోనవటం ఏమిటో కొంచెమైనా అర్థమవుతుంది. మీరిప్పుడు ఇస్తామని ముందుకు వస్తున్నారే, ఆ విరాళాలు మీ తలితండ్రులవి, పైగా వాటి విలువ మీరు త్రికరణశుద్ధిగా గ్రహించలేరు."

శ్రీ డి.యస్.రెడ్డి ఆధ్వర్యంలో నేను ఆచార్యపదవిని పండ్రెండేండ్లు నిర్వహించాను. పెక్కురు గల సంస్థలో ఏ విధమైన వికేంద్రీకరణము అవసరమో నాకు విజ్ఞానముఖంగా ఎంత తెలుసునో, ఆయనకు పరిపాలన ముఖంగా అంత తెలుసునని త్వరలోనే కనిపెట్టగలిగాను. ఒక ఉద్యోగిని ఎంతవఱకు ఏయే విషయాలలో నమ్మవచ్చునో, ఎవరి స్వతంత్ర–ఆచరణలపై ఏయే విధమైన పై చూపు బఱపవలసి ఉంటుందో, వీటి అన్నిటిలో ఆయనది తేరిన చేయి.

మన విద్యావ్యవస్థలో ఎన్నో మార్పులు చేయవలెనని అందఱు నిరంతరం మ్రోగుతూనే ఉన్నారు గదా. ప్రతి స్నాతకోపన్యాసంలోను ఈ విషయం మీద పాండిత్యప్రకర్షను ప్రకటించే ఉద్ఘాటనలు ఉంటూనే ఉంటాయి. ఒక మార్పును గుఱించి శ్రీ డి.యస్.రెడ్డి ఆచరణస్థాయిలో ఆలోచించవలసిన సన్నివేశం నాకు బాగా గుర్తు. మార్కులు ఒక్క చివరి పరీక్షకే కాక, "క్లాసువర్కు" కు కూడ ఈయాలి, అమెరికా వంటి దేశాలలో ఈ రెండవ దానికి అధిక ప్రాధాన్యం ఉన్నదని, ఒత్తిడి బయలుదేరింది. సూత్రప్రాయంగా ఇది నిర్దుష్టమైన వాదమే; ఆయనకు తెలుసు. కాని ఆయన అన్నారు "ఇది ప్రవేశ పెట్టగానే చూడండి, ముస్లిం ఉపాధ్యాయుడు ముస్లిం విద్యార్థికి, రెడ్డి రెడ్డికి, బ్రాహ్మణుడు బ్రాహ్మణ విద్యార్థికి, ఈ రకంగా మార్కుల ప్రదానం జరుగుతుంది, మన పరిస్థితులతో." చివరకు ఇరవై శాతం మాత్రం ఇలాంటి అరిష్టానికి లోను చేశారు.

శ్రీ సి.ఆర్.రెడ్డి ఉపాధ్యక్షతలో బహుశః దేశంలో ఏ యితర విశ్వవిద్యాలయంలోను అవలంబించబడని ఉపాధ్యాయోజ్జీవన పథకం ఆచరణలో పెట్టబడింది. (ఆయన వాల్తేరు వదలిన తరువాత కూడ కొన్ని ఏళ్ళు ఇది అలాగే జరిగింది శ్రీ వి.యస్.కృష్ణ ఆధ్వర్యంలో.) విశ్వవిద్యాలయం ప్రారంభించిన తొలిదినాలలో ప్రముఖులైన వారిని–లుడ్విగ్ పుల్చు, జీయాస్తే కోయాజీ, లంక సుందరం, హిరెన్ ముఖర్జీ,

ారంభించిన తొలిదినాలలో ప్రముఖులైన వారిని–లుడ్విగ్ పుల్చు, జీయాస్తే కోయాజీ, లంక సుందరం, హిరెన్ ముఖర్జీ, వి.కె.ఆర్.వి.రావు, పి.యస్.యన్.ప్రసాద్ ప్రభృతులను–ఉపాధ్యాయులుగా ఆహ్వానించారు. క్రమంగా వారు వెళ్ళిపోయినారు. అతి ఫలవంతమైన మార్గం ఒకటేనని ఆయన నిశ్చయించారు. విశ్వవిద్యాలయంలో వివిధశాఖలలో ఉత్తమంగా పరీక్షలలో ఉత్తీర్ణులయిన యువకులను పసికట్టి విదేశాలకు–ముఖ్యంగా ఇంగ్లండుకు–రెండు మూడేండ్ల మేరగా పంపే పథకం ఏర్పఱచారు. అప్పటికే అందులో చాలమందికి పిహెచ్.డి. పట్టాలు ఉన్నాయి. వారు (మఱొక) పిహెచ్.డి.తో తిరిగి వచ్చేవారు. ఈ విధంగా మన విశ్వవిద్యాలయం వైజ్ఞానికంగా ఎంతో ఉన్నతస్థాయిని అందుకున్నది. ఇది శ్రీ సి.ఆర్.రెడ్డి యొక్క సూక్ష్మబుద్ధికి అనన్యమైన తార్కాణం.

ఉత్తమ–ఉపాధ్యాయులను ప్రోగుచేయుటంలో శ్రీ డి.యస్.రెడ్డి కనపఱచిన వైజ్ఞానిక ప్రాధాన్యం ప్రత్యేకంగా పేర్కొన వలసిన ప్రశంసార్హవిషయం. ఏ ప్రాంతానికి చెందినా, ఏ భాష వారైనా, విజ్ఞాన విచక్షణలు లేకుండా పదవులు నింపేవారు. ఇలా చేయగల హర్మ్యక్షములెన్ని ఉన్నాయి, నలుప్రక్కల తిరిగి చూడండి.

ఈ యిరువురు విద్యార్థులకు మంచి చదువు అబ్బవలెనని, ఉపాధ్యాయులు అర్హతగలవారుగా ఉండవలెనని, పాటుపడిన హర్మ్యక్షములు. ఈ నాడు ఉపాధ్యక్షులను గుఱించి వార్తాపత్రికలలో తఱచుగా ప్రచురణమవుతున్న గుసగుసలకు అవకాశం ఉండేది కాదు వారి ఆధ్వర్యంలో.

విశ్వవిద్యాలయాలు విద్యకు, శీలానికి మాగాణి భూములుగా నిల్చి ఉండకపోతే, దేశానికి మోక్షంలేదు, అవి నిల్పటానికి ముఖ్య పరికరం ఉపాధ్యక్ష హర్మ్యక్షం..........

# హైదరాబాదు లేఖ – ఫిబ్రవరి 1998

రిపబ్లిక్‌దినోత్సవంనాడే కాశ్మీరులో ఇరవైయేడు హిందూ స్థానికులను మిలిటెంట్లు చంపి జాతికి సవాలు విసిరారు. శ్రీమతి సోనియా గాంధీ కాంగ్రెసుపార్టీ ప్రచార సారథ్యం స్వీకరించారు. ఈ ఉత్తరం మీరు చదివేనాటికి భారతీయభవిష్యత్రాజకీయ పటం చాలా వరకు మీకు తెలిసేవుంటుంది. బి.జె.పి. వాజ్‌పాయ్, కాంగ్రెసు సోనియా, యు.ఎఫ్. జ్యోతిబాసులు ప్రధాని పదవికి రంగంలో వున్నారు. ఐదవవిడత జన్మభూమి కార్యక్రమం వివాదాలతో ముగిసింది. సంక్రాంతి సంబరాలు అంబరాలను చుంబించలేదు. రాష్ట్రంలో అనావృష్టి – అతివృష్టి వల్ల పత్తిరైతులు పెద్దసంఖ్యలో ఆత్మహత్యలు చేసుకున్నారు. రాజకీయ మార్పిడులు ఎక్కువైనాయి. గాంధీభవన్‌ను కాంగ్రెసు కార్యకర్తలే విధ్వంసం చేశారు. శ్రీ దగ్గుపాటి వెంకటేశ్వరరావు – ఎన్‌టిఆర్ అల్లుడు – బి.జె.పి.లో చేరారు. మోహన్‌బాబు బి.జె.పి. తరఫున ప్రచారం చేస్తున్నారు. దాసరి క్రొత్త పార్టీ తెలుగుతల్లి మేలో ప్రారంభిస్తున్నారు. విజయశాంతి బి.జె.పిలోను, జయసుధ తెలుగుదేశంలోను చేరారు. ఒకనాడు 'చాణుక్యుడు' అని ప్రశంసింపబడ్డ పి.వి. కి ఎన్నికలలో నిలబడేందుకు ఈసారి టికెట్టుకూడా ఇవ్వకూడదని కాంగ్రెసుపార్టీ నిర్ణయించడం హాస్యాస్పదం.

రాష్ట్రసాంస్కృతికశాఖ పక్షాన తెలుగులో నవరచయితలకు రచనలో శిక్షణాశిబిరం నిర్వహించారు. సాంఘికనవల, చారిత్రకనవల – ఇలా భిన్న ఇతివృత్తాలతో నవలలు ఎలా వ్రాయాలో అందులో బోధించడం జరిగింది. సంస్కృతం వాడుకభాషగా చేయాలని 'సంస్కృతభారతి' ఉచిత సంస్కృతసంభాషణా శిబిరంలో 'జాగృతి' పత్రిక సంపాదకులు వి. రామమోహనరావు సూచించారు. స్వర్గీయ తెన్నేటి హేమలత పేరున వంశీవారు సాంఘికనవలల పోటీని ప్రకటించారు. విజ్ఞానదీపిక సంస్థ వైభవంగా మూడురోజుల సాంస్కృతిక మహోత్సవాలు నిర్వహించారు. రాయబారం, భువనవిజయం, తులాభారం నాటకాలు ప్రదర్శించారు. హైదరాబాదులో నలభైరోజుల సాంస్కృతిక పారిశ్రామిక ప్రదర్శన మొదలైంది. సంక్రాంతి నాటి కవి సమ్మేళనాలలో కవులు ఎక్కువమంది 'ఎన్నికలలో ఎన్ని కలలో – ఒక్క చేపకు ఎన్ని వలలో' అంటూ లోక్‌సభ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని కవితలు చదివారు.'మాకూ మీకు మధ్య భేదం – గుడి' అన్న కవిత ఆకర్షించింది. శ్రీ మద్దాళి సుబ్బారావు రచించిన 'రమణ అనుగ్రహ తరంగములు' అనే ఆధ్యాత్మిక గ్రంథం ఆవిష్కరింపబడింది. నేతాజీ శతజయంతి సందర్భంగా కూడా తెలుగులో కొన్నిగ్రంథాలు వెలువడ్డాయి. హైదరాబాదులోని కోఠీ సమీపంలోని విజయశ్రీభవనంలో జాతీయసాహిత్యపరిషత్‌వారి ఆధ్వర్యంలో జరిగిన సభలో పి.సరళ రచించిన శ్రీ లక్ష్మీనృసింహశతకం, పి.వెంకటరాయశాస్త్రి రచించిన రసపుత్రవీరుల చారిత్రకనాటకాలు, మూలంపల్లి చంద్రశేఖరశర్మ రచించిన నందినీ అనే సంస్కృత గ్రంథం ఆవిష్కరింపబడ్డాయి. ఆచార్య బి.రామరాజు రచించిన 'ఆంధ్రయోగులు' అన్న గ్రంథాన్ని మాజీప్రధాని పి.వి.నరసింహారాము గారు ఆవిష్కరించారు. ఓం రెలిజియస్ కల్చరల్ సంస్థ తపోవన్‌లో గ్రంథాలయ స్థాపనాదినం నిర్వహించింది. వి. జగన్నాథరావుగారు ఈ కార్యక్రమం నిర్వహించారు. శ్రీమతి ఎన్. నిర్మలాదేవి కృష్ణశాస్త్రి సాహిత్యంపై ప్రసంగించారు.

న్యూజెర్సీనుండి శ్రీమతి యార్లగడ్డ కస్తూరి వచ్చి అక్కడి వెంకటేశ్వరదేవాలయ నిర్మాణ కుంభాభిషేకకార్యక్రమం, జూన్‌లో జరుగబోయే వాటి వివరాలు అందజేశారు. డిసెంబరు తెలుగుజ్యోతిలో శ్రీ వేమూరి వెంకటేశ్వరరావుగారి ఆంగ్లంలోని తెలుగు భాషావ్యాసం అక్కడ తెలుగురానివారందరికీ ఎంతో ఉపయోగపడేవిధంగా శాస్త్రీయంగా వుంది. పేరిణి శివతాండవంవలెనే కథక్ కృష్ణతాండవం అనే క్రొత్త ప్రక్రియ ఒకటి వచ్చింది. పిస్కాటవేనుండి వచ్చిన శ్రీ వేమూరి వేంకటరామనాథంగారు ఇక్కడి సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొన్నారు. తెలుగు విశ్వవిద్యాలయంలో చంద్రావతి రామనాథం మెమోరియల్ ట్రస్టు సాహిత్యకార్యక్రమాలు నిర్వహించారు. 'తెలుగు పద్యం అజరామరమైనది' అని వారు రాయబారం ప్రదర్శనసభలో ప్రకటించారు. నవంబరు తెలుగుజ్యోతిలో కలశపూడి శ్రీనివాసరావుగారి రిపోర్టు చూశాను. వీలువెంబడి సారస్వతసమూహంలో చదివిన కవితలను వరుసగా తెలుగుజ్యోతిలో ప్రచురిస్తే బాగుంటుంది.

కూచిపూడి నృత్యగురువు వెంపటి చిన్నసత్యం గారికి పద్మభూషణ్, కర్ణాటకసంగీతవిద్వాంసురాలు యం.యస్.సుబ్బులక్ష్మి గారికి భారతరత్న అవార్డులు లభించడం ముదావహం.

బెంగాల్‌లో జరిగిన బస్సుప్రమాదంలో 66మంది విద్యార్థులు ప్రాణాలు కోల్పోయారు. ప్రముఖ కాంగ్రెసు నాయకుడు మేడూరి నాగేశ్వరరావు, సంఘనాయకుడు శ్రీధర్‌జీ, మాజీప్రధాని గుల్జారీలాల్ నందా, విప్లవరచయిత కె.వి. రమణారెడ్డి కన్నుమూశారు.

రూపాయివిలువ పడిపోయింది. డాలరు ఖరీదు నలభైరూపాయలు, ఉల్లిపాయలు కిలో ఇరవై రూపాయలు. సామాన్యునికి కూరగాయలు, చింతపండు అందుబాటులో లేకుండా పోయింది. వచ్చేనెల మరిన్ని విశేషాలతో కలుసుకుందాం. అందాకా సెలవు. ప్రేమతో

మీ ప్రొఫెసర్ ముదిగొండ శివప్రసాద , 2-2-647/132B, Central Excise Colony, Hyderabad 500 013, Phone: (040) 761 4668.

ప్రముఖ కూచిపూడి నాట్యగురువు, ప్రయోక్త డాక్టర్ వెంపటి చిన్నసత్యం గారికి పద్మభూషణ్, ప్రఖ్యాత కర్ణాటక సంగీత విదుషీమణి డాక్టర్ యం.యస్. సుబ్బులక్ష్మిగారికి భారతరత్న పురస్కారాలు లభించడం యావత్ కళాభిమానులకు గర్వకారణం. తెలుగు కళాసమితి, తెలుగు జ్యోతులు అమెరికాలోని తెలుగువారందరి తరఫున ఈ మహానుభావులను అభినందిస్తున్నారు.

శ్రీ అంటే విషం –
శ్రీ అంటే అమృతం
శ్రీ అంటే దైవత్వం
శ్రీ అంటే దానవత్వం!
శ్రీ శ్రీ – ఒక మనిషి!
-- శ్రీ శ్రీ

రుధిరంలో –
అనలద్యుతి!
ధమనుల్లో
డమరుధ్వని!!
– సీరపాణి

జేపీ!....
పుటక నీది!
చావు నీది! కానీ,
బతుకు దేశానిది!
– కాళోజీ

సేకరణ: దివాకర్ పేరి, Fords, NJ

## Usha Avva, M.D.

Board Certified in Pediatrics

Specialized in Pediatric Asthma

New Patients Welcome

Most Insurances Accepted

**Middlesex Pediatrics**
908 Oak Tree Road, Suite C
South Plainfield, NJ 07080

(908) 754-6556

Flexible Hours for Working Parents
Evening and Weekend Appointments

తెలుగు వారికి ప్రత్యేకంగా
తెలుగులోనే సంప్రదింపులు

## TASNEEM, M.D.,

PEDIATRICS

Infants, Children and Adolescents

**Office Hours By Appointment**

**136-30 Sanford Avenue, Suite B**
**Flushing, NY 11355**

**(718) 358-3100**

## VIJAYA CORALS

CORALS/PINK CORALS,JADES,PEARLS

*AMERICAN DIAMONDS,RUBIES,SAFFIRES,EMERALDS*
*TURQUOISE,TIGER EYE,HEMATITE,GARNETS*
CORAL ROSES,JADE LEAVES
GRADUATED CULTURED PEARL NECKLACES
*OTHER COSTUME JEWELRY*

AT DISCOUNT PRICES

CALL VIJAYA
BY APPOINTMENT ONLY
MAIL ORDERS ACCEPTED
(718) 523-4022

## The Advantages of Professional Money Management

*Investment Consulting Services*

Now, individual and small retirement plan investors with assets of $100,000 or more can take advantage of Dean Witter's **Investment Consulting Services.** Our programs offer you professional money management with the same benefits afforded to institutional investors.

Whether you are an individual investor or the administrator of a trust or employee benefit plan, contact us to find out more.

*VIJAY GAVINI*
*Account Executive, Investments*
*(800) 347-5018*

DEAN WITTER

© 1997 Dean Witter Reynolds Inc. Member SIPC

# ఇంతేనా?

–రాధిక నోరి, Tallahassee, FL

విమానం దిగి ఎయిర్‌పోర్ట్ లోనికి అడుగు పెట్టగానే ఒక్కసారి ఒళ్ళంతా పులకరించినట్లయింది హరికి. 'అబ్బ! మళ్ళీ ఎన్నాళ్ళకు ఇండియా వచ్చాను' అనుకున్నాడు సంతోషంగా. ఎయిర్‌పోర్ట్ బయటకు రాగానే తమ్ముళ్ళిద్దరూ కనిపించారు. ఆప్యాయంగా వాళ్ళను కౌగలించుకున్నాడు. ఇంటికి వెళ్తూంటే దారిలో తమ్ముళ్ళను లక్ష ప్రశ్నలు వేస్తున్నాడు. ఎప్పుడెప్పుడు అమ్మ, నాన్నను చూద్దామా అని వుంది. ఇంట్లో అడుగు పెట్టగానే అమ్మ, నాన్నలతోపాటు అత్తగారు, మామగారు కూడా ఎదురు వచ్చారు. కుశల ప్రశ్నలయిన తర్వాత 'మా అమ్మాయిని కూడా తీసుకొస్తే బాగుండేది, చూసి చాలా రోజులయింది' అన్నారు మామగారు. 'సుమతి వచ్చే ఏడాది వస్తుందండి. అప్పటికి మా బాబు కూడా ఇంకొంచెం పెద్దవుతాడు. మరీ ఇంత చిన్న వయసులో తీసుకొస్తే ఇక్కడ జబ్బు పడతాడేమోనని భయపడ్డాము' అన్నాడు హరి. 'ఈ సంవత్సరం ఇల్లు కొని చాలా ఖర్చులలో వున్నాము. వచ్చే ఏడాది దాకా నేను రావటం వీలు కాదు. మా ఆడబడుచు పెళ్ళికి కూడా మా వారు అక్కడ లేరు కాబట్టి ముందుగా ఈ ఏడాది ఆయన ఒక్కరే వస్తారు అంటూ అమ్మాయి వుత్తరం రాసింది' అన్నది అత్తగారు, అసలు సంగతి నాకు తెలుసులే అన్నట్టు. హరికి ఏం అనాలో తెలీలేదు. 'రెండు లక్షలు అప్పు చేసి ఇల్లు కొన్నారటగా! పోనీ ఆ అప్పేదో వచ్చే ఏడాది చేయలేక పోయారా? అలా చేస్తే ఇప్పుడు అమ్మాయికి నీతో రావటానికి అవకాశం వుండేది' అన్నది అత్తగారు మళ్ళీ. ఎటూ అప్పు చేసి కొన్న ఇల్లే కాబట్టి ఇంకో ఏడాది ఆగినా నష్టం ఏమీ లేదులే అన్న ఆమె వుద్దేశం స్పష్టంగా తెలిసింది హరికి. 'ఇంటికోసం మీ అమ్మాయే ఎక్కువ తొందర పడిందండి. నేను కొంచెం ఆగుదామనే అన్నాను, కానీ ఇల్లు కొంటే టాక్స్ బెనిఫిట్స్ వస్తాయని సుమతి చాలా ఆత్ర పడింది ఇల్లు కోసం. ఇంక అప్పు సంగతి అంటారా, ఆ దేశంలో ఇల్లు కొనే పద్ధతి అదే! డబ్బు వున్నవాళ్ళు కూడా ఎవరూ రెడి కాష్ పెట్టి ఇల్లు కొనరు. ఇంటి మీద, కారు మీద ప్రతీ వారికీ అప్పు వుంటుంది' అంటూ విడమర్చి చెప్పాడు. 'సుమతీ! ఇల్లు వచ్చే ఏడాది కొందాము. ఈ ఏడాది ఇద్దరం కలిసి ఇండియా వెళదామంటే నా మాట విన లేదు. పోనీ ఖర్చయితే అయింది, ఇల్లు కొన్నా కూడా ఇద్దరమూ కలిసే ఇండియా వెళ్దామంటే దానికి నువ్వు ఒప్పుకో లేదు. మీ చెల్లెలి పెళ్ళికి కూడా మీరు వెళ్ళ లేదు, ముందు మీరొక్కరూ వెళ్ళి రండి, నేను తర్వాత బాబుని తీసుకుని వెళ్తాను అంటూ పట్టు బట్టావు. ఇప్పుడు చూడు, డబ్బు ఖర్చవుతుందన్న భయంతో నిన్ను వదలి నేనొక్కడినే వచ్చిన స్వార్థపరుడిలాగా చూస్తున్నారు మీ వాళ్ళంతా నన్ను' కోపంగా సుమతిని మనసులోనే తిట్టుకున్నాడు హరి. హరి అత్తగారు మనసులో ఏమనుకుందో, పైకి మాత్రం ఏమీ అనలేదు. 'అయితే అమెరికాలో స్వంత ఇళ్ళు వున్నవారందరికీ అప్పులే అన్నమాట! మీ డాంభికమంతా ఇంతేనా?' అని ఆవిడ ఎగతాళి చేస్తున్నట్టుగా ఆవిడని చూస్తే అనిపించింది హరికి.

భోజనాల దగ్గర హరి చిన్న తమ్ముడు గిరి హుషారుగా అన్నాడు హరితో, 'అన్నయ్యా! ఆమధ్య మా కాలేజ్ కాంపస్‌కి కొన్ని అమెరికన్ సాఫ్ట్‌వేర్ కన్సల్టింగ్ కంపనీల వాళ్ళు వచ్చి ఫైనల్ ఇయర్ స్టూడెంట్స్ కొంతమందిని ఇంటర్వ్యూ చేశారు. నన్ను కూడా సెలెక్ట్ చేసుకున్నారు. త్వరలోనే పేపర్‌వర్క్ అదీ పంపిస్తామన్నారు. సో ఇంకో 3,4 నెలల్లో నేను కూడా అమెరికా వచ్చేస్తాను. వాళ్ళే జాబ్ వీసా ఇప్పించి గ్రీన్‌కార్డ్‌కి స్పాన్సర్ చేస్తారు కాబట్టి నాకు ఇంక ఇమిగ్రేషన్ ప్రోబ్లమ్ కూడా వుండదు' భవిష్యత్తు గురించిన బంగారు కలలు కళ్ళలో మెరుస్తూ వుంటే ఎంతో సంతోషంగా అన్నాడు గిరి. హరి మెచ్చుకోలుగా చూసాడు తమ్ముడి వైపు. 'మా రోజుల్లో జాబ్ వీసా మీద డైరెక్ట్‌గా అమెరికా వెళ్ళగలగటం అసలు మేము వినలేదు. కానీ ఇప్పుడు రోజులు మారాయి. ఇక్కడి అవేర్‌నెస్ కూడా బాగా ఎక్కువైంది అందరిలో. అమెరికా వెళ్ళిన తర్వాత ఇమిగ్రేషన్ వివరాలన్నీ లాయరు ద్వారా తెలుసుకున్నాడు తను. అది కూడా స్టూడెంట్ వీసా లోంచి గ్రీన్‌కార్డ్ స్టేటస్‌కి మారటానికి ఎన్నో ఏళ్ళు వేచి వుండాల్సి వచ్చింది తనకి. కానీ ఇప్పటివారికి ఆ ప్రోబ్లెమ్ లేదు. అమెరికా రాకముందే రోజు రోజూ మారే ఇమిగ్రేషన్ రూల్స్‌తో సహా అన్ని వివరాలూ ముందుగానే వారికి తెలుసు' అనుకున్నాడు మనసులో. ఇంతలో హరి పెద్ద తమ్ముడు శౌరి అన్నాడు, 'నేను కూడా అమెరికా రావటానికి ట్రై చేద్దామనుకుంటున్నాను' అని. వింటున్న హరి ఒక్క సారిగా వులిక్కి పడ్డాడు. గిరి విషయం వేరు. అతను బి.ఎస్సి. కంప్యూటర్స్‌లో చేసి ఇప్పుడు ఎమ్.సి.ఏ. చేస్తున్నాడు. అతని జీవితం ఇప్పుడిప్పుడే మొదలవబోతోంది. కానీ శౌరి అలా కాదు. అతను జీవితంలో బాగా సెటిల్ అయ్యాడు. అతను చిన్నప్పటి నుండి లెక్కల్లో వీక్ అని బి.కామ్. చేసాడు. ఫైనల్ ఎగ్జామ్స్ ముందు ఏవో బ్యాంక్ ఎగ్జామ్స్ రాస్తే అనుకో కుండా సెలెక్షన్ వచ్చింది. పరీక్షలయిన వెంటనే జాబ్‌లో జాయిన్ అయిపోయాడు. ఆ తర్వాత ప్రమోషన్ కొరకు ఫర్దర్ బ్యాంక్ ఎగ్జామ్స్ రాసి ఆఫీసరు కూడా అయ్యాడు. ఈ లోపల ప్రైవేటుగా చదివి ఎమ్.కామ్. కూడా పాస్ అయ్యాడు. పెళ్ళి కూడా అయింది. ఒక చిన్న కూతురు కూడా. 'ఇంత బాగా ఇక్కడ సెటిల్ అయిన తర్వాత ఇవన్నీ వదులుకుని సంసారాన్ని వెంట బెట్టుకుని అక్కడికి వచ్చి మళ్ళీ జీవితం స్క్రాచ్ నుండి మొదలెట్టాలను కోవడం అంత తెలివైన పనా? అదీగాక వున్న ముగ్గురు కొడుకులూ అక్కడికి వచ్చేస్తే మరి ఇక్కడ అమ్మ, నాన్నలను వారి ముసలి వయసులో చూసేదెవరు?' ఈ ఆలోచలన్నీ మనసులో మెదిలినా పైకి ధైర్యంగా అడగలేక పోయాడు హరి. ఒకవేళ అడిగినా మరి నువ్వు అమెరికా వెళ్ళాలనుకున్నప్పుడు ఈ సంకోచం ఏమైంది? అని శౌరి ఎదురు ప్రశ్న వేస్తే ఏం జవాబు చెప్పాలో తెలీలేదు హరికి. అయినా వూరుకో లేక 'ఎలా వద్దామనుకుంటున్నావు? స్టూడెంట్‌గానా?' అని అడిగాడు కుతూహలంగా. శౌరి గట్టిగా నవ్వాడు. 'నువ్వు ఇంకా ఏ కాలంలో వున్నావురా మరీ అంత అమాయకపు ఆలోచనలు చేస్తున్నావు? ఇప్పుడు మళ్ళీ కష్టపడి ఏళ్ళ తరబడి చదివే ఒపిక నాకు లేదు. ఆమధ్య ORACLE లో ఒక క్రాష్ కోర్స్ చేసాను. నాకు తెలిసిన స్నేహితుడొకడు ఒక ఫేక్ ఎక్స్‌పీరియన్స్ సరిటిఫికేట్ ఇప్పిస్తానన్నాడు. అందుకని నేను కూడా గిరి లాగ జాబ్ వీసా మీదే వస్తాను' ధీమాగా అన్నాడు శౌరి. 'ఎవరైనా నీ ఫేక్ ఎక్స్‌పీరియన్స్ సర్టిఫికేట్ చూసి జాబ్ ఇచ్చేసినంత మాత్రాన సరిపోయిందా? నాలుగైదు నెలలు ఏదో చిన్న కోర్సు చేసి సంపాదించిన ఆ కొద్దిపాటి నాలెడ్జ్ రేపు ఆ జాబ్ నిలబెట్టుకునేందుకు ఎంతవరకు వుపయోగ పడగలదు అన్న సంగతి ఆలోచించావా?' ముందు చూపుతో అన్నాడు హరి. శౌరి విసుగ్గా చూసాడు హరివైపు. ఆ చూపులో 'ఇంతేనా నీకు తెలిసింది' అన్న చికాకు కనిపించింది హరికి. 'నువ్వు మరీ బెదురు మాటలు మాట్లాడు తున్నావు. ఇప్పుడందరూ అలాగే వెళ్తున్నారు. మరి లైఫ్‌లో ఎప్పుడో అప్పుడు ఎక్కడో అక్కడ రిస్క్ తీసుకోక తప్పదు' అన్నాడు శౌరి మొండిగా. హరికి ఇంకేమీ అనాలనిపించ లేదు. అనినా ప్రయోజనం ఏమి వుండదనిపించింది.

భోజనాలయిన తర్వాత అందరూ కబుర్లలో పడ్డారు. హరి వచ్చాడని అతని పెద్ద చెల్లెలు శివాని అత్తవారింటి నుండి వచ్చింది అతన్ని చూడటానికి. ఆమె పెళ్ళికి హరి రాలేకపోయాడు ఇమిగ్రేషన్ ప్రోసెస్ మధ్యలో వుండటం వలన. హరి చెల్లెలి కోసం తను తీసుకొచ్చిన బహుమతులు తీసాడు బయటకి. అన్నీ చూసిన శివాని మెల్లిగా అంది, 'అన్నయ్యా! ఇవన్నీ సరేలే, నువ్వు నాకోసం ఒక గోల్డ్ కాయిన్ తీసుకొస్తావనుకున్నాను' అని. హరి ఒక్కసారి తెల్లబోయాడు. 'బంగారం తీసుకురావాలంటే నాకు భయమే! సుమతి కోసం కూడా నేనేమి బంగారం తీసుకు రాలేదు. కావాలంటే ఇక్కడే కొనుక్కోవచ్చు' అన్నాడు మెల్లిగా తను తీసుకొచ్చినవి చెల్లెలికి నచ్చలేదని చిన్నబుచ్చుకున్న స్వరంతో. శివాని గట్టిగా నవ్వింది. 'ఇంత భయమేమిటిరా నీకు? అందరూ తీసుకు రావటం లేదూ? అందరి లాగానే మనమూనూ' అంది ధైర్యంగా, ధీమాగా. ఆమె గొంతులో 'ఇంతేనా నీకు తెలిసింది' అన్న భావం మళ్ళీ వినిపించింది హరికి. 'అందరి సంగతి నాకు తెలీదు, నాకు మాత్రం భయం' అన్నాడు హరి పిరికిగా.

'అన్నయ్యా! మన జిమ్మీ కోసం నేను తెమ్మన్న బార్క్ బెల్ట్ తెచ్చావా?' గిరి అడిగాడు. హరి ఒక్కసారి బిత్తరబోయాడు. 'బార్క్ బెల్టా?' అదేమిటి? నేనెప్పుడూ వినలేదే! ఎప్పుడడిగావు నువ్వు? అయోమయంగా అడిగాడు.

'అదేమిటిరా, నీకింత మతిమరుపు ఎప్పటి నుండి వచ్చింది? కుక్కలు అతిగా అరవకుండా ఆటోమేటిక్ షాక్స్ ఇచ్చే బెల్ట్ తీసుకు రమ్మని చెప్పాను కదా' విసుగ్గా అన్నాడు గిరి. అప్పుడప్పుడు జిమ్మీ అరుపులకి విసుక్కుంటూ 'దీన్ని ఎక్కడన్నా వదిలేసిరా' అని అమ్మ, నాన్న అన్నప్పుడల్లా 'అన్నయ్య చేత ఒక బెల్ట్ తెప్పిస్తున్నాను, అది పెడితే ఇంక దీని అరుపుల బాధ మనకుండదు' అని వాళ్ళకి నచ్చ చెపుతూ వస్తున్నాడు. ఇప్పుడింక ఆ ఆశ కూడా పోయింది.

'ఏమో! నాకు గుర్తు లేదు. అయినా మా ఇంట్లో ఏ కుక్కలూ లేవు. ఆ బెల్ట్‌ల సంగతి ఏమిటో నాకు తెలీదు. నేను, సుమతి వుద్యోగాలు చేసుకుంటూ మా బాబు సంగతి చూసుకోవటానికే 24 గంటలు రోజుకి చాలటం లేదు. ఇంక పెట్స్ సంగతి ఆలోచించటానికి టైమెక్కడ వుంది?' అన్నాడు హరి.

'ఇక్కడ వున్న నాకే ఈ సంగతులన్నీ తెలుసు. అమెరికాలో వుండి కూడా నీకు తెలీదా? ఇంతేనా?' అని అడుగుతున్నట్లుగా గిరి తన వైపు చూసినప్పుడు అనిపించింది హరికి.

'హరీ! మన కూరలు, పళ్ళు అన్నీ దొరుకుతాయా మీ వూళ్ళో?' తండ్రి కుతూహలంగా అడిగితే ఆ వివరాలన్నీ చెప్పటం మొదలెట్టాడు హరి. ప్రతీదాని ధర అడిగి తెలుసుకుని దాన్ని డాలర్లలోంచి రూపాయల్లోకి మార్చుకుని 'అమ్మో! ఇంత ఖరీదా' అని అందరూ ఆశ్చర్య పోతుంటే 'అలా లెక్కలు వేయకండి. డాలర్లని రూపాయల్లోకి మారిస్తే వాల్యూలో తేడా కానీ లేకపోతే ఒక డాలరుని ఒక రూపాయ లాగానే చూడాలి' అంటూ వాళ్ళకి విడమరిచి ఎక్స్‌ప్లైన్ చేసాడు. 'మరి అలా అయితే, ఫుడ్ అంత చీప్ అయితే ఇంక మిగిలిన ఖర్చులు పెద్దగా ఏముంటాయి? ఏమీ మిగలదంటారు మీరు' అని అడిగింది అత్తగారు. అల్లుడు దుబారా పరుడేమో, తమ దగ్గర మాత్రమే పొదుపు నటిస్తున్నాడేమోనని ఆవిడ అనుమానం.

'ఫుడ్ ఒక్కటే చీప్ అండి. కార్లు, ఇళ్ళు ఇలా మిగిలినవన్నీ ఖరీదే! వీటికి తోడు రకరకాల ఇన్స్యూరెన్సులు. వీటికి ఎక్కడలేని ఖర్చు అవుతుంది' అన్నాడు హరి. కానీ అతని మాటలేవీ వాళ్ళ బుర్రల్లోకి ఎక్కినట్లుగా అతనికి అనిపించలేదు. వాళ్ళ చూపులు ఇంకా అనుమానంగా, ప్రశ్నార్థకంగానే వున్నాయి.

ఇంతలో హరి దృష్టి చిన్న చెల్లెలు భవాని మీద పడింది. 'భవాకి ఆ మధ్య ఏదో సంబంధం కుదిరేట్లుగా వుందని వుత్తరం రాసారు. ఏమైంది ఆ విషయం?' అని అడిగాడు. కొద్దిసేపు అందరూ మౌనం వహించారు. తర్వాత మెల్లిగా తల్లి అంది, 'దాన్నే అడగరా. వాళ్ళు చాలా మోజు పడుతున్నారు మన సంబంధం అంటే. ఆ అబ్బాయి కూడా దీన్ని చాలా ఇష్టపడ్డాడు. మన అమ్మాయే వెనక్కు లాగుతోంది'. ఆవిడ గొంతులో అసంతృప్తి స్పష్టంగా తెలుస్తోంది.

'అదేమిటి? మంచి కుటుంబం, అబ్బాయి బుద్ధిమంతుడు, చదువుకున్నవాడు. బ్యాంక్‌లో పెద్ద ఆఫీసరు, బాగా సంపాదిస్తున్నాడు. ఇంకా ఇంతకన్నా ఏం కావాలి? కట్నం ఎంత కావాలన్నా డబ్బు నేనిస్తాను' అన్నాడు హరి. భవాని ఎందుకు వద్దంటున్నదో అర్థం కాలేదు అతనికి. 'అమెరికా సంబంధం అయితే తప్పు చేసుకోదుట' అందరూ మళ్ళీ మౌనం వహిస్తే చివరికి తల్లి మెల్లిగా అంది. భవాని కోపంగా చూసింది తల్లి వంక 'నా రహస్యం చెప్పేసావా' అన్నట్లుగా.

'ఆ మధ్య ఫ్రెండ్‌ని న్యూ యార్క్‌లో వున్న వాళ్ళ బావ పెళ్ళి చేసుకుని తీసికెళ్ళినప్పటి నుండి దీనికి కూడా బాగా ఎక్కింది అమెరికా పిచ్చి' నవ్వుతూ ఏడిపించాడు భవానిని గిరి.

'నువ్వు నోరు మూసుకోరా. నువ్వేమన్నా తక్కువ తిన్నావా? రోజూ కాలేజి నుండి రాగానే ఆ అమెరికా కంపెనీలు, ఈ అమెరికా వుద్యోగాలు, ఆ వీసాలు, ఈ జీతాలు అంటూ నీక్కూడా ఎప్పుడూ అదేగా గోల! దీనికి తోడు, ఈ మధ్య ఆ శౌరి కూడా మొదలెట్టాడు అమెరికా వెళ్తానంటూ. ఇలా ఇంకో విషయం అంటూ లేకుండా ఇంట్లో అస్తమానూ ఆ అమెరికా జపమే చేస్తూ వుంటే దాని బుర్రలోనికి కూడా ఆ పిచ్చి ఎక్కక ఇంకేమవుతుంది?' తల్లి గిరిని గదమాయిస్తూ అంది. అక్కడున్న అందరూ పకపకా నవ్వారు. తనని సమర్థిస్తున్నారో, లేక నెపం ఎంచుతున్నారో తెలీని భవాని బుంగ మూతి పెట్టింది.

'భవానీ! అమెరికా అమెరికా అంటూ అంత వుబలాట పడుతున్నావు. అక్కడ ఎంత కష్టపడాలో తెలుసా? పని మనుషులెవరూ వుండరు. అన్ని పనులూ మనమే చేసుకోవాలి. ఇక్కడ అమ్మ చేత, వదిన చేత సేవలు చేయించుకున్నట్లుగా అక్కడ ఎవరూ వుండరు నిన్ను కనిపెట్టి నీ అవసరాలు తీర్చటానికి. డబ్బు కనక వుంటే ఇండియాలో వున్న సుఖం ఇంకెక్కడా లేదు. నా మాట నమ్ము' అన్నాడు హరి.

అతను వచ్చినప్పటి నుండి గమనిస్తున్నాడు, భవాని ఇంట్లో పని కొంచెం కూడా చేయటం లేదు. మాటి మాటికీ అమ్మా, వదినా అంటూ వాళ్ళని పిలుస్తోంది. 'పాపం సుమతి, ఒక్క నిముషం కూడా ఖాళీగా వుండదు. ఎప్పుడూ ఏదో పని చేస్తూనే వుంటుంది. బాబు పుట్టిన తర్వాత ఈ పని ఒత్తిడి ఇంకా ఎక్కువైంది' అనుకున్నాడు భార్య గుర్తు వచ్చి. సుమతి పట్ల ప్రేమ, జాలితో హరి మనసు నిండిపోయింది.

'ఆ విషయాలన్నీ నాకు తెలుసు. నా ఫ్రెండ్ చెప్పింది, అక్కడ పని చేయటానికి ఎవరి సహాయమూ వుండకపోయినా పని చేయటం ఏమీ కష్టంగా అనిపించదుట. మెషీన్ల సాయంతో చిటికెలో పనంతా చేసెయ్యచ్చుట' అన్నీ తెలిసిన ఆరిందాలా వెంటనే అంది భవాని. 'అక్కడి వివరాలు నీకన్నా నాకు ఎక్కువే తెలుసులే' అన్న ధీమా, 'అంత ఏమీ తెలీకుండా మాట్లాడతానా? నా గురించి నీకింతేనా తెలిసింది' అన్న ఎగతాళి ఆమె గొంతులో వినిపించాయి హరికి. 'ఇలా అందరి ముందూ కాదు. ఒంటరిగా, పెర్సనల్‌గా మాట్లాడాలి భవానితో' అనుకున్నాడు హరి మనసులో.

ఒకరోజు హరి సినిమాకి వెళదామని తయారవుతున్నాడు హడావిడిగా. అప్పటికే ఆలస్యం అవుతోంది. ఇంతలో వాళ్ళ మామగారు వచ్చారు. 'హరీ! మా వూళ్ళో భజన మందిర నిర్మాణానికి నీ తరఫు నుండి వంద డాలర్లు డొనేషన్

తీసుకొస్తానని మాటిచ్చాను వాళ్ళకి' అన్నారు. హరికి ఏమనాలో తెలీలేదు. సుమతి, తను డబ్బు ఖర్చు పెట్టే విషయంలో ఎంత జాగ్రత్తగా వుంటారో ఏ ఛారిటీకన్నా డబ్బు డొనేట్ చేసేముందు ఎంత ఆలోచిస్తారో గుర్తొచ్చింది అతనికి. అంత డబ్బు ఇవ్వాలని లేదు. అయినా ఆ విషయం మామగారికి ఎలా చెప్పాలో తెలియక మౌనంగా వంద డాలర్లకు చెక్కు రాసిచ్చాడు. చెక్కు అందుకుంటూ ఆయన 'అయినా వంద డాలర్లంటే మీకెంతలే! వంద రూపాయల్లాగానేగా!' అన్నాడు యథాలాపంగా. వెంటనే హరి ఇంక వుండలేక 'కానీ ఆ భజన మందిరం వాళ్ళకి అది మూడువేల ఆరొందలు. ఇట్ ఈజ్ ఎ లాట్ ఆఫ్ మనీ ఫార్ దెమ్' అన్నాడు అక్కసుగా. వెంటనే హరి మామగారు అతని వైపు చురుక్కున చూసారు. 'ఇంతేనా నీ దానగుణం?' అని ఆయన తన చూపులతో గేలి చేస్తున్నట్లుగా అనిపించి హరి చటుక్కున తన చూపులు మార్చుకున్నాడు. ఇంక సినిమాహాలు దగ్గర జనాన్ని చూసి హరి ఆశ్చర్యానికి అంతు లేదు. 'ఎక్కడి నుండి వస్తున్నారు ఈ జనం అంతా? ఇదివరకటి కంటే ఇప్పుడు ఇండియా జనాభా బాగా పెరిగినట్లుంది. అయినా ఇప్పుడు చాలామంది ఇళ్ళలో వి.సి.ఆర్‌లు వున్నాయి. అయినా ఈ సినిమా హాళ్ళ దగ్గర ఇంత రద్దీ ఎందుకో?' అనుకుంటూ ఆశ్చర్య పోయాడు. అదే మాట శౌరితో అంటే 'భలేవాడివిరా! ఇంట్లో వి.సి.ఆర్‌లో చూసిన దానికి, థియేటరులో చూసిన దానికీ తేడా లేదూ? థియేటరులో సినిమా చూసి చాలా ఏళ్ళవటం వలన ఆ ఎంజాయ్‌మెంట్ నువ్వు మర్చిపోయి వుంటావు' అన్నాడు శౌరి. 'సినిమా గురించి ఇంతేనా నీకు గుర్తున్నది' అని శౌరి నవ్వినట్లుగా అనిపించింది హరికి. 'మా వూళ్ళో కూడా మన సినిమాలు థియేటరులో చూపిస్తారు. చూడటానికి టైము దొరకక నేను, సుమతి వెళ్ళం, అంతే' అన్నాడు హరి, నన్ను మరీ అంత ఏమీ తెలీని వాడిలా అంచనా వేయకు అన్న అర్థం వచ్చేలాగా.

ఒక రోజు శివాని వాళ్ళాయనకు ఏదో పెద్ద ప్రమోషను వచ్చిందని అందరినీ పార్టీకి పిలిచారు. ఏదో పెద్ద హొటల్‌లో పెద్ద పార్టీ ఇచ్చారు అందరికీ. ఆ ఏర్పాట్లు, పెళ్ళి లాగా ఆ హడావిడి చూసి హరి ఆశ్చర్యపోయాడు. 'ఇంత ఆర్భాటంగా చేస్తున్నారు. చాలా ఖర్చు అయివుంటుంది' అనుకున్నాడు. తమ బాబు మొదటి పుట్టిన రోజు పార్టీకి తను కేటరింగ్‌కి ఇద్దామని ఎంత చెప్పినా అనవసరంగా అంత ఖర్చు ఎందుకని సుమతి అందరికీ ఎంత కష్టపడి వంటలు చేసిందో గుర్తు వచ్చింది. 'ఇక్కడి వాళ్ళే నయం, ఖర్చుని లెక్క చేయకుండా లైఫ్‌ని చక్కగా ఎంజాయ్ చేస్తున్నారు' అనుకున్నాడు. ఇంటికి వచ్చిన తర్వాత అదే మాట తల్లితో అంటే 'ఇప్పుడందరూ అలాగే చేస్తున్నార్రా! పెళ్ళిళ్ళు, ఏనివర్సిరీలు, బర్త్‌డేలు ఎవరూ ఇళ్ళలో చెయ్యటం లేదు. హొటల్ లోనే ఎరేంజ్ చేస్తున్నారు. ఖర్చు అయినా సుఖం వుంటోంది' అంది తల్లి.

'ఖర్చు సంగతి ఒక్కటే కాదమ్మా! ఎంత వేస్ట్ అవుతోందో ఎవరూ గుర్తించటం లేదు. నా పక్కన కూర్చున్న వాళ్ళందరూ ప్లేట్‌లో సగం పైగా తినకుండా వదిలేసారు. ఫుడ్‌కి విలువ లేకుండా పోయింది' బాధగా అన్నాడు హరి. తాము లెఫ్టోవర్లు దాచుకుని ఎలా తింటామో గుర్తొచ్చింది. 'ఇలాంటి ఫంక్షన్స్‌లో ఆ మాత్రం అన్నా వేస్ట్ కాకుండా ఎలా వుంటుంది' అన్నది శౌరి భార్య. 'ఇంత మామూలు విషయం కూడా నీకు తెలీదా? అయినా ఇంత పొదుపు ఎప్పటి నుండి నేర్చుకున్నావు' అన్నట్లుగా అనిపించింది హరికి.

ఇంకో రోజు భవాని ఏదో స్వెటరు కొనుక్కుని హరికి చూపించింది. 'అన్నయ్యా! నువ్వు తెచ్చిన దానికంటే ఇది ఎంత హెవీగా వుందో చూడు' అంది. 'నిజమే కాని ఇంత హెవీ స్వెటరు అవసరం ఇక్కడి ఎండల్లో ఏముంది? లేక ఇది కూడా నీ భవిష్యత్తులో రానున్న అమెరికా కాపురం కోసమా?' అన్నాడు హరి హాస్యంగా. దాని ఖరీదు తెలుసుకుని 'సీజన్ మారేదాకా ఆగలేక పోయావా? ఇప్పుడు ఆ స్వెటరుకి తొందరేమొచ్చింది? వేరే స్వెటర్లు ఇంకా చాలా వున్నాయిగా నీకు? ఆఫ్ సీజన్ అయితే ధరలు తగ్గుతాయి కదూ!' అని హరి అంటే, 'నిజమేననుకో, కానీ అంత దాకా ఎవరాగుతారు? ఈ స్టైల్ మళ్ళీ వుంటుందో లేదో' అంది చాలా తేలికగా భవాని. తను, సుమతి సేల్స్ కోసం ఎలా ఎదురు చూస్తారో, ఏ వస్తువైనా సేల్ వున్నప్పుడే కొనాలని ఎలా ఆరాట పడతారో గుర్తు వచ్చింది హరికి.

ఒక రోజు సుమతి కోసం ఏదో షాపింగు చేద్దామని భవానిని తీసుకుని బజారు వెళ్ళాడు హరి. ఇంటికి వచ్చిన తర్వాత భవాని హరిని వేళాకోళం చేసింది. 'అమ్మా! అన్నయ్య అమెరికా వెళ్ళిన తర్వాత ఎంత పిసినారుగా మారాడో చెప్పలేను. వదినకి ఒక పట్టు చీర కొనిపించటానికి నా తాతలు దిగి వచ్చారు' అని తల్లితో ఫిర్యాదు చేసింది. 'పదిహేను వేలు పెట్టి ఒక్క పట్టు చీర కొనమంటుంది అమ్మా! అప్పుడప్పుడు కాస్సేపటికోసం కట్టుకునే చీరకు అంత ధరేమిటి? దాన్ని సుమతి పదిహేనుసార్లన్నా కట్టుకుంటుందో లేదో? అయినా ఈ చీరలు, నగల ధరలు ఇంత పెరిగి పోయాయేమిటి? పదిహేను వేలంటే అంత తేలికగా వుందా? డబ్బుకి విలువ ఇంతగా పడిపోయిందా? ఒక మధ్య తరగతి కుటుంబికుడు ఈ ధరలని ఎలా తట్టుకోగలడు?' ఆవేశంగా అన్నాడు హరి.

'అబ్బో, అక్కడ వున్న వాళ్ళందరూ మధ్య తరగతి వాళ్ళు కాక మిలియనీర్లు అనుకుంటున్నావా? అసలు నువ్వు అమెరికా వెళ్ళి చాలా మారిపోయావు. డాలర్ల సంపాదన మొదలైన కొద్దీ పిసినారితనం ఎక్కువైంది నీకు' అంది ఎక్కిరింపుగా భవాని.

'అదిగో, మాట్లాడితే అమెరికా అంటావేమిటి? అమెరికాలో వున్నాళ్ళందరూ బిల్ గేట్స్ లాగానో డోనాల్డ్ ట్రంప్ లాగానో ధనవంతులనా నీ వుద్దేశ్యం? అసలు అక్కడ మేమందరం ఎంత కష్ట పడి డబ్బు దాచుకుంటామో నీకు తెలుసా? ఏదో డాలర్లని రూపాయల్లోకి మార్చుకుని ఈ మాత్రం ఖర్చు పెట్టగలుగుతున్నాము కానీ ఇంత విచ్చల విడిగా మేము అస్సలు ఖర్చు పెట్టం. అక్కడ మాకున్న సుఖాలన్నీ మేము కష్టపడి సంపాదించుకున్నవి. ఇక్కడలాగ ఇతరులు సంపాదించి చేతికందించినవి కాదు. అందుకే మాకు డబ్బు విలువ బాగా తెలుసు. కానీ అక్కడి వారి గురించి, అక్కడి లైఫ్ గురించి మాత్రం మీకందరికీ చాలా రాంగ్ పెర్సెప్షన్ వుంది' అన్నాడు హరి ఆవేశంగా, కోపంగా. అతను ఇండియాలో అడుగు పెట్టినది మొదలు ఇప్పటి దాకా ప్రతీవాళ్ళూ ఏం మాట్లాడినా 'ఇంతేనా నీకు తెలిసింది' అన్నట్లుగా ట్రీట్ చేయటం, అతన్ని చిన్న చూపు చూడటం గుర్తు వచ్చి అతని ఆవేశం ఎక్కువైంది. భవాని మళ్ళీ ఏదన్నా అనేదేమో! కానీ ఇంతలో 'ఇంక వూరుకోండ్రా! మీరు , మీ పోట్లాటలూను. మరీ చిన్న పిల్లలవుతున్నారు' అంటూ తల్లి ఇద్దరికీ సద్ది చెప్పేసింది.

'సుమతీ! ఇండియా మనం ఇదివరకు చూసినప్పటిలాగ లేదు. ఇక్కడి పరిస్థితులు చాలా మారిపోయాయి. మనుష్యులు అంతకంటే ఇంకా ఎక్కువ మారారు. ఇండియా నుండి అమెరికా వెళ్ళిన వారికి ఏదో కల్చర్ షాక్ వస్తుందంటారు. అలాంటి షాక్ ఏదీ నాకు అప్పుడు రాలేదు. కానీ అంతకు మించిన షాక్ ఏదో నా స్వంత దేశంలో నా స్వంత కుటుంబంలో నాకిప్పుడు కలుగుతోంది. మరి దీనికి నేనే ఓవర్‌రియాక్ట్ అవుతున్నానో, లేక ఇది సహజమైన రియాక్షనేనేమో నాకు తెలియటం లేదు. ఇట్ ఈజ్ టోటల్లీ అన్‌బిలీవబుల్' అయోమయంగా తన మనసులోని బాధను, తికమకను దూరాన వున్న భార్యతో మౌనంగా చెప్పుకున్నాడు హరి.

# VENKAIAH DAMA MS. CLU. ChFC

## INSURANCE, PENSION & ESTATE PLANNING

143-02 45TH AVENUE **(HINDU TEMPLE BLOCK)** FLUSHING, NY 11355
Phone: (718) 762 7173 & 886 4077 Fax: (718) 359 7384

LOW COST LEVEL PREMIUM TERM
NO COST PERMANENT INSURANCE
SHORT PAY LIFE
SECOND TO DIE INSURANCES
DISABILITY INCOME
EDUCATIONAL PLANS

OVERHEAD EXP. PLANS
FIXED ANNUITIES
VARIABLE ANNUITIES
PENSION PLANS
IRA & KEOGH PLANS
PROFIT SHARING & 401 K PLANS



**500,000 Level Premium Term Insurance**

| | 10 yr. Level | | 20 yr. Level | |
|---|---|---|---|---|
| | **Male** | **Female** | **Male** | **Female** |
| 20 | 339 | 264 | 374 | 299 |
| 30 | 349 | 269 | 399 | 319 |
| 40 | 574 | 499 | 744 | 649 |
| 50 | 1064 | 839 | 1429 | 1164 |

**Low Premium Permanent Insurance**

**200,000 Insurance**

| | Yrly. Prem. | | Yrs. Payable | | 20 yrs. | | Cash Value Age 65 | |
|---|---|---|---|---|---|---|---|---|
| | **Male-Female** | | **Male-Female** | | **Male-Female** | | **Male-Female** | |
| 20 | 1656 | 1410 | 13 | 12 | 40880 | 34460 | 277000 | 245700 |
| 30 | 2218 | 1870 | 12 | 12 | 58550 | 49290 | 180600 | 150690 |
| 40 | 3282 | 2684 | 10 | 11 | 71370 | 62800 | 101900 | 89750 |
| 50 | 4848 | 3798 | 10 | 11 | 96340 | 85270 | *96340 | *85270 |

*@ 70

Premiums and results are for those in good health & Non-smokers.

Northwestern Mutual Life®

The Quiet Company

# ఇరవయ్యవ శతాబ్దపు తెలుగు కవులు (13)

## గుఱ్ఱం జాషువ

–డా. కల్లూరి శ్యామల, New Delhi

గవ్వకుసాటిరాని పలుగాకుల మూక లసూయచేతన
న్నెవిధి దూఱినన్ నను వరించిన శారద లేచి పోవునే
యివ్వసుధా స్థలిం బొడమరె రస లబ్ధులు ఘంటమూనెదన్
రవ్వలు రాల్చెదన్ గరగరల్ సవరించెద నాంధ్రవాణికిన్

దువ్వూరి వారిని గటించి చదివినపుడు పండితులు కుల ప్రాతిపదిక మీద చేసిన అవహేళనలతో, చిన్న చూపుతో ఆయన ఎంతగా బాధ పడ్డాడో చూశాము. అల్లాగే కులమే ప్రధానంగా భావించిన ఎంతోమంది సమకాలీనుల చేత అవమానింప బడిన మరో కవి గుఱ్ఱం జాషువ. వీరి కవిత్వం చదివితే ఈ వ్యవస్థ వీరిని ఎంత బాధ పెట్టిందో, వీరి చేత ఎంత చిరస్మరణీయమైన సాహిత్య కృషికి ఈ బాధ కారణమైందో అర్థమవుతుంది. ఈ నాడు ఆంధ్రదేశంలో ఎవరికైనా ఒక మంచి కవిత్వం అనేది తటస్థ పడితే ఈ కవి ఎవరు, ఏ కులస్థుడు అని ఎవరూ ఆలోచించరు. ఎందుకంటే ఈ నాటి కవులు, ప్రజలు కూడ సంప్రదాయ శృంఖలాలని, మూఢ నమ్మకాలని చాలా మట్టుకు వదిలించు కున్నారనే చెప్పాలి. అయితే ఈ జాడ్యం పూర్తిగా పోయిందా అంటే లేదు. రాజకీయవాదులకీ, వారి సాంఘిక ప్రయోజనాలకీ ఇప్పటికీ కులం ఒక ఆయుధమే! సాహిత్యం, దాని విలువలు ఈ సంకుచితమైన సరిహద్దులని చాలా మట్టుకు దాటాయి. ఇదే కొనసాగితే సాహిత్యం ద్వారా, కేవలం సాహిత్యం ద్వారానే సాధ్యమయ్యే సాంఘిక ప్రయోజనం. కులవ్యవస్థ ద్వారా తలెత్తిన మూఢ ఆచారాలు సమసి పోవడం. భారతీయ సాంఘిక జీవనం వ్రేళ్ళు పాతుకుపోయి అడుగడుగునా ఒక చెదపురుగులా మన సంస్కృతినీ, నాగరికతా విలువల్నీ ధ్వంసం చేస్తున్న ఈ వ్యవస్థ నుంచి దేశాన్ని తప్పించటం కేవలం సాహిత్యం ద్వారానే సాధ్యమవుతుంది. గుఱ్ఱం జాషువ ఈ శతాబ్దంలో కుల వ్యవస్థ చూపించిన వివక్షత వలన బాధ పడిన కవి. ఆయన దీని వలన పడిన ఆవేదన, ఆయనలో తలెత్తిన ప్రశ్నార్థకాలు ఒక అపూర్వమైన వివక్షతతో దక్షత ఆయన సాహిత్యంలో ప్రతిఫలిస్తుంది. పైన వుదహరించిన పద్యంలో ఆయన ప్రశ్నించిన తీరులో వివక్షత విచక్షణే కాకుండా ఒక నిర్భీతి, ఒక నిశ్చయం కూడ కనిపిస్తాయి.

1895లో ఈనాటి గుంటూరు జిల్లాలోని వినుకొండలో జన్మించిన శ్రీజాషువ తల్లి తండ్రులు గుఱ్ఱం వీరయ్య, లింగమాంబ దంపతులు. వీరయ్యగారు యాదవ కులస్థులైనప్పటికీ చదువు కావాలనే కోర్కె ప్రబలంగా వుండటంతో మిషన్ స్కూల్లో చేరారు. అక్కడ వారికి పరిచయమైనది ఆది ఆంధ్ర కన్య లింగమాంబని వివాహం చేసుకోవటం కోసం మిషన్‌వారి ప్రోద్బలంతో క్రైస్తవ మతాన్ని స్వీకరించారు. దీనివలన తమ కులం నుంచి తిరస్కారం తక్కిన సమాజం నుంచి బహిష్కారం అనుభవించవలసి వచ్చింది. వారి పుత్రులైన శ్రీఇజ్రాయెల్, శ్రీజాషువగార్లకు కూడ దీని ఫలితాన్ని చాలావరకు అనుభవించ వలసి వచ్చింది. దానితో ముందు నుంచి ఒక తిరుగుబాటు తత్త్వం శ్రీజాషువలో వ్రేళ్ళు నాటుకుంది. అయినప్పటికి వీరి తల్లి సహనంతో అభిమానంతో వీరి అల్లరిని, పోకిరి తనాన్ని క్రమేణా పోగొట్టి సన్మార్గుణ్ణి చేసింది. అలాంటి తల్లికి వీరు 'ముంతాజ్ మహల్' కావ్యాన్ని అంకితం ఇచ్చారు. వీరి తండ్రి వృత్తి రీత్యా పాస్టర్. మతం పట్ల గౌరవం వీరికి తండ్రి నుండి సంక్రమించింది. అంతే కాక వీరి తండ్రిగారికి తెలుగు పద్యాలు, తెలుగు వీర గాథలు అంటే ఇష్టం. వీరు ఆ పద్యాలు చదువుతుంటే చిన్నతనం నుంచి విన్న శ్రీజాషువ చక్కని తెలుగు నుడిని వంట పట్టించుకున్నారు. వీరి 'నేతాజీ' తండ్రికి అంకిత మిచ్చి ఋణం తీర్చుకున్నారు.

వీరి బాల్యం, విద్యాభ్యాసం వినుకొండలో జరిగాయి. రాముడు సీతాపహరణం గురించి విన్న ప్రదేశం కాబట్టి వినుకొండ అయిందని అంటారు. వీరి కవిత్వంలో వినుకొండ, పరిసరాలు ప్రత్యక్షంగానో, పరోక్షంగానో నేపథ్యంగానో, జ్ఞాపక చిహ్నాల రూపంలోనే పదే పదే దర్శనమిస్తాయి. వీరి వూరులో ఒక నిమ్మల బావి వుండేదట. ఆ బావి నీరు ఎంతో బాగుండేదిట! అయితే అది అగ్ర కులస్థుల వారికే గాని, నిమ్న కులాలవారికి కాదని వూరిలో ఒక కట్టుబాటు. 'నా కథ'లో దీని గురించి వ్రాస్తూ–

కమ్మదనంబుతో చవులు గ్రక్కుచు బుగ్గలు తీసిపోని నీ
నిమ్మల బావి నీరము కనిష్ఠకుమారుల కంద కగ్రజ
న్మముల వారికే దొరకునా? బులిపించుచు నారికేళపా
కమ్మున పడ్డ పిచ్చి తలకాయల వారి కవిత్వంముంబలెన్

అని ప్రశ్నిస్తారు. అల్లాగే వారి ఇంటివద్ద ఒక స్మశానం వుండేదట. దానిని చిన్న తనం నుంచి చూడటం, వూరినుంచి బహిష్కరింప బడిన కారణంగా, చిన్నతనం నుంచి మిత్రులు సన్నిహితులైన కొందరు ఆశ్మశాన వాటిలో మట్టి అవటం చూసిన కవి తర్వాత జీవితంలో రాసిన 'శ్మశాన వాటిక' కావ్యంలో ఒక అపూర్వమైన తాత్త్విక దృష్టిని ప్రదర్శిస్తారు.

ఎన్నో యేండ్లు గతించిపోయినవి కాని యీ శ్మశాన స్థలిన్
కన్నుల్ మోడ్చిన మందభాగ్యుడొక్కడైనన్ లేచి రాడక్కటా
ఎన్నాళ్ళీ చలనంబు లేని శయనంబే తల్లు లల్లాడిరో
కన్నీటం బడి క్రాగి పోయినవి నిక్కం బిందు పాషాణముల్

అంటూ శ్మశాన వాటికొక ఔన్నత్యాన్నిస్తారు. ఎందుకంటే ఇక్కడ జాతిమతాల ప్రసక్తి లేదు. తరతమ భేదాల్లేవు.

ఇచ్చోటనే సత్కవీంద్రుని కమ్మని
కలము నిప్పులలోన కఱిగిపోయె?
ఇచ్చోటనే భూములేలు రాజన్యుని
అధికార ముద్రికలంతరించె?

ఇచ్చోటనే లేత ఇల్లాలి నల్లపూ
సలసౌరు గంగలో కలసిపోయె?
ఇచ్చోటనే పేరెన్నికం గనుగొన్న
చిత్రలేఖకుని కుచియే నశించె?

ఇది పిశాచములతో నిటలేక్షణుండు
గజ్జె కదిలించి ఆడు రంగస్థలంబు
ఇది మరణదూత తీక్ష్ణమౌ దృష్టులోలయ
నవని పాలించు భస్మ సింహాసనంబు

శ్మశానవాటిక ఒక భస్మ సింహాసనం - అద్భుతమైన రూప చిత్రణ. కవులు, గాయకులు, చిత్రకారులు, రాజులు అందరూ మట్టిలో కలిసిపోయి కుమ్మరి వాని సారెమీద ఇంతింత రేణువులయిపోతారట.

ఇచ్చట అస్పృశ్యత సంచరించుటకు తావే లేదు విశ్వంభరా
నటనంబున్ గబళించి గర్భమున విన్యస్తంబు గావించి యు
త్కంటపు బెబ్బులితోడ మేకనొక ప్రక్క చేర్చి జోకొట్టి యూ
రట కల్పించు నభేద భావమున్ దర్మంబిందు గారాడెడిన్ ఈ సమతా భావం స్మశాన భూమిలోనే మట్టిపాలయిన తర్వాత రాజు పేద బెబ్బులీ, మేక ఒకే భూమిలో నిద్రించే చోటు. అందర్నీ జోలపాటతో లాలించే అమరభూమి, విశ్వేశ్వరుని నాట్య భూమి ఇది.

వీరి కవితలలో అడుగడుగునా సాంఘిక అసమానతల పట్ల నిరసన, ఈ పరిస్థితిని తన కలం ద్వారా సరిదిద్దాలనే ప్రగాఢమైన తపనా కనిపిస్తాయి. ఈ రకమైన నిరసనలో చాలామంది కవులలో కోపం, ఆవేశం కనిపిస్తాయి.ఈ కవిలో వ్యథ, భాద తో పాటు శాంతి ప్రియత్వం కూడ కనిపిస్తుంది. కోపం వుండేది వీరికీ మొదట్లో. తర్వాత గాంధి ప్రభావంలోకి వచ్చాక దృక్పధంలో దృష్టిలో మార్పు వచ్చింది. కవిగా తన మహత్తరమైన బాధ్యత గుర్తించాడు కనుక పోరాటాలు, విప్లవాలు లాంటి పదాలు కనిపించవు. ప్రబోధం ద్వారా, శక్తి వంతమైన ఆవేదనా ప్రజ్వలనం ద్వారా చాలా మార్పుని ప్రజలలో తీసుకు వచ్చిన కవి శ్రీజాషువ. ఎంత మార్పంటే ఆ రోజుల్లో ఉద్దండ పండితుడైన చెళ్ళపిళ్ళ వేంకట శాస్త్రిగారిచే గండపెండేరం తొడిగించుకో గలిగినాడు. తన కవితా పటిమతో ఒక వుధృతమైన అన్యాయపు ధోరణికి ఆనకట్ట వేయగలిగినాడు.

రాజు మరణించె, ఒక తార రాలిపోయె
కవియు మరణించె ఒక తార గగనమెక్కె
రాజు జీవించె రాతి విగ్రహంబులందు
సుకవి జీవించె ప్రజల నాలుకలయందు

అని కవుల ద్వారా క్రొత్త ప్రపంచపు ద్వారాలు తెఱుచు కుంటాయనే నమ్మకాన్ని వ్యక్తపరిచాడు.

వినుకొండలో, గుంటూరులో, రాజమండ్రిలో అధ్యాపక వృత్తిని నిర్వహించి, యుద్ధ ప్రచారక శాఖలో వుద్యోగం చేసి, స్వాతంత్ర్యానంతరం మద్రాస్ ఆల్ ఇండియా రేడియోలో స్పోకెన్ వర్డ్ ప్రొడ్యూసర్‌గా పని చేశారు. అవకాశాన్నిబట్టి, అవసరాన్ని బట్టి అప్పటి పెద్దల మీద ప్రశంసా పూర్వక పద్యాలు రాసేవారని వీరి మీద ఎన్నో వ్యాఖ్యలు విమర్శలు వున్నాయి. పొట్టకోసం ఎన్నో వేషాలు వేయ వలసి వచ్చిందని తానే స్వయంగా చెప్పుకున్నారు. కందుకూరి వీరేశలింగం గారి వద్దకు వెళ్ళి క్రైస్తవుడిని, కవిని, కడు పేదవాడిని, ఆది ఆంధ్ర కులస్థుడిని అని తనను తాను పరిచయం చేసుకున్నాడని చెపుతారు. కందుకూరి వారు 'ప్రజలు మెచ్చినా మెచ్చుకున్నా శారద నిన్ను కటాక్షించింది. కనుక కవిత్వ పరిశ్రమ మాత్రం మానవద్దు' అని హెచ్చరించారట. ఈ కవికి తను తక్కువ కులం వాడినని లోకం చిన్న చూపు చూస్తున్నదన్న వ్యథ కలగటానికి కొన్ని సంఘటనలు దోహద మిచ్చాయనటానికి సందేహం లేదు. రైల్లో వెంకటగిరికి ప్రయాణం చేస్తుండగా తోటి ప్రయాణీకుడొకడు వీరి కవిత్వం చాలా మెచ్చుకుని మీదే కులమని ప్రశ్నించి తెలియగానే తటాలున లేచి వెళ్ళిపోయాడట. దాని గురించి రాస్తూ

నా కవితా వధూటి వదనంబు నెగాదిగ చూచి రూపు రే
ఖా కమనీయ వైఖరులు గాంచి భళి భళీ అన్నవాడే మీ
దేకులమన్న ప్రశ్న వెలయించి చివాలున లేచిపోవుచో
బాకున గ్రుమ్మినట్లగును పార్ధివ చంద్ర! వచింప సిగ్గుగన్

ఇలా వీరు ఎదుర్కొన్న అవమానాలే పదే పదే దీని గురించి అని కావ్యాల లోను ప్రస్తావించేలా ప్రోధ్బలం కలిగించాయి. 'గబ్బిలం'లో 'నరుని తిట్టి నారాయణుని కొల్చు పుణ్యశీలురున్న ధరణి మీద అడుగు మోపలేక దివాంధ యొక్కటి చరణ యుగళి దివికి సాచి నడుచు' అంటారు. 'ముంతాజ్ మహల్' కావ్యంలో ఒక పిచ్చివాని పాత్ర సృష్టించి పాదుషా షాజహాను హృదయంలో భార్యా వియోగ విషాదాన్ని వెలికి తీయిస్తాడు. ఎంతోమంది పేరెన్నిక గన్న శిల్పులు రకరకాల మట్టి బొమ్మల సమాధి నమూనాలతో రాజ దర్బారులో హాజరవుతారు. పాదుషా నిర్మించ బోయే స్మృతిచిహ్నం వీటిలోంచి ఎన్నిక చేయబడాలి. అయితే అన్నీ బహుమతి కోసం చేసిన నమూనాలు. ఒక్కదాంట్లో జీవకళ కన్పించదు. అప్పుడు నిజ జీవితంలో భార్యా వియోగంతో బాధ పడుతున్న ఒక పిచ్చివాడు ఒక నమూనా తీసుకు వస్తాడు. రాజు మెచ్చుతాడు. కవి అంటాడు.

కళలు మోహించుటొక కులీనులకాదు
కులము లేదన్న వానిని కూడ వలచు
సత్కళా దేవతా కటాక్షంబు కతన
సమయముగా వుత ముచ్చు నీచముల బెడద

అల్లాగే 'పిరదౌసి'లో ఒక నిషాదుడు దర్శన మిస్తాడు. కవి తన సందేశాన్నివ్వడం కోసం సృష్టించిన పాత్రలు ఇవన్నీ! అదే జాషువ కవిగా లబ్ధ ప్రతిష్ఠుడైన తర్వాత జీవితంలో తిరస్కారాల ప్రకరణం ముగిసి ఎన్నో పురస్కారాలందుకున్నాడు. ఈ కవి కోకిల స్వరం అప్పుడు ఆంధ్రదేశ మంతటా రెట్టింపు మాధుర్యంతో బలంతో విచ్చుకొని మారు మ్రోగింది. శ్రీనాథ కవి సార్వభౌములు కావ్యగానం చేసిన వినుకొండ సీమలో 'మధుర శ్రీనాథుడు' అనే బిరుదుని పొందాడు ఈ కవి. అల్లాగే విస్తరించుకుంటూ పోయి విజయవాడలో తన జీవితాని కంతటికీ మకుటాయమానమైన సన్మానం పొందాడు. ఈ సభలోనే శ్రీచెళ్ళపిళ్ళ వేంకటశాస్త్రి 'కవిదిగ్గజ', 'నవయుగ చక్రవర్తి' అనే బిరుదులతో సత్కరించారు. గంధ గజంపై వూరేగింపు తర్వాత చెళ్ళపిళ్ళ వారిచే కాలికి గండపెండేరం అలంకరింప జేయడం జరిగింది. జాషువ శిరస్సు గర్వంతో పైకి లేచింది. కృతజ్ఞతతో వినయంతో గౌరవంతో నతమస్తకమూ అయింది.

చెళ్ళపిళ్ళ సత్కవీశుడు, ప్రసిద్ధుడు, వీరశతావధాని, యాం
ధ్రుల శుభ రక్తనాళముల రూపమునెత్తిన బ్రాహ్మణుండు
నాపలుకుల రాణి పాదమును బంగరు గగ్గెరతో నలంకృతులు
సలిపె, నికేమి కావలె ప్రశస్తి? కవిత్వ కళావధూటికిన్

తన పాదముని అనటం లేదు తన పలుకుల రాణి పాదం అలంకరింప బడింది. ఈ ప్రశస్తి తనది కాదు, తన కవిత్వ కళావధూటిది. ఇక్కడే కవి గొప్పదనం. ఈ వినయం ఈ నమ్రత తనని తిరస్కరించిన సమాజం మరింత సిగ్గు పడేలా చేయగలదు. తిరస్కారాల కంటె ధిక్కారాల కంటే ఈ ఔన్నత్యం మంచి సాహిత్య విలువల్ని కవిత్వంలో నిలిపిందనే చెప్పాలి. తను జీవితంలో సాధించ దలుచుకున్న దానిని సాధించాడు. గుంటూరులో జరిగిన మరొక సన్మానంలో ఇల్లు, రెండెకరాల భూమి ఇచ్చి కనకాభిషేకం చేశారట వర్తక సంఘంవారు. జీవితాంతం వేధించిన దారిద్ర్యము తొలిగింది. కవితా కన్య విజయ పతాకాన్ని ఎగుర వేసింది. కవి లబ్ధ ప్రతిష్ఠుడైనాడు. 'నా కత్తి కవిత! నా కత్తికి సంఘంపై ద్వేషం లేదు. దాని విధానంపై ద్వేషం' అన్న చాటింపు కవి ఆంధ్ర దేశం నలుమూలల నుంచి సత్కారాలందుకున్నాడు. ఆంధ్ర విశ్వకళా పరిషత్తువారి నుంచి కళాప్రపూర్ణ భారత ప్రభుత్వం నుంచి పద్మవిభూషణ కూడ 1970లో అందుకున్నారు.

ఆత్మాశ్రయ ధోరణిలో రాసిన కవిత్వం కాక వీరు దేశభక్తి ప్రబోధకమైన కవిత్వం, మత ప్రచార కవిత్వం, ప్రకృతి చిత్రణ, సంఘ సంస్కరణ, ప్రశంసాత్మక కవిత్వం లాంటి ధోరణిలో కూడ విస్తృతంగా రచించారు. ఇవన్నీ బహుకాలం నిలిచేంత పటిమ వున్నవి నిస్సందేహంగా కావు. ప్రశంసాత్మక గీతాలు, ప్రస్తుతి కవిత్వాలు పరిమితమైన ప్రయోజనం కోసం కవి రాసినవి, అదికూడ స్వప్రయోజనం కోసం వ్రాసినవి. యుదరార్ధ మేసిన వేషాలు అని కవి స్వయంగా చెప్పుకున్నవి. సామాజిక ప్రయోజన దృష్టితో విస్తృతంగా రాసిన కావ్యాలు, ఏ కవి రాసినా కాలం ధాటికి నిలుస్తాయి. ఈ కవి సామాజిక స్పృహ లేని ప్రణయ కవిత్వాల్ని నిరసించాడు కూడ.

దేశభక్తి, స్వస్థలాభిమానం, భాషాభిమానం కల కావ్యాలు – గుంటూరు సీమ, తెలుగు గడ్డ, తెలుగు వెలుగు, ఆంధ్రుడను అనే కవితలు తన గడ్డని, తన జాతిని, తన భాషని ప్రశంసిస్తూ రాసినవి. అల్లాగే బాపూజీ, వివేకానంద, నేతాజీ, క్రీస్తు చరిత్ర మహాపురుషుల గురించి వ్రాసినవి. తిక్కన, శ్రీనాధుడు వంటి మహాకవుల మీద కూడ కవితలల్లారు. నవభారతము, లోపము, క్రొత్త కాపురముల్లో సాంఘిక దురాచారాల ఖండన కనిపిస్తుంది. గిజిగాడు, నెమలి నెలత, హెచ్చరిక లాంటి కవితల్లో ప్రకృతి కనిపిస్తుంది.

వీటి తర్వాత చెప్పుకో దగిన కావ్యం పిరదౌసి. గజనీ మహమ్మదు పారశీక కవి ఫిరదౌసిని షానామా రచించమని ఆదేశిస్తాడు. ఒక్కొక్క పద్యానికీ ఒక బంగారు నాణేన్నిస్తానని ఆశపెడ్తాడు. కవి ఎంతో కష్టపడి అరవై వేల పద్యాలు రచిస్తాడు. రాజు మాట తప్పి వెండి దీనారాలు పంపిస్తాడు. అభిమానం దెబ్బతిన్న కవి వెండి దీనారాల్ని తిరస్కరిస్తాడు. కవి తిరస్కారాన్ని భరించలేని రాజు కవిని వధించమని ఆదేశిస్తాడు. ప్రాణ భయంతో పిరదౌసి రాజ్యం విడిచి పోవడానికి వుద్యుక్తుడౌతాడు. అయితే సామంత రాజుల ఉపదేశంతో తప్పు తెలుసుకున్న రాజు బంగారు నాణెములు పంపించి మాట నిలబెట్టుకుంటాడు. అప్పటికే రాజు పంపిన నాణేలు చేరకముందే కవి కన్ను మూస్తాడు. ఆయన మరణానికి కారణమైన ధనాన్ని కవి కుమార్తె వెనక్కి పంపించి వేస్తుంది.రాజు కవీ ఇద్దరూ కాలగర్భంలో కలిసిపోయినా కవికి శాశ్వత కీర్తి రాజుకు అపకీర్తి చరిత్రలో శాశ్వతంగా దక్కాయి. పిరదౌసి పాత్ర చిత్రణ ఎంతో ప్రశంస పాత్రంగా వుంటుంది. కనకం కోసం కవిత్వం అల్లిన కవి ఎన్ని కష్టాలు పడతాడో, తర్వాత అడవుల పాలైన కష్టాలలో రాటుదేరి ఎంత పరిపూర్ణతని వ్యక్తిగా సాధించుకో గలిగాడో చక్కగా చిత్రించబడింది. లౌకికమైన ధనాకాంక్ష అది లభించనప్పుడు ఆగ్రహం సామాన్యంగా ప్రతి మనిషిలోను వుంటుంది. అయితే కవిగా వ్యక్తిగా, కవిగా పరిపక్వత వీటిని అధిగమించినప్పుడే సాధ్యమవుతుంది. చక్కటి సందేశం మంచి కవిత్వం ద్వారా 'పిరదౌసి' లో లభిస్తుంది.

తర్వాత చెప్పుకో దగ్గది 'గబ్బిలం'. రెండు భాగాలలో రచింప బడిన కావ్యం ఇది. కుల వ్యవస్థ మీద, వ్యక్తి స్వేచ్ఛని అరికట్టే సాంప్రదాయాల మీద, దరిద్రం మీద కవి ధ్వజమెత్తుతాడు. అస్పృస్యతని నిరసించటం ప్రారంభమైన ఈ కవిత క్రమంగా వికసిస్తూ మహత్తరమైన సందేశాన్నందిస్తుంది. దీన్ని ఇవ్వడానికి హైందవ సాంప్రదాయంలో అపశకున పక్షిగా పరిగణింప బడే గబ్బిలాన్ని కవి వుపయోగించు కుంటాడు. చెమటోడ్చి ప్రపంచానికి అన్నం పెట్టే వాడికి అన్నం వుండదు. వాడి తలమీద సంఘం పులిమిన పంకిలాన్ని ప్రక్షాళనం చెయ్యటానికి గంగ తరం కూడ కాదు. వాడి గాలి సోకితే అగ్రజులందరూ నాగరాజుల్లా బుసకొడ్తారు. దీన్ని నైతిక బలంతో ఎదుర్కోవాలని కవి ప్రభోదిస్తాడు. గబ్బిలం రెండో భాగంలో,

ఏనాడు మా కావ్య సృష్టి కర్తల జిహ్వ
విశ్వ సత్యంబు నాలపింప గలదో
ఏనాడు మా జాతి దృష్టి మాంద్యము వాసి
చుట్టు ప్రక్కల దేటి చాడగలదో
ఏనాడు బుఱ్ఱలీ జుట్టు తల లేని
పుక్కిటి కథలలో చిక్కుపడవో

అట్టి శుభవేళ కోసం కవి మనస్సు కొంగు పట్టి నిలిచి నలిగిపోవు చున్నది అని చెపుతారు. 'నరుని తిట్టి నారాయణుని కొల్చు పుణ్యశీలు లున్న ధరణి మీద దివాంధ మొక్కటే చరణ యుగళి దివికి సాచి నడుచు' అంటారింకొక చోట మానవ ప్రకృతిని విమర్శిస్తూ.

ఈ విధంగా జాషువ కవిత్వం ద్వారా సాధించిన ఔన్నత్యం కవిగా ఆయనకోక శాశ్వత కీర్తి సంపాదించి పెట్టింది. సమానతని జీవితంలో కవిత్వంలో కాంక్షించిన కవి. కుల వ్యవస్థని ఎప్పటికి మన సామాజం రూపు మాప గలదో లేదో తెలియదు కాని, సమకాలీన కవుల, ప్రజల దృక్పధాన్ని ఈ అన్యాయం వేపు మళ్ళించిన కవిగా జాషువ చిరస్థాయిగా నిలుస్తాడు.



# Who Am I!

-Sripriya Radhakrishna, Piscataway, NJ

I am an hyphenated American. Neither exactly Indian nor exactly American, I realize that I am a composition of both. Our "melting pot" of a country, in its recent trend towards political correctness, has created the "Ethnic-American." The majority of the country lives a double identity; we do not settle for simply "American." We are "Afro-American," "German-American," "Chinese-American," and all other forms of dual-American. I am stuck in the middle of Indian and American, with no clear identity; I am Indo-American.

After several years, my family took a trip to India last summer to attend my cousin's engagement celebration. The anticipation of returning to my mother-country after such a long time, made me think about who I am. I began to re-evaluate my identity; I contemplated my "Indo-American" title. Although my divere, and therefore sheltered, life left me with no urgent reason to subcategorize my "American" identity, I recognized that, in predominantly white America, the distinction is necessary. Over the duration of the trip I rediscovered myself. The long overdue visit to India gave me the opportunity to re-explore the culture, and my connection to it.

*My brother and I apprehensively followed my parents up the narrow, cobble-stone path towards a tiny, crude, brick building. As we winded our way between the village houses, the ragged children eyed us, the American strangers, with bewilderment. We approached the decoratively painted house, and my parents, dressed in traditional garb, entered first; we shyly trailed behind. As I glanced around the small cement room at faces I had known when I was younger, I wondered if, after so many years, my family would still be able to recognize me – the American me.*

While trekking through various streets in India, wearing cut jeans, a tank top, and blond-streaked hair, I realized that I was not solely Indian. Although the skin color matched, almost nothing else did. Whether I was in Bangalore, the huge southern city in which I was born, or the small village where my cousin's family resides, I was clearly the sore-thumb: the American.

*My "American" family was enthusiastically welcomed by the members of my cousin's small village. Upon entering the house, my brother and I were ushered to a seat on the floor. We were offered the small, wooden boards used by the elderly as somewhat of make-shift seats; it was clear to our Indian relatives that we were not accustomed to their traditions. Lunch had commenced, so we were given fresh banana leaves upon which hot Indian food was served. My brother and I eagerly consented to the various courses, careful to obey the Indian cardinal rule of never denying food. We strove to remember and follow our acquired Indian traditions, probing the depths of our minds to recall the general rules of Indian courtesy.*

My parents had raised us in a traditional fashion, instilling in us Indian customs, values and morals. When I was younger, I prided myself on my heritage. I rigorously trained in Bharata Natym, South Indian classical dance. I attempted to comprehend complex Indian mythology, reading up on simplified Hindu texts such as the Ramayana and the Bhagavad Gitta. The stories of the Gods I depicted in my dance came to life as I learned of their adventures in my books. With great interest, I developed my Indian-self; "Indian" was my defining feature.

As I grew older, the societal pressure set-in, and I began to shun my old-fashioned Indian customs for more up-to-date American ones. Although I still determinantly continued dance on my own, I disassociated myself with the Indian community surrounding it. I was no longer interested in the mystical stories of Gods that had become engraved in my mind. I began to question my parents' judgment, deeming it "Indian," and not comparable to the "American" line of thought. I struggled to demolish my Indian-self and to cultivate my American-one.

Years later, as my eyes open wider and wider to the world, I see the follies of my youth – I cannot simply be Indian or American. I am a product of my environment: Indian parents and an American society. I find solace in the direction Hinduism and my Indian values give to my life, but, simultaneously, I cherish my American customs for exactly what they are: the society in which I was raised and live. Now, whether I am wearing a sari (a traditional Indian dress), or a pair of cargo-pants, I am confident in knowing who I am. I am the best of both worlds, Indo-American; neither restricted to Indian nor to American, I am culturally integrated. It took me a long time to consider my dual-personality, but with one single act of generosity by my aunt, I came to terms with my hyphenated-self.

*As my brother and I sat at lunch, absorbing the vastly different culture that we were technically bound to, my aunt innocently poured us two glasses of "tap" water. As we were not immune to the various foreign chemicals in it, we were not allowed to drink the water. We were left with no choice but to break the cardinal rule, refusing the water, and unintentionally stratifying the gap between American and Indian. Although attempting to make our American pieces fit into our Indian puzzle, the implications of this simple act – our Indian aunt trying to make us, the American teen-agers, feel at home and not completely estranged – was many-fold. Most importantly, however, I learned from this single gesture that my culture is not so black-and-white, not* **Indian** *versus* **American**, *but rather a shade of gray, both Indian and American at the same time.*

# VI. Counting in Telugu

## V. Vemuri

### 1. Cardinal Numbers

In Telugu there are unique words for the digits 1 through 9, and the numbers ten, hundred, thousand, etc. Other names are derived from these.

| | | |
|---|---|---|
| 1 | ఒకటి | o-ka-τi |
| 2 | రెండు | ren-δu |
| 3 | మూడు | mu-δu |
| 4 | నాలుగు | na-lu-gu |
| 5 | అయిదు (ఐదు) | a-i-du |
| 6 | ఆరు | a-ru |
| 7 | ఏడు | e-δu |
| 8 | ఎనిమిది | e-ni-mi-di |
| 9 | తొమ్మిది | to-mmi-di |
| 10 | పది | pa-di |
| 11 | పదకొండు | pa-da-ko-n-δu |
| 12 | పన్నెండు | pa-nne-n-δu |
| 13 | పదమూడు | pa-da-mu-δu |
| 14 | పద్నాలుగు | pa-dna-lu-gu |
| 15 | పదిహేను | pa-di-he-nu |
| 16 | పదహారు | pa-da-ha-ru |
| 17 | పదిహేడు | pa-di-he-δu |
| 18 | పద్దెనిమిది | pa-dde-ni-mi-di |
| 19 | పందొమ్మిది | pa-n-do-mmi-di |
| 20 | ఇరవై | i-ra-vai |
| 21 | ఇరవై ఒకటి | i-ra-vai o-ka-τi |
| 22 | ఇరవై రెండు | i-ra-vai ren-δu |
| 23 | ఇరవై మూడు | i-ra-vai mu-δu |
| 24 | ఇరవై నాలుగు | i-ra-vai na-lu-gu |
| 25 | ఇరవై అయిదు, పాతిక | • i-ra-vai ai-du<br>• pa-ti-ka |
| 26 | ఇరవై ఆరు | i-ra-vai a-ru |
| 27 | ఇరవై ఏడు | i-ra-vai e-δu |
| 28 | ఇరవై ఎనిమిది | i-ra-vai e-ni-mi-di |
| 29 | ఇరవై తొమ్మిది | i-ra-vai to-mmi-di |
| 30 | ముప్ఫయ్ | mu-phai |
| 31 | ముప్ఫయ్ ఒకటి | mu-phai o-ka-τi |
| 40 | నలభయ్ | nala-bhai |
| 41 | నలభయ్ ఒకటి | nala-bhai o-ka-τi |
| 50 | ఏభయ్ | e-bhai |
| 60 | అరవయ్ | a-ra-vai |
| 66 | ఆరు | a-ra-vai a-ru |
| 70 | డెబ్భయ్ | de-bhai |
| 80 | ఎనభయ్ | e-na-bhai |
| 90 | తొంభయ్ | to-m-bhai |
| 100 | వంద, నూరు | • van-da,<br>• nu-ru |
| 200 | రెండు వందలు | ren-δu van-da-lu |
| 1000 | వేయి | ve-yi |
| 2000 | రెండు వేలు | ren-δu ve-lu |
| 100,000 | లక్ష | la-ksha |
| 1,00,000,000 | కోటి | ko-τi |

As an interesting aside, it is instructive to note that the names for the numbers following ten, twenty, thrity, etc. follow the pattern,

పది + ఒకటి = పదునొకటి => పదకొండు

పది + రెండు = పదురెండు => పన్నెండు

ఇరువది + ఒకటి = ఇరవై ఒకటి

ఇరువది + రెండు = ఇరవై రెండు

and so on, where a multiple of ten comes first and then the single digits follow. Here the + sign is suggesting addition in the numerical domain and sandhi in the linguistic domain. However, the names of the multiples of ten, namely the numbers twenty, thirty, etc. follow the pattern,

ఇరు * పది = ఇరువది

మూడు * పది = ముప్పది

and so on, where the * sign is used to suggest multiplication in the numerical domain and a sandhi operation in the linguistic domain.

## 2. Alternative Spellings for Cardinals

| | | |
|---|---|---|
| అయిదు | ఐదు | ai-du |
| పదకొండు | పదునొకటి | pa-du-no-ka-ti |
| పన్నెండు | పండ్రెండు | pan-δren-δu |
| పదమూడు | పదుమూడు | pa-du-mu-δu |
| పద్నాలుగు | పదునాలుగు | pa-du-na-lu-gu |
| పదిహేను | పదునైదు | pa-du-nai-δu |
| పదహారు | పదునారు | pa-du-na-ru |
| పదిహేడు | పదునేడు | pa-du-ne-δu |
| పద్ధెనిమిది | పదునెనిమిది | pa-du-ne-ni-mi-di |
| పందొమ్మిది | పంతొమ్మిది | pa-n-to-mmi-di |
| ఇరవై | ఇరువది | i-ru-va-di |
| ముప్ఫయ్ | ముప్పది | mu-ppa-di |
| నలభయ్ | నలుబది | na-lu-ba-di |
| ఏభయ్ | ఏబది | e-ba-di |

## 3. A Comment on వంద and నూరు.

Both వంద and నూరు mean hundred, but they are used in different contexts. All numbers from 101 to 199 use the adjectivial form నూట of నూరు. From 200 onwards the word వంద is exclusively used. Study the use of these two words below.

| | | |
|---|---|---|
| 101 | నూట ఒకటి | nu-ta o-ka-ti |
| 102 | నూట రెండు | nu-ta ren-δu |
| 116 | నూట పదహారు | nu-ta pa-da-ha-ru |
| 125 | • నూట ఇరవై అయిదు<br>• నూట పాతిక | • nu-ta i-ra-vai ai-du<br>• nu-ta pa-ti-ka |
| 160 | నూట అరవయ్ | nu-ta a-ra-vai |
| 166 | నూట ఆరు | nu-ta a-ra-vai a-ru |
| 170 | నూట డెబ్భయ్ | nu-ta de-bhai |
| 180 | నూట ఎనభయ్ | nu-ta e-na-bhai |
| 201 | రెండు వందల ఒకటి | ren-δu van-da-la o-ka-ti |
| 1100 | పదకొండు వందలు | pa-da-ko-n-δu van-da-lu |
| 1500 | పదిహేను వందలు | pa-di-he-nu van-da-lu |
| 2001 | రెండు వేల ఒకటి | ren-δu ve-la o-ka-ti |
| 2500 | రెండు వేల అయిదు వందలు | ren-δu ve-la a-i-du van-da-lu |
| 1,50,000 | లక్షా ఏభై వేలు | la-ksha e-bhai ve-lu |
| 6,00,000 | ఆరు లక్షలు | a-ru la-ksha-lu |

## 4. Counting Groups of People

| | | |
|---|---|---|
| one person | ఒకరు, ఒకళ్ళు<br>ఒకడు (మగ)<br>ఒకతె (ఆడ) | • o-ka-ru,<br>• o-ka-ll-u,<br>• o-ka-δu,<br>• o-ka-te |
| two persons | ఇద్దరు | i-dda-ru |
| three persons | ముగ్గురు | mu-ggu-ru |
| four persons | నలుగురు | na-lu-gu-ru |
| five persons | అయిదుగురు | i-du-gu-ru |
| six persons | ఆరుగురు | a-ru-gu-ru |
| seven persons | ఏడుగురు | e-δu-gu-ru |
| eight persons | ఎనమండుగురు<br>ఎనిమిది మంది | • e-na-man-δu-gu-ru<br>• e-ni-mi-di man-di |
| nine persons | తొమ్మండుగురు<br>తొమ్మిది మంది | • to-mman-δu-gu-ru<br>• to-mmi-di man-di |
| ten persons | పది మంది | pa-di man-di |
| eleven persons | పదకొండు మంది | pa-da-kon-δu man-di |
| twelve persons | పన్నెండు మంది | pa-nnen-δu man-di |

*With Best Compliments from* THOGA VISWAM

# VISWAM FINANCIAL SERVICES

FINANCIAL STRATEGIES
FOR THE 90's

**BUSINESS * EXECUTIVE
PROFESSIONAL * PERSONAL**

**COMPENSATION
BENEFIT
INVESTMENT
COLLEGE FUNDING
PRE-RETIREMENT
ESTATE
PLANNING**

826 INMAN AVE.
EDISON, NJ 08820
☎ (732) 396- 4860
fax- (732) 396-9569

1129 BROAD ST.
SHREWSBURY, NJ 07702
☎ (732) 460-1335
fax- (732) 460-9779

Our ***Financial Services Team*** is a group of experienced advisors dedicated to the responsibility of offering all clients (Personal, Business, and Employer) quality **PROFESSIONAL, FINANCIAL, INVESTMENT, AND INSURANCE SERVICES.**
We are associated with the **NORTHWESTERN MUTUAL LIFE** and a large number of other *Quality* Insurance carriers and Investment Firms.

**INSURANCE PRODUCTS**

* Life Insurance
* Insured Savings Plan
* Disability Income Plan
* Estate/Second-to-die Plan
* Health Insurance Plan
* Visitor's Medical Insurance

**RETIREMENT PLANS**

* IRA and Keogh Plans
* Pension Plan
* Profit Sharing Plan
* 401(k) Plan
* Funding Options:
  Securities and CDs

**INVESTMENT PRODUCTS**

* Stocks, Bonds, Mutual Funds
* CDs, Money Market Funds
  Zero Coupon Bonds

**ANNUITIES**

* Fixed & Variable

You can call us with complete confidence that you are getting the best.
Our mission is to enhance the overall financial well-being of our clients.

# When *Two* Cultures Meet

Satyanarayana Gavarasana, Norwood, MA

Family traditions play a significant role at weddings. Religious beliefs, social status, ethnicity, regional differences and much more are involved in defining a tradition. But when two cultures originating from the opposite sides of the globe meet, traditions are bound to be affected. The result depends upon the give and take by the two sides. A genuine and heartfelt sharing of traditions - an amalgam of two attitudes - took place in a wedding celebration which I and my family attended as guests recently. When I told my colleague that we will go to Atlanta to attend a special wedding where the couple would be married in a Church first and then in a Hindu Temple, he said that is unique. True, the wedding of Saleena is unique. How, a small bundle of joy named Saleena, has grown into a hard working pediatrician now!

The thought of Saleena as a bride and her wedding filled our minds with anticipation of joy and fulfillment. The ceremonies began two days before the wedding day. Hindu and Christian rituals are blended into one scenario, each accommodating other's tradition. First we are part of a bridal ceremony in which Saleena is anointed as a bride, as faithfully as a Telugu bride in Andhra, in front of all the friends and relatives, along with two young charming little bride's maids sitting next to her. The fully dressed, formally bathed, beautiful bride is decorated with bangles and jewels; the turmeric roots are crushed with a pestle in a mortar in front of her; the light from camphor is brought to illuminate her shining bridal face by the ladies in attendance. The bride in turn bent herself several times to touch the feet of elders to receive the blessings. A convention was broken when the bridegroom too, who was already a familiar figure in the family, came to witness the event.

We shifted next to the American tradition-the evening before the wedding day when the rehearsal dinner was hosted by the bridegroom's family. This is the occasion when both families meet ostensibly to go over the details of the church ceremony next day, but to greet each other and have good time. Friends, relatives, and parents spoke about their feelings and wished the couple a happy future ahead. The bride and the bridegroom too shared their thoughts. A jovial informal evening inaugurated the happy coming together of the two families one from the East and the other from the West.

Early morning, on the wedding day, the bride's parents (Lakshmi and P. Venugopla Rao) started the sequence of events with *Ankurarpana*. They planted nine varieties of seeds in five freshly prepared pots of soil, worshipped the goddess and Other deities, praying for the successful germination of the seeds. The bride joined them and offered her prayers to goddess *Gauri* to bless her. Her future in-laws watched her with intense curiosity. Food, with rich Indian fare, was served and friendly exchanges took place between the families and friends.

The scene moved to a Christian ceremony. This beautiful ceremony took place in Atlanta, on October 18, 1997 at 11 A.M. at The Little Chapel of the Glen Memorial Methodist Church, on the campus of Emory University. The day was cool and sunlit and allowed the photographers and Videographers an excellent opportunity to record the joyous event in full color. It is a small, yet beautiful chapel, reflecting the architecture of St.Basilica. The wedding guests are assembled on either side of the aisle. Saleena, the Bride, decked in the heirloom wedding white dress, accompanied by her father Prof. P. Venugopala Rao, walked steadily towards the altar, with a beaming smile. Bridesmaids and groomsmen stood on both sides of the altar. The Priest and Shaun the Groom, are at the altar, waiting for the Bride.

The piano strikes up music. The atmosphere in the Chapel is silent but pregnant with anticipation and joy. Both the fathers read from scriptures to show their full consent and bless them. The bride's sister Nalini dedicated a song composed by herself and she rendered this sweet song on her guitar. Blessings from the Son of God, Holy Spirit and God the Almighty are invoked by the Priest. The priestess, a professor of religion at Emory University, has prepared them for the responsibilities of a married life.

Saleena and Shaun exchanged rings and kissed each other. Two loving souls are united in a simple and beautiful ceremony. The bride and the groom walk out of the Church happily, with hand in hand. The wedding party followed them. A sumptuous feast (lunch) was served. There were extempore comments and greetings from the couple's parents. The informality is jovial. Every one posed to the hurrying photographers. The bride and groom are whisked away in a Roll's Royce.

We assembled again in the evening along with a larger crowd of guests in a Hindu temple

**When *Two* Cultures Meet** - Continued

dedicated to Lord Venkateswara. Dr. Venugopla Rao, in his artistic way, built the Kalyana Mantapam (wedding pavilion) which symbolized the ancient Hindu concept of Universe. The marriage ceremony was performed in a traditional Hindu style by the purohit, Sri Janakirama Sastry. The bridegroom is escorted by a group of groomsmen. The bride is escorted by a bride's maids and ladies. The *muhurtam* (the auspicious moment) is signified by placing a bitter-sweet mixture on each other's heads by the couple. *Mangalsutram* is tied around the neck of the bride by the groom. Garlands are exchanged. *Agni* is installed and the Seven Steps (*Saptapadi* ) are undertaken by the bride and the groom, with each step followed by a vow. The couple worshipped the stars. The bride is handed over (*appaginthalu*) to the groom's family. Lights are offered and blessings are showered to the accompaniment of the recitation of the vedic hymns by the priests of the temple. A long wedding ritual is edited to fit into the contemporary needs with cooperation and understanding by the priest and the bride's father. While the assembled guests watched, the bride and the groom are escorted to the presence of Lord *Venkateswara* to receive His blessings. The Bride's family invited all those who have attended the ceremony to the wedding reception. Several hundred of them dined, wined and danced with joy. The graceful dance of the bride with the groom is brilliant. So are the dances that followed. Wedding of Saleena with Shaun is special. On one level, it signifies union of two souls. We solemnize the union in the form of marriage. The conventional wisdom expects one to find a mate among your social equals. Saleena and Shaun defied the convention and brought two cultures together and fused two religious traditions into one. Fundamentally a person wants to be happy and seeks happiness in a marital union. Shaun, representing the West, is brought up to believe that pursuit of happiness as enshrined in the U.S. constitution, is a worthy goal. Saleena, representing the ancient Hindu tradition, is brought up to believe Sarve Jana Sukhino bhavantu.(Let every one be happy).

We, who migrated from India, often live physically in the West but follow the East as far as traditions are concerned. We are having the best of both worlds. May God bless these Indians with wealth and health so that they can undertake two rituals instead of one. Let our tradition become richer by assimilating the richness of others. Some one said that East shall not meet West. Saleena and Shaun proved this thesis wrong. In the matter of hearts, there is neither East nor West. It is all one Cosmic space where love reigns supreme.

## YAKSHA

(A quiz on Hindu Mythology Awareness on Sivaratri-Feb. 25, 1998)

- by **Sai Sivanand Tunuguntla**, Parlin, NJ

10. Name the abode of Lord Siva.
9. Name the poison which Lord Siva consumed which gave him the name "Neela Kantha".
8. Name the god who was reduced to ashes by Lord Siva when penance was disturbed by him.
7. Name the form in which Lord Siva and his consort Parvati are worshiped in Srisailam, AP.
6. Name the form in which Lord Siva and Parvati are worshiped in Kasi, UP.
5. In which form did Lord Siva approach Parvati who was doing penance to please him.
4. Name the devotee of Lord Siva who removed and placed his eyes on a linga in a test of devotion by Lord Siva.
3. Name the deadly weapon given by Lord Siva to warriors like Rama, Parasurama and Arjuna.
2. Name the demon who was granted a boon by Lord Siva and tried to test it on Lord Siva himself.
1. Name the demon who appeased Lord Siva by playing music as in veena, with his intestines.



**Answers to the questions**:
10. Kailash, 9. Halahala, 8. Manmadha, 7. Mallikarjuna and Bramaramba, 6. Viswanadha and Visalakshi, 5. Beggar, 4. Kannappa, 3. Pasupathastram, 2. Bhasmasura, 1. Ravana-the king of Lanka.

## న్యూజెర్సీ కథల పోటీలో ఉత్తమంగా ఎంపికై రూ. 1000/- గెల్చుకున్న కథ

# లోయ - శిఖరం

అయిదు నిమిషాలాలస్యం అయిందని హడావిడిగా స్కూలుకు పరిగెత్తాడు ప్రమోద్. హెడ్మాస్టరు సత్యం గారు కాగితాలేవో చూస్తున్నారు నిశితంగా. ప్రమోద్‌ను చూస్తూనే ఇదేమిటి హిందీ మాస్టారు! ఈ అన్యాయం, అపుడే మీకు ట్రాన్స్‌ఫర్ వచ్చింది. అంటూ కాగితాన్నందించారు.

క్షణం సేపు గతుక్కుమన్నాడు ప్రమోద్.

నిజంగానా! అంటూ, ఆర్డర్స్ పరిశీలించాడు. అక్కడికి యాభై కిలోమీటర్ల దూరంలోని బస్సు సౌకర్యం కూడా లేని ప్రమోద్‌ను బదిలీ చేశారు.

ఉద్యోగులను బదిలీ చేయడం వింతేమీకాదు. రూల్స్‌కి విరుద్ధంగా అంతకన్నా కాదు. అయితే ప్రమోద్ ఆ స్కూలుకి మూడు నెలలన్నా నిండలేదు. గత పన్నెండు సంవత్సరాలుగా ఉండి అక్కడ నుంచి బదిలీ అయిన ఉపాధ్యాయుడే రాజకీయ పలుకుబడినుపయోగించుకుని, పందరో జాలు కూడా తిరక్కుండా అక్కడికే వచ్చి తనను బదిలీ చేయించాడు.

అది పూర్తిగా ఇల్లీగల్ ట్రాన్స్‌ఫర్!

అపును జిల్లాలో తనకు ధనబలం లేదు. కుల బలం లేదు. రాజకీయ బలగమూలేదు. రెండు మూడువేలు ఖర్చు భరించి అడ్మినిస్ట్రేటివ్ ట్రిబ్యునల్‌కూ వెళ్ళలేదు.

వెంటనే రిలీవ్ చెయ్యండి! అంటూ [illegible] హుప్పున్నాడు. సహోపాధ్యాయులందరూ [illegible] చెయ్యండి, అది చెయ్యండి అంటూ సామ [illegible] చూపిస్తున్నా, ట్రాన్సిట్ వాడుకుని క్రొత్త [illegible]కి వెళ్ళడానికే నిశ్చయించుకున్నాడు ప్రమోద్ [illegible] స్థానమేమిటో తనకు తెలిసినవాడు కనక.

● ● ●

క్రొత్త స్కూల్లో వాతావరణం చాలా ప్రశాంతంగా ఉంది. గత స్కూల్లో క్లాసుకు 70 మందికాగా ఇక్కడ ఇరవైమందే. గ్రామీణ ప్రాంతం కావడాన విద్యార్థులలో వినయ విధేయతలు మెండు.

ప్రధానోపాధ్యాయుడు త్యాగరాజు. పెదావస్తుడు. ఆలోచనాపరుడు. నాలుగైదేళ్ళలో రిటైరు కాబోతున్నారు. డ్రాయింగ్ టీచరు కామోజీ శృంగార పురుషుడు కాలి దొరికితే కథలు. హాస్యాలు, అనుభవాలు చెప్తూ ఊదర కొట్టుంటాడు. ఆయనకు పనీ తక్కువే మిగతా ఏడుగురు విభిన్న మనస్తత్వాలు.

తను చేరిన నాలుగు రోజులకు సెలవు ముగిసిన తరువాత స్కూలుకు వచ్చింది సునీల టీచర్!

మన హిందీ మాస్టారిని చూచారా! పరిచయం చేస్తూ అన్నారు హెడ్మాస్టర్. నమస్తే మాస్టారూ! ముగ్ధమోహనంగా నవ్వింది. ప్రతి నమస్కారం చేస్తూ మందహాసం చేశాడు ప్రమోద్. కోటేరు తీరిన ముక్కూ, చక్కని పలువరసా, కళ్ళో ఒక అమాయకమైన మెరుపు. మామిడిపండు రంగు, చూడముచ్చటైన విగ్రహం, అందమైన వారిజాక్షి తాలో చేరే స్మార్ట్‌నెస్ సుశీల.

డ్యూటీని అశ్రద్ధ చేయడం, పీరియడులో మేగజైన్స్ చదవడం కాక సబ్జక్టుకూ విద్యార్థులకు న్యాయం చేయాలనే తపనతో పనిచేస్తాడు ప్రమోద్.

ప్రతిరోజు ఉదయం రెండో పీరియడు మధ్యాహ్నం మొదటి పీరియడు సునీలకు ప్రమోద్‌కు లీజర్. అసలే క్లర్కు కూడా లేని స్కూల వడంతో కాళీ పిరియడ్లలో సునీలకు ప్రమోద్‌కు కలిపి, బిల్స్ ప్రిపేర్ చేయడమో, పైకి పంపించాల్సిన

— డి. శివప్రసాద్

[illegible] వివరాల పనో యిస్తుంటారు. సహజంగా [illegible] పని కాదనే మనస్తత్వంలేని ప్రమోద్ మరి [illegible] యిచ్చిన పని చేస్తుంటాడు. మొదటి [illegible] సునీల ప్రమోద్‌తో కలిసిపోయి చక్కగా [illegible]. ఆమెకది సహజగుణం. ఈ [illegible] ఉపాధ్యాయులందరు వ్యవసాయం, వ్యాపారాలు చూచుకుంటారు. మీరు ప్రైవేట్లు చెప్పకోండి మాస్టారూ! ఆదాయం వస్తుంది అంటూ ఉచిత సలహా యిచ్చింది.

[illegible] ఆఫీసు పని చెస్తూ, మీ వారేం చేస్తారు [illegible] ప్రమోద్ అడిగాడు. బహుశా ఆయన [illegible] టీచరో, ఏదైనా ఇతర డిపార్ట్‌మెంటో అని ఊహిస్తూ. కొంచెం నిరాశ, ఒక స్తబ్దతను [illegible] 'ఇంకా మీకు తెలీదా? ఎవర్నడిగినా [illegible] లెండి! ఆయనతో నాకు సంబంధం [illegible]. అంటె డెలిబరేట్‌గా సారీ! మిమ్మల్ని [illegible] కదిలించాను. షాక్ తిన్నవాడిలా

అన్నాడు ప్రమోద్. 'డోంట్ మైండ్ ఇట్' రేయ్ 'శేఖర్' రెండు టీలు తీసుకురా బాబూ! అంది పెద్దగా ఒక విద్యార్థిని పిలుస్తూ.

అబ్బే! నాకు వద్దండీ! మొహమాట పడ్డాడు ప్రమోద్!

పరవాలేదులెండి. మీరు తెప్పిస్తే నేను త్రాగుతాను. తెప్పించరా? ఏమిటి? కలుపుగోలుతనపు, ఆకట్టుకునే చూపును మిశ్రమం చేస్తూ అంది. అప్పటినుండీ అప్పుడప్పుడూ ఆమె టీలు, కాఫీలు తెప్పిస్తుంది. డబ్బు తననివ్వనివ్వదు. భర్తతో విడిపోయినాననే విచారంగానీ, ఆవేదనగానీ ఆమెలో కనిపించదు. నవ్వులు, హాస్యాలతో గడపడం ఆమెకో హాబీ అంటే అతిశయోక్తిగాదు.

ప్రమోద్ పని చేసేటప్పుడో, పేపర్లు మార్చేటప్పుడో, రిజిస్టర్లు తీసికొనే సమయంలోనో ప్రమోద్ చేయి తగిలేలా ప్రవర్తిస్తుంది సునీల. మొత్తానికి ఆమె మనస్తత్వం, అక్కడి వాతావరణం అర్థమౌతున్నది ప్రమోద్‌కు. ఆమెకు లైంగిక స్వేచ్ఛాజీవనం అలవాటని కూడా తెలిసింది. క్రాఫ్ట్ టీచర్ కామోజీ మరో టీచర్ శేషాచలం కూడా ఆవిడ మనస్తత్వాన్ని వివిధ రకాలుగా వర్ణించారు. శుభ్రంగా వాడుకోవచ్చు గురూ! అని సలహా ఇచ్చారు. ఏమిటా ఈ వింత అని ప్రమోద్ ఆశ్చర్యపోయాడు. ఆఫ్‌కోర్స్, ఈ రోజుల్లో మందు, విందు, పసందు అనేవి అభినవ నాగరికతా పద్మవ్యూహంలో కొన్ని భాగాలు. అయితే ఆరంగాలకు ప్రమోద్ పూర్తిగా దూరుడని చెప్పవచ్చు. అటువంటి వాతావరణంలో తన అలవాట్లు మార్చుకోకుండా గడుపుతున్నాడు ప్రమోద్.

రెండు నెలలు గడిచాయి. ప్రశాంతంగా ఉండే ప్రమోద్ డ్యూటీ మైండెడ్‌నెస్. ఖాళీ పిరియడ్లు కూడా ఏదో క్లాసులో తోచిన పాఠం చెప్పడం మిగతా స్టాఫ్‌కి కావలసిన బిల్స్, ఎరియార్స్, క్షణాల్లో వేసివ్వడం, ఇటు స్టాఫ్‌కీ, గ్రామీణుల క్కూడా ఆకర్షకాలవడమే గాకుండా సమస్యలే లేనట్లు ధీరత్వంగా వ్యవహరించే ప్రమోద్ అంటే సునీలకు ప్రత్యేక ఇష్టమేర్పడింది. అయినా సమస్యల కతీతమైన ఆర్థిక స్థితి ప్రమోద్‌కి లేదు. అందుకే ఆనెల్లో అవసరమొచ్చింది. అందరిలో క్షేమంగా సంపదను స్టేటస్‌ను ప్రదర్శించుకునే సునీలనే అడుగుదామనుకున్నాడు.

ఆ సాయంత్రం మేడమ్ "చిన్న సహాయం చేస్తారా! ప్రమోద్ ఏమిటో చెప్పండి! స్విచ్‌వేస్తే బల్బు వెలిగినంత వేగంగా సునీల.

ఈనెల్లో మానాన్నగార్కి కొంత డబ్బు పంపాల. ఒక వెయ్యి రూపాయలు అప్పుగా ఇవ్వండి. డి.ఎ. ఎరియర్స్ రాగానే యిచ్చేస్తాను.

ఆలికసీ ఫీలయ్యే ప్రమోద్ కంఠస్వరం కూడా చిన్నబోయింది అప్పు అడిగినందుకు.

దీనికేనా అంత చిన్నబుచ్చుకున్నారు ముఖం. మనం అంతా ఒకచోట ఉండేవాళ్లం మాస్టారూ ఆమాత్రం సహకరించుకోలేమా! తప్పకుండా తీసికోండి!

ప్రమోద్ గుండెమీద బరువు తీసినట్లయింది. కృతజ్ఞతాభావంగా చూశాడామెను.

◐ ◐ ◐

ఆరోజు సునీలా, ప్రమోద్ బిల్స్ చేస్తుండగా కాఫీ, టిఫిన్‌లు తెప్పించింది సునీల. మొదట్లో మొహమాటపడ్డా ఇప్పుడభ్యంతరాలు చెప్పకుండా అంగీకరించడం అలవాటయింది ప్రమోద్‌కు. ఆమె చెప్పినా వినదు. ఒక్కోసారి స్టాఫ్ అందరికీ తెప్పించి డబ్బు నీరులా ఖర్చుచేస్తుంది.

కాల్‌క్యులేషన్స్ వేసి వెలవారీ అంకెలు చెప్తుంటే అంకెలు కాగితం పైకి ఎక్కిస్తోంది సునీల.

రోజుకో మాచింగ్ డ్రస్, సౌందర్యం, సోయగం, కలుపుగోలుతనంగా ఉంటూ ఛార్మ్‌గా ఉండే తనను ఎవ్వరో తప్ప నిశితంగా చూడను కూడా చూడని ప్రమోద్‌ను కవ్వించాలని సునీలకుంటుంది. సినిమాలు, నవలలు మనోహర ప్రదేశాలు, స్త్రీ పురుషుల జీవితాలు ఎన్ని చెబుతున్నా అన్యాపదేశంగా వింటాడేగానీ తన పనిమీద లగ్నం చేసిన మనస్సును మళ్లించి మాటాడడు.

బిల్స్ పూర్తి అయినాయి. ఇంకో సావుగంటకన్నా క్లాసులు లేవు. బిల్స్ అన్నీ మడిచి ప్రమోద్ చేతిలో పెడుతూ, అతని చేతిని తన చేతిలోకి తీసుకుని కోమలకర్కశంగా స్పృశిస్తూ తమకంగా చూస్తూ భావాన్ని కళ్లతోనే చెప్పి 'ప్లీజ్' అంది సునీల.

అనుకోని ఈ హఠాత్పరిణామాన్ని ఊహించని ప్రమోద్ ఒక్కక్షణం ఒళ్లంతా జలదరింపుతో ఉక్కిరిబిక్కిరయ్యాడు. చేతిని మృదువుగా విడిపిస్తూ 'ఎక్స్‌ట్రీమ్‌లీ సారీ మేడమ్' నేనీరంగంలో వెనుకబడిన జాతికి చెందినవాడిని నన్నొదిలేయండి. గబగబా వెళ్లిపోయాడాఫీసు రూంలోనుండి.

అలాగే కూర్చుంది సునీల హాల్‌బెల్ మ్రోగే వరకు స్తబ్ధురాలై!

◐ ◐ ◐

ప్రమోద్ ఏదో అనీజీ ఫీలవుతున్నారు. భార్య కాఫీ ఇచ్చినా, పిల్లలు దగ్గిరకు వచ్చినా ఆలోచనలిక్కడ లేవు. ఆబ్సెంట్ మైండెడ్‌గా ప్రవర్తిస్తున్నాడు అతని జీవితానికదో చిత్రవిచిత్రమైన సంఘటన. అసలింత వరకు ఒక స్త్రీ తనెప్పుడూ ఇంత క్లోజ్‌గా మెదలలేదు భార్య తప్ప. ఇలాంటి పరిచయాలు లేవు. తను పెరిగిన వాతావరణం వేరు. దరిద్రదేవత విశ్వస్వరూపాన్ని చూస్తూ కష్టాలు, సమస్యల విషవలయాలను దాటుకుంటూ ఎలాగో చదువు సాగించిన తనను కాలేజీరోజుల్లోనే ఆకర్షించిన వారు లేరు. తనెప్పుడూ పిచ్చిపనులు చేయలేదు. జీవితంలో ఇప్పటివరకు మొదటి, చివరి స్త్రీ తన భార్యే.

– అయినా తనంత మోటుగా ప్రవర్తించి ఉండవలసింది కాదేమో! ఇంకా మృదువుగా చెప్తే ఉండవచ్చు. ఆ రాత్రంతా మంచినీ, పిచ్చినీ ఆలోచనల్తో నిద్ర కరువయ్యింది ప్రమోద్‌కు.

◐ ◐ ◐

మరునాడు స్కూల్లో కూడా సరిగ్గా మనలేక పోతున్నాడు ప్రమోద్. ఆరోజు పేడే. సునీల ఇన్‌ఛార్జి. ఈ రెండు రిజిస్టర్లలో పేర్లు వ్రాయండి మాస్టారూ! అంటూ తన మామూలు ధోరణిలో చేతికందించింది. ఏమీ ఏమీ జరగనట్లే.

అదే కలుపుగోలుతనం. అదే మందహాసం. అదే సాభిప్రాయ దృక్కోణం. ఆహా! అసాధారణ మగువ అనుకుంటూ క్లాసులోకి నడిచాడు ప్రమోద్.

పరిస్థితులు, పరిసరాల ప్రభావం యాభైశాతం పైగా మనిషి మీదుంటుంది. అంటాడు మనస్తత్వశాస్త్రవేత్త ఫ్రాయిడ్. కాలం తెచ్చిన మార్పుతో ప్రమోద్ యిప్పుడు సునీలతో మాటాడడానికి లీజర్ ఎప్పుడు దొరుకుతుందా! అనే స్థితికి వచ్చారు. జోకులకు రీజోక్స్ ఇవ్వడం. ఫ్రాంక్ చేసే మాటలకు దీనా సరైన జవాబులీయగలుగుతున్నాడు.

◐ ◐ ◐

మళ్లీ వెలజీతాలతోపాటు రావలసిన బకాయిలొచ్చాయి. తన జీతం చేతికి తీసికోగానే సునీలను ప్రక్కకు పిలిచి ఇవ్వవలసిన వెయ్యిరూపాయలు ఇచ్చేస్తూ 'థాంక్స్ మేడమ్' చాలా థాంక్స్. సమయానికి మీరు చేసిన సాయం ఎప్పుడూ మరిచిపోను అన్నాడు కృతజ్ఞతగా చూస్తూ.

నాకేం తొందరలేదు మాస్టారూ! ఈ వెయ్యిరూపాయలు వచ్చి నా ఒళ్లో బడి ఒరిగించేదేమీలేదు. అవసరమైతే ఉంచుకోండి సైనెల్లో యిద్దురుగాని. సాధారణంగానే అంది.

వద్దులెండి. కావాలంటే నేను అడుగుతాను. అప్పంటే నాకసలు నిద్రపట్టదు. తీసికోండి అంటూ చేతిలో పెట్టాడు.

మరి వడ్డీ! కళ్లలోకి సూటిగా చూస్తూ చూపుల బాణాలు విసురుతూ అంది.

ప్రమోద్‌కి డబ్బు వడ్డీకి తెచ్చే అలవాటు లేకపోలేదు.

ఓ అలాగే ఎంత, రెండ్రూపాయల వడ్డీకి నేను తెస్తూనే ఉంటాను అంటూ చిన్న కాగితాలు లెక్కపెట్టబోతున్నాడు ప్రమోద్.

ఒక జాలి, ఆశ, ప్రమోద్ చేష్టలకు ఆనంద తమకం అనుభవిస్తూ వడ్డీ యిస్తారా! అయితే... అయితే... ఒక అనుభవ రూపంలో కావాలి మెల్లిగా చెవిలో చెప్పింది సునీల.

ఇప్పుడు ప్రమోద్‌కు ఆమెతో సరదాగా మాట్లాడడం అలవాటయ్యింది కనుక ఈ మాటకు అంతగా ఆశ్చర్యపడలేదు కానీ యింత నిర్లజ్జగా ఎలా అడిగిందిపో అని అనుకోలేక పోయినాడు.

కళ్లలోనే ప్రాణమౌంది ప్రమోద్‌ను సునీల. ఏం చెబుతాడా అని ఎదురుచూస్తూ

నేనాలోచించి చెబుతాను మేడమ్. ముందే చెప్పాముగా. నాకిలాంటి అలవాట్లు లేవని. డోలాయమాన హృదయంతో అన్నారు.

అతని కళ్లల్లో భయం, హృదయంలో కలవరం

ఓయస్! తప్పకుండా ఎన్నాళ్లాలోచించుకుంటారో మీయిష్టం! సింపుల్‌గా నవ్వేసింది సునీల.

◐ ◐ ◐

ప్రమోద్‌లో ఓ అంతరం గమథనం. తనకెప్పుడూ ఇలాంటి అనుభవాలు లేవు. తనచుట్టూ కదులుతున్న సమాజంలో ఇట్లాంటివి మామూలే. ఒక పురుషుడు ఇద్దరు స్త్రీలతో ఉండడం. కొందరు పెద్దిల్లూ, చిన్నిల్లూ నడుపుకుంటూ సగర్వంగా చెప్పుకోవడం వింటూనే ఉంటాడు. మరో స్త్రీతో సంబంధం తన కుటుంబంలో ఎవరికీ అలవాటు లేదు గదా! అంతరంగా చెబుతోంది.

కాని ఇంద్రియాల ప్రభావం మనస్సుని చిత్తుచేసి

(తరువాయి 29 వ పేజీలో)



# అమ్మ

ఎల్.ఆర్.స్వామి

న్యూ జెర్సీ కథల పోటీలో ఎంపికై రు. 1000 బహుమతి గెల్చుకున్న కథ

నాకు చాలా ఆనందంగా వుంది. గబగబా నడిచాను. రూముకు వెళ్ళాలి. రవిని కలవాలి రవి నా స్నేహితుడు.

ఎదురుగా పున్నమి నాటి సముద్రము ఆనందంతో ఉప్పొంగి పోతోంది. నిన్నటివరకు ఎక్కడో ఒదిగి, దాగి వున్న నా కోరికల లాంటి చిన్న అలలు, కెరటాలుగా మారి తీరాన్ని తాకుతున్నాయి.

బీచ్ రోడ్ వైపు తిరుగుతూ, జేబు తడిమి చూసాను.

వుంది! డబ్బు భద్రంగానే వుంది! ఒకటో, రెండో కాదు రెండు వేల రూపాయిలు!

హాయిగా ఊపిరి పీల్చాను.

రవిని కలవాలి. రవికి యిచ్చిన మాట నిలబెట్టుకోవాలి.

ఆరు నెలల క్రితం మాట అది.

నగరమంటే నియోన్ దీపాల వెలుగులో నిగనిగలాడే విశాలమైన రోడ్ల వెనుక వీధి దీపాలకి కూడా నోచుకోని యిరుకు సందులు వుంటాయని తెలియక, నగరానికి వచ్చి కొట్టుమిట్టాడుతున్న రోజులవి.

"మా వూరు, వెళ్ళిపోవాలని అనుకుంటున్నానురా" నేను రవితో అన్నాను. బీచ్‌లోని గులకరాళ్ళు ఏరి సముద్రంలోకి విసురుతూ కూర్చున్న రవి నన్ను ప్రశ్నార్థకంగా చూసాడు.

"నాలుగు నెలలు అయిపోయాయిగా ఈవూరు వచ్చి "నేను మళ్ళీ అన్నాను" ఏదారీ కనబడడం లేదు"

ఓ నక్షత్రం కూడా కనబడని నల్లని ఆకాశము నా ఎదుట విస్తరించి వుంది.

"అప్పుడే నిరుత్సాహపడితే ఎలాగరా? నేనున్నాను కదా?" రవి అన్నాడు.

నిజమే! రవియే నాకు ఆధారము. నగరములోనే పుట్టి, పెరిగిన రవికి. తలదాచుకోటానికి ఒక చిన్నగది వుంది. అందులోనే ఓ మూల నాకిచ్చాడు.

"నువ్వున్నావు గనుకే యిన్నాళ్ళూ గడప గలిగేనురా కానీ...." నాకు మాటలు రాలేదు. ఘనీభవించిన నా వైరాగ్యము లాంటి సముద్రాన్ని

చూస్తూ వుండి పోయాము.

"అధైర్య పడకురా" రవి అన్నాడు. "డ్రైవింగ్ నేర్చుకుంటున్నావ్ కదా? ఏదో ఒక పని దొరుకుతుందిలే"

నడి సముద్రంలోని నావకు వూరు దగ్గర వుందని సూచించే "లైట్ హౌస్" లో నుంచి వచ్చిన వెలుగు నా మొహమ్మీద పడింది. ఆ వెలుతురుకు తట్టుకోలేక వెనక్కు తిరిగాము. దగ్గరలోనే నిలబడి వున్నాడు. ఒక కుర్రవాడు మామిడికాయ ముక్కలు అమ్ముతూ అంతవరకు అడుగులో వుంచిన ఆకలి తల ఎత్తింది. వాడిని రమ్మని సైగ చేశాము. మామిడి కాయ ముక్కలు అందుకొని డబ్బులు యిస్తుంటే అడ్డుపడ్డాడు రవి.

"నువ్వు డబ్బు లివ్వటమేమిటి నేనుండగా" అతను డబ్బులిస్తూ అన్నాడు.

"నా దగ్గర వుంది"

"లేదని నేనన్నానా?"

"బీచ్‌కి వచ్చినప్పుడల్లా ఏదో ఒకటి కొని పెడుతున్నావ్" నేను అన్నాను "ఎప్పుడూ నా దగ్గర ఏమీ తీసుకోవు"

"తీసుకుంటానురా. కానీ యిప్పుడు కాదు. నీకు ఉద్యోగం వచ్చి, జీతం అందిన రోజు మామిడి కాయ ముక్కలేమి ఖర్మ ఐస్‌క్రీం, డిన్నర్ కూడా తీసుకుంటాను"

అప్పుడు రవికి డిన్నర్ యిప్పించాలి.

జేబు మరోసారి తడిమి చూసుకున్నాను. డబ్బు వుంది. ఓ రెండు వందల దాకా ఖర్చు అవుతుంది. మిగతా డబ్బు అమ్మకి పంపాలి.

అమ్మ గుర్తుకు రాగానే వరదలా కొట్టుకు వచ్చిన కన్నీళ్ళకు రోడ్డు కనబడలేదు.

పాపం ఎలా వుందో, ఏమో!

పారిపోయిన కొడుకు గురించి ఎన్నిరాత్రులు ఏడ్చి వుంటుందో! చల్లగాలి తగిలితే వర్షించడానికి సిద్ధముగా వుండే ఆషాఢ మేఘంలా వుంటుంది మా అమ్మ. ఆవిడ నవ్వడం నేనెన్నడూ, చూడలేదు. ఆ ఇంట్లోనూ, ఈ ఇంట్లోనూ పని చేసి సాయంత్రానికి ఇల్లు చేరుకునేది. అప్పుడప్పుడు నన్ను తన అక్కున చేర్చుకొని ఆప్యాయంగా తల నిమురుతూ ఏడ్చేది.

"ఎందుకమ్మా అలా ఏడుస్తున్నావ్?"

"బాధ కాదురా బెంగ తండ్రి లేని నిన్ను పైకి తీసుకురాగలనా అనే బెంగ"

చిన్నప్పుడు అమ్మ బెంగ నా కర్థమయ్యేది కాదు. ఊరంతా మా అమ్మ గురించి గొప్పగా మాట్లాడుతూవుంటే పొంగి పోయే వాడిని.

"నీకేమిటమ్మా నీ వెనుక అన్నపూర్ణ వుంది కదా?" ఒక ఆమె అన్నది.

"నా వెనుకేమిటో, ఎవరు ఇబ్బందుల్లో వుంటే వారి వెనుక వుంటారావిడ"

"నిజమే వదినా మొన్న మా అత్తగారూ పోయినప్పుడు

ఎంత చాకిరీ చేసిందని అనుకున్నావు. ఏదో యిచ్చామనుకో ఆవిడ చేసిన చాకిరీకి అదో లెక్కా?

సంవత్సరాలు గడిచిన కొద్దీ తెలుసుకున్నాను బ్రతుకుఈడ్చటానికి అమ్మపడే శ్రమ గురించి. ఏదో ఒక పని చెయ్యాలని, అమ్మ శ్రమ తగ్గించాలని, నిశ్చయించుకున్నాను.

నగరంలోని నియోన్ దీపాలు నన్ను ఆకర్షించాయి. అమ్మకు ఒక్కమాట కూడా చెప్పకుండా పారిపోయి వచ్చాను. నగరం నడిరోడ్డుమీద పడ్డాను. ఎవరో భుజం మీద చెయ్యివేసినట్టుతోచింది. వెనక్కి తిరిగి చూశాను. ఎదురుగా ఉన్నాడు రవి.

'మా అమ్మకు ఏక్సిడెంట్ అయిందిరా' రవి అన్నాడు. మధ్యాహ్నం పూరి నుంచి తిరిగి వస్తూ...

నాకుమాటలు రాలేదు.

'నీ గురించే వెతుకుతున్నానురా' 'ఎదురుగా వున్న ప్రభుత్వ ఆస్పత్రివైపు నడుస్తూ అన్నాడు రవి. 'పద'

'ఎలా వుందిరా యిప్పుడు 'నేను తేరుకొని అడిగేను. 'పెద్ద ప్రమాదమేమీ కాదనుకో' వార్డులోకి అడుగు పెడుతూ రవి అన్నాడు. 'ఓ చిన్న ఆపరేషన్ చెయ్యాలట.

'ఆపరేషనా...' ఎదురుగా డాక్టర్ రావటం చూసి ఆగిపోయాను.

'డబ్బు తెచ్చావా?' మా-దగ్గరకు వచ్చిన డాక్టర్ అడిగేరు. 'ప్రయత్నిస్తున్నాను సార్'.

'బాగుంది. చాలా బాగుంది యింకా ప్రయత్నిస్తున్నావా!' డాక్టర్ హేళనగా నవ్వుతూ అన్నాడు.

'ఆలస్యమైతే నువ్వుతెచ్చే డబ్బు ఆపరేషన్‌కి కాదు. ఆమెను వల్లకాటికి చేర్చటానికి పనికొస్తుంది.

'ఏమిటి సార్ ఆ మాటలు?' నేను కోపంగా అడిగేను. 'లేకపోతే ఏమిటయ్యా ఆవిడ చావుబతుకుల మధ్య కొట్టుకుంటోంది. వెంటనే ఆపరేషన్ చెయ్యాలి. ఆపరేషన్ చెయ్యాలంటే డబ్బు కావాలి. అయినా నాకు తెలీక అడుగుతున్నాను. మీకు మనిషి ముఖ్యమా? డబ్బు ముఖ్యమా?'

ఆ ప్రశ్న మేము డాక్టర్ అడగవలసినదేమోనని అనిపించింది నాకు. కానీ నోరుమెదపలేదు. ఎందుకంటే అతను నాకు డాక్టర్ లా కనపడలేదు. తనచేతికి చిక్కుకుపోయిన ఎరని చూసి మురిసిపోయే పెద్దపిల్లిలా వున్నాడు అతను.

నిమిషాలు గడిచిపోయాయి. నా ఆలోచనలు రవీ, వాళ్ళ అమ్మచుట్టూ తిరిగాయి. ఆవిడ ఎలా వుంటారో! నేను ఆవిడని చూడలేదు గానీ అమ్మ గదా? బహుశః మా అమ్మలాగే వుంటారేమోనని అనుకున్నాను.

మళ్ళీ మా అమ్మనా మనస్సులో కదిలింది.

'రవీ డబ్బు తీసుకోరా' జేబులోనించి జీతం తీసి రవికి ఇస్తూ అన్నాను. 'ఈ డబ్బు ఆ డాక్టర్ కిచ్చి ఆపరేషన్ చెయ్యమను'. 'ఇంత డబ్బు.... నీ దగ్గర'

'ఈరోజే జీతం అందిందిరా'

'వద్దురా నీ నెలరోజుల శ్రమ ఫలితం అది. ఇంకోమార్గం చూస్తాను'.

'నా మాట విను,డబ్బు తీసుకో, అమ్మని బ్రతికించుకో'

'నేను తీర్చలేనేమోరా'

'ఫరవాలేదు ఈ డబ్బు నీకు కాదు అమ్మకు. అమ్మ బ్రతకాలి. మానవతకు, ఆప్యాయతకు ప్రతిరూపమైన అమ్మ బ్రతకాలి' నేను ఆవేశంతో అన్నాను. 'నా శ్రమ ఫలితం మానవతని రక్షిస్తుందంటే అంతకుమించి నాకేం కావాలి' రవికి డబ్బు యిచ్చి బయటకు నడుస్తూ వుంటే పున్నమి వెన్నెల నాకు స్వాగతం పలికింది. అది వెన్నెల కాదని, మానవత్వం బ్రతికినందుకు పుడమితల్లి పెదవిలో విరిసిన చిరునవ్వని తోచింది నాకు.

## లోయ–శిఖరం (ముగింపు –27 వ పేజీ తరువాయి)

బుద్ధిని వంచించి ముందుకు పొమ్మంటోంది. మనస్సుని విచలితం చేస్తున్న సంఘటనలు ఆలోచించి, ఆలోచించి మనస్సనే త్రాసును అటూ ఇటూ ఊపి తప్పులో ఒప్పు చేయడానికి నిశ్చయించారు ప్రమోద్!

ఆ రాత్రి పొద్దు పోయిన తరువాత వ్రాసిన సారాంశం:

సునీలగారూ! ఏ అలవాట్లూ లేని నన్ను కవ్వించారు – నవ్వించారు. మీరంటే నాకు వల్లమాలిన అభిమానం జాలీ ఏర్పడ్డాయి. మిమ్మల్ని గురించి చాలామంది చాలా విధాలుగా చెప్పారు. అయినా నేను వాటికి ప్రాధాన్యం ఇవ్వను. పిచ్చిపిచ్చి అనుభవాలతో ఎంగిలిపడి చెడుపేరు తెచ్చుకొనేకన్నా శాశ్వతంగా మనం ఉండిపోవడానికి మీకభ్యంతరమేమిటి? ఎన్ని అవాంతరాలొచ్చినా మీతో నేనుండిపోతాను. నాలుగు రోజులు లోకం మనల్ని గురించి వాగినా, ఒక నియమంగా ఉండిపోతే నోరు మూసికుంటుంది. ఆలోచించి చెప్పండి.

'ప్రమోద్'

ఏం రాశాడా అని ఎదురుచూసిన సునీల ఇంటి కివెళ్ళి ఉత్తరం తీసింది. చదవడమే తరువాయి కళ్ళవెంబడి నీళ్ళు జలజలా రాలి ఉత్తరం తడిసి పోయింది. ప్రమోద్ ఎంత మంచివాడివి ప్రమోద్. వాటంగా వస్తే అనుభవించి వదిలేద్దామనుకునే వాళ్ళు తప్ప జీవితాంతం తోడుగా ఉంటానని ఒకళ్ళు కూడా అనలేదు కదా! చివరకు నా భర్త కూడా ఆస్తి నగలు అమ్మితే లేదని డబ్బు కోసం ఇంకో మనిషిని చేసికున్నాడు.

కానీ నేను... నీకు తగను ప్రమోద్. అనుకుంటూ తెప్పరిల్లిన హృదయంతో ఆ రాత్రంతా ఆలోచించి ఆప్యాయంగా రాసిన ఉత్తరం.

మైడియర్ ప్రమోద్! ఐ నెవర్ ఫర్‌గెట్ యూ ప్రమోద్, ఐ నెవర్ ఫర్‌గెట్ యూ, నీ నిజాయితీ నన్ను ముగ్ధురాల్ని చేసింది. నీమీద అభిమానం సముద్రమంత పెరిగింది. కానీ నీలాంటి మంచి వాళ్లకు మంచివాణ్ణి చెడగొట్టి జీవితాంతం నీతో ఉండి. నీ వాళ్ళ జీవితంలోకి ప్రవేశించి ద్రోహం చెయ్యలేను ప్రమోద్. ఇంద్రియాలు సృష్టించే ప్రళయమారుత ప్రభంజనాన్ని తట్టుకోలేక పొరబాట్లు చేసినా నాకు మనసుంది ప్రమోద్. నన్ను గురించి తెలిసినా మరచి మనిషిగా నీ అభిమానం పొందిన నా జీవితం ధన్యం. పైకి నవ్వినా లోకానికి నా జీవితశోకం తెలీదు. నా అంతర్మథనాన్ని అర్థం చేసికోక నన్నొక పాపాలపుట్టగా చెప్తారు నీవే నాతో జీవితాంతం గడిపే అయోగ్యత నీకొద్దు. ఒక పిచ్చి అనుభవం కోసంఎదురు చూసిన నాకు కోట్ల విలువచేసే మరువలేని మధురానుభూతిని ప్రసాదించావు. అది చాలీ జీవితానికి. ఎప్పుడూ మరువలేని అనుభూతిని ఇచ్చిన నిన్ను మరువలేని.

'సునీల'

జవాబు చూసిన ప్రమోద్ శరీరమంతా ప్రకంపనాలతో చెమటపోసింది. తనో అగాథం లాంటి లోయలోకి కూరుకుపోతున్నట్లు సునీల ఏదో ఒక మహోన్నత శిఖరాన్నధిరోహించి పైకి పోతున్నట్లు భావిస్తుంటే తెలీకుండానే కళ్ళు చెమ్మగిల్లి, నీళ్లు సుళ్లు తిరిగాయి ప్రమోద్‌కు.

# సాహితీ పిపాసి తిరుమల రామచంద్ర



-నిఖిలేశ్వర్

లిపి పుట్టుపూర్వోత్తరాల లోంచి నుడి నానుడి విప్పి 'హరప్పా నుంచి హంపీ'దాకా యాత్ర సాగించి హైదరాబాద్‌లో తుది శ్వాస విడిచిన ఆ మహామనీషి వయసు 84 సం.లు. ఈ రోజుల్లో అరవై దాటితే ఇక అపనమ్మకమే ఈ ప్రాణం అనుకునే దశలో, ఆ సాహితీ సహృదయుడు ఎనిమిది దశకాలు దాటాడు. ఆ వ్యవధిలోనే ఎన్నో శతాబ్దాలు రంగరించి అక్షరాల మజిలీలు చేరుకుని వాఙ్మయాన్ని సుసంపన్నం చేశాడు.

మహామనిషి తిరుమల రామచంద్ర గారితో నా తొలి పరిచయం 1964 చివర మద్రాసులో! నేను తాంబరం లోని ఎయిర్‌ఫోర్స్ స్టేషన్‌లో స్వల్పకాలమే క్లర్క్‌గా ఉద్యోగం చేసిన కాలంలో తిరుమలవారి ఇల్లు వెతుక్కుంటూ వెళ్ళాను. ఆయన అప్పుడు 'ఆంధ్రప్రభ' సచిత్ర వారపత్రికలో సహాయ సంపాదకునిగా పనిచేస్తున్నాడు.

అప్పటికే వారి ఎంపికలోనే కె. యాదవరెడ్డి పేరుతో నా కవితలు ప్రభ వారపత్రికలో వెలువడ్డాయి. పెద్దగా పేరులేని ఒక యువ కవిగా వెళ్ళి నన్ను పరిచయం చేసుకోగానే ఆయన ఆప్యాయంగా ఇంటికి రమ్మని ఆహ్వానించారు.

ఆనాటి మద్రాస్ (ఈనాటి చెన్నై) నగరంలో ఒక మూల వున్న తిరుమలవారి నివాసానికి ఒక సోమవారం చాలా ఆలస్యంగానే చేరుకున్నాను. వారి పిల్లల కోసం కాసిన్ని చాక్‌లెట్లు కొనుక్కెళితే వాటికోసం కాసింత అల్లరి చేసిన పిల్లలను నాముందే కోప్పడినట్టు బాగా జ్ఞాపకం.

ఆరోజు నన్ను వారింట్లో భోజనం చేసేవరకు తిరిగి రానివ్వలేదు. ఆ ఆప్యాయత అప్పటి నా ప్రవాస జీవితం లోని ఒంటరితనానికి ఒక ఒయాసిస్సు!

ఆ తర్వాత హైదరాబాద్‌లో ఎప్పుడు కలిసినా జ్ఞాపకం చేస్తూ అనేవారు- "మద్రాస్‌లో వున్న రోజుల్లో నువ్వు అంత దూరం రాత్రిపూట మా ఇంటికి వచ్చేవాడివి- జాగ్రత్తగా ఆ ఎలక్ట్రిక్ ట్రెయిన్ ఎక్కి పల్లావరం తిరిగి ఎలా వెడతావో అనిపించేది!"

ప్రాచీన వాఙ్మయం లోతుపాతులు తెలిసిన ఆ మహా పండితుడికి 'దిగంబర కవుల'న్నా అంత అభిమానం వుండేది. తరచుగా నారాయణగూడా చౌరస్తా నుంచి గబగబా నడుస్తూ వెళ్లే తిరుమలవారిని కలిసినప్పుడల్లా నన్ను ఎంతో ఆప్యాయంగా పలకరించి ఆధునిక సాహిత్య పరిణామాల గురించి ముచ్చటించేవారు. వారి వయసుతో పాటు నిత్య పరిశోధకుడి జిజ్ఞాస, నిరంతర సాహితీ పిపాస కూడా వృద్ధి చెందింది.

ఆయన కేవలం పండితుడు, భాషా శాస్త్రవేత్త మాత్రమే కాదు, జర్నలిస్టుగా అనేక దశలు చూసేముందు దేశమంతా తిరిగి జాతీయోద్యమంలో పాల్గొని, జైలుకెళ్ళి అనేక రకాల అనుభవాలు పండించుకున్న ఒక సాహసిగా ఆయన జీవిత చరిత్ర 'హరప్పానుంచి హంపీ' దాకా అద్దం పడుతున్నది.

'ఆంధ్రపత్రిక' సచిత్రవార పత్రికలో తిరుమల రామచంద్రగారు ప్రతివారం హైదరాబాద్ నగరంలో జరిగే సాహిత్య సాంస్కృతిక తదితర కార్యక్రమాల గురించి తమదైన సరసమైన శైలిలో వ్యాఖ్యానాలు రాసేవారు.

1984లో నా కవితా సంపుటి 'ఈనాటికీ' ఆవిష్కరణ సభకు వచ్చి ప్రత్యేకించి ఒక మాటన్నారు- "శ్రామిక మహిళ మీ అమ్మగారికి ఈ సంపుటిని అంకితమిచ్చి చాలా మంచి పని చేశారు. మీ దిగంబర కవులంటే నాకు చాలా ఇష్టం. నిన్ను ప్రత్యేకించి ఇంటర్వ్యూ చేసి చాలా విషయాలు రాయాలనుకుంటున్నాను. అలాగే మీ మిత్రులు నగ్నముని, జ్వాలాముఖిని కూడా వరుసగా ఇంటర్వ్యూ చేస్తాను. మీ అడ్రస్‌లు ఇవ్వు- తీరిక చేసుకుని వస్తాను ఒకసారి!"

గత సంవత్సరం రవీంద్రభారతిలో ఒక సాహిత్య కార్యక్రమం ముగిసిన తరువాత తిరుమలవారితో మాట్లాడుతూ బయటికి రాగానే వర్షం ప్రారంభమైంది. "ఏదో జల్లు- కాస్త తడిసినా ఫరవాలేదు, నడవండి" అని పెద్దవారు ఆయనే అంటే, నేను తడిస్తే ఎంత అని వారిని నా స్కూటర్ వెనకాల కూచోబెట్టుకుని తడుస్తూనే బయలుదేరాము.

"జీవితాన్నిండా సాహిత్యాన్ని నింపుకున్న ఒక వర్షం ఆగిపోయింది".

నన్ను ఇంటర్వ్యూ చేసి దిగంబర కవుల నాటి పరిస్థితులు, ఇప్పటి పరిణామాల గురించి రాయాలనే కోరిక అలానే వుండిపోయిందని, అప్పుడు మరోసారి ఆయనే ప్రస్తావించారు.

వానలో తడుస్తున్నా లక్ష్యపెట్టకుండా, అతి ఉత్సాహంగా సాహిత్యం గురించి మాట్లాడుతూనే వున్నారు.

ఆ వర్షంలోనే తిరుమలవారిని న్యూ బాకారంలోని బ్యాంక్ ఆఫ్ బరోడా కాలనీలో వున్న ఇంటిదగ్గర దింపగానే, వర్షం కూడా ఆగిపోయింది. ఆయన మాత్రం అంత తడిసినా చిరాకుపడకుండా- "నిఖిలేశ్వర్, ఇప్పుడు మా ఇల్లు చూశావు కదా, మళ్లీ తప్పకుండా తీరిక చేసుకుని రావాలి. నిన్ను నేను ఇంటర్వ్యూ చేయాలి" అని అన్నారు.

అయితే ఆ ఇంటర్వ్యూ అవకాశమే చిక్కలేదు మా ఇద్దరికి. 80 సం.లు పైబడినా, ఆయనలోని ఆ ఉత్సాహం, నడక చూసి ఆయన 90 సం.ల దాకా హాయిగా జీవిస్తారని నమ్మేవాణ్ణి!

వైష్ణవ సాంప్రదాయంలో పుట్టి పెరిగి, వివిధ భాషలను (ముఖ్యంగా ప్రాకృతం లోని అమూల్యమైన రత్నాలను వెలికి తీసి) మథించిన తిరుమలవారిని చూసినప్పుడల్లా, ఒక నిగర్వి, ఉదార స్వభావుడు, ఎలాంటి చాదస్తాలు లేని మహా పండితుడు దర్శనమిచ్చేవాడు. సన్మానాలకు, బిరుదులకు ఏనాడూ దేబిరించని నిష్కామ యోగిగా జీవించారు.

హరప్పా నుంచి హంపీదాకా తన జీవిత యాత్ర లోంచి అనేక అపురూప విలక్షణమైన సంఘటనలను మన ముందు దృశ్యీకరించి హైదరాబాద్ జీవనయానం గురించి రాయకుండానే అసంపూర్ణంగా వదిలివెళ్ళిపోయారు.

నన్ను ఇంటర్వ్యూ చేస్తానన్న ఆ మహాపండితుడిలోని పత్రికా రచయిత తను ఇక మళ్ళీ కలుసుకోలేననే ఆవేదన మిగిలిపోయింది. మొన్న వారు అస్తమించిన వార్త వినగానే ఆ రాత్రి నేనూ, మిత్రులు కె.కె. రంగనాథాచార్యులు, తిరుమలవారి ఇల్లు వెతుక్కుంటూ వెళ్ళాము. ఆయన వున్న పోర్షన్ అంతా చీకటి- నిశ్శబ్దం. అప్పటికే అంత్యక్రియలు జరిగిపోయాయని తెలిసి చివరిసారిగా ఆ సహృదయ సాహితీ పిపాసిని దర్శించలేకపోయామనే నిట్టూర్పుతో విషాదాన్ని మిగుల్చుకుని వచ్చేశాము.

# నేటి

# సాహిత్య విమర్శ

— తిరుమల రామచంద్ర

జ్వలతి చలితేంధనోఽగ్నిః
విప్రకృతః పన్నగః ఫణాం కురుతే,
ప్రాయః స్వం మహిమానం
క్షోభాత్ ప్రతిపద్యతే హి జనః

కొరువులు కదిలిస్తే అగ్గి భగ్గుమంటుంది. పొడిస్తే పాము పడగ విప్పుతుంది. కలవరం పుట్టిస్తే మానవుడు స్వస్వభావాన్ని చిక్కబట్టుకుంటాడు—అన్నాడు కాళిదాసు; ప్రకరణాంతరంలో. ఈ సూక్తిని మనం సాహిత్యరంగానికి సమన్వయించుకుందాం ప్రస్తుతం.

ఆత్మ విమర్శలాగే ప్రతి విమర్శ అవసరం. సానబట్టితే కాని వాడిపుట్టదు కదా మరి? అందులోను వ్యష్టి సమష్టుల భూతభవిష్యద్వర్తమానాలతో పెనవేసుకొన్న సాహిత్యానికి విమర్శ పరామర్శలు మరీ అవసరాలు. మానవుడు ఏవేవో కలలు గంటాడు, ఊహిస్తాడు. వాటిని మొదట సాహిత్యంలో సాక్షాత్కరింప జేసుకుంటాడు; వాటి సాధ్యతాసాధ్యతల విచక్షణ లేకనే జీవితంలోను వాటిని సాధించడానికి పూనుకుంటాడు ; కొంత సాధిస్తాడు ; మరికొంత సాహిత్యంలో మిగుల్చుకుంటాడు. మరలా కలలూ,కలం, కార్యదీక్ష—ఈ శృంఖలిక నిరంతర. కనుక సాహిత్య రంగంలో విమర్శ విధాయకమన్నది చర్వితచర్వణం.

విమర్శమంటే గుణదోషాల సాకల్య సమీక్షే కాని, దుమ్మెత్తిపోయడం కాదు. అప్పుడే అది సద్విమర్శమౌతుంది. కాని మన విమర్శదృష్టి గతాన్ని చొచ్చుకుపోయినంత తీవ్రంగా వర్తమానంలో చొరదు. సమకాల విషయంలో ఏవో జంకు కొంకులూ, దాక్షిణ్య దూషిత బుద్ధులూ బయలుదేరుతాయి. అందుకోసమే "ఏగతి రచియించిరేని సమకాలము వారలు మెచ్చరే కదా!" అన్నారు చేమకూర వేంకటకవి.

కాని, నిజానికి సమకాలిక విమర్శం ఉద్ధృతంగా ఉండక తప్పదేమో! ప్రతి యుగానికీ కొన్ని స్థిరమైన సంప్రదాయాలు ఏర్పడి ఉంటాయి. ఏదైనా గ్రంథం వెలువడితే అది విమర్శకు యోగ్యమా, కాదా అన్న ప్రశ్న ఉదయిస్తుంది. కాదన్నప్పుడు ఉపేక్షితమై కాలగర్భంలో లీనమౌతుంది. యోగ్యమన్నప్పుడు ఆ రచన కొంత వ్యక్తిత్వం కలదై ఉండక తప్పదు. ఆ వ్యక్తిత్వం కళాత్మకంగా ఉంటుందనడం చెప్పనక్కరలేదు. అది సమకాలిక సంప్రదాయాలకు, అభిరుచులకూ అనుగుణంగా—సమ్మ సరిగా—ఉండడం కష్టం. కొంచెం ముందూ వెనుకలుగా ఉంటుంది. కనుక విమర్శకునికీ సంతృప్తి కలిగించకపోవచ్చు: అతని మనఃప్రవృత్తి భిన్నమైనప్పుడు సంతృప్తిని కలిగించనూవచ్చు. ఏ దృష్టితో చూచినా, పొగడ్త అయినా, తెగడ్తయినా తీవ్రంగా ఉండడం.... సహజం. విమర్శకుడు వెనుకచూపు కలిగిన సమకాలిక సంప్రదాయ వాది అయితే అభినివేశంతో ప్రశంసిస్తాడు. కొంత ముందుచూపు కలవాడైతే తీవ్రంగా అభిశంసిస్తాడు.

విదేశాల్లో సమకాలిక విమర్శ తీవ్రంగాను, నిష్పాక్షికంగాను, ఒకప్పుడు ప్రమాదకరం గానూ ఉంటుంది. మూడు నాలుగు దశాబ్దాల క్రితం సుప్రసిద్ధ మనస్తత్వ శాస్త్రజ్ఞులు ఫ్రాయిడ్, ఎల్లిస్‌లకు జరిగిన ఉత్తర ప్రత్యుత్తరాలు పరికిస్తే చాలు సమకాలిక విమర్శ ఎంత తీవ్రమో తెలుస్తుంది. కీట్స్,'బ్లాక్ ఉడ్స్' పత్రికలో తన రచనలపై వెలువడిన విమర్శలకు గుండె పగిలి అకాల కాలధర్మం చెందాడంటారు. వర్డ్స్‌వర్త్ మహాకవి ఎంతో తీవ్ర విమర్శకు తట్టుకోవలసి వచ్చింది.

విదేశాల వరకు ఎందుకు? మనదేశంలోని ప్రాచీన విమర్శ సంప్రదాయం ఎంత తీవ్రమైంది! దానికి నిలువ దొక్కుకోగల రచనే నిలుస్తుంది కొంతకాలమూ, కలకాలమునూ. సమకాలపు అభిరుచులకు సరిపడేవాటి విషయంలో స్థాలీపులాకన్యాయం పర్యాప్తమౌతుంది కాని, కొంచెం ముందూ వెనుకగా ఉన్న రచన విషయంలో సముద్ర మథనం తప్పనిసరి.

మన విమర్శన పద్ధతికి నికషం వ్యాఖ్యానపద్ధతి. మహావ్యాఖ్యాత మల్లినాథ సూరి చప్పున మనకు జ్ఞాపకం వస్తాడు వ్యాఖ్యానం అనగానే.

"పదచ్ఛేదః పదార్థోక్తిః
విగ్రహో వాక్యయోజనా,
ఆక్షేపస్య సమాధానం
వ్యాఖ్యానం పంచలక్షణం"

అన్న నిర్వచనంలో సంగృహీతమైంది మన విమర్శమంతా. దీనిలో వ్యాఖ్యాత వివిధ శాస్త్రాది పాండిత్యం వ్యక్తమౌతుంది. మల్లినాథుని వ్యాఖ్యానం చూస్తూ ఉంటే మూలకారుడే మరల ఆ రూపంలో అవతరించి వ్యాఖ్యానిస్తున్నాడా?....అన్నట్లు ఉంటుంది ఒక్కొక్కప్పుడు.

అలంకారికుల విమర్శపద్ధతి మనకందరికీ తెలిసిందే. దాని పర్యవసానమే భామహాలంకారం మొదలు అలంకారమణిహారం దాక ఉన్న వివిధ చర్చా గ్రంథాలు.

రాజాస్థానాల సంగతి మరింత రంజకం. ఆ ఆస్థానాలలో దిగ్గజాల వంటివారు – కొన్ని పుష్కరాలపాటు శాస్త్రాలు అవలోడించిన వారు – ఉండేవారు. సాహిత్య గోష్ఠులకు, శాస్త్రవాక్యార్థాలకు అధ్యక్షత వహించే రాజుకో, అభిమానికో అన్ని విషయాలూ ఎంతో కొంత తెలిసి, గుణదోష వివేకం ఉండేది. ప్రతిదాన్నీ 'స్తనశల్య' పరీక్ష చేసేవారు పండితులు. ఒక శ్లోకం చదివితే దాని అన్వయాకాంక్షలు మొదలు, అంతరార్థాల వరకూ చర్చ హోరాహోరీగా సాగేది. ఒకొకప్పుడు కొంటె సమాధానాలు, కుంటి ప్రశ్నలూ చెలరేగేవి.

రాయలవారి ఆస్థానంలో జరిగినట్లు చెప్పే కథలు కొన్ని మనం విన్నవే. రామరాజభూషణుడు వసుచరిత్రను ఆస్థానంలో చదివి వినిపించడానికి ఉపక్రమించి "శ్రీ భూపుత్రి వివాహవేళ" అని ప్రారంభించగా, రామలింగడు లేచి 'శ్రీభూ' అని పూత్కారంతో చదివి దీపం ఆర్పివేసి, ప్రారంభంలో అనిష్ట సూచకాక్షరాలు పడ్డాయని ఆక్షేపించాడట. అలాగే పెద్దన "ఇంతలు కన్నులుండ తెరు వెవ్వరి వేడెదు భూసురేంద్ర" అని చదివినప్పుడు "ఇంతలు అంటే ఎంతలు?" అని ఆక్షేపించి చిటికపట్టి, చూపుడు వ్రేలిని కొంచెం ముందుకు పోనిచ్చి "ఇంతలా?" అని ప్రశ్నించాడట. పెద్దన చేరెడు పట్టి చూపుతూ "ఇంతలు" అన్నాడట. ఇలా వివిధవిధాలుగా సాగేవి విమర్శలు.

ఇక పండిత పరిషత్తుల సంగతి వేరుగా వివరించ నక్కరలేదు. వాక్యార్థ ధోరణి అతి తీవ్రంగా, యుద్ధోన్మాదంగా, సంహారకాండగా ఉండేది. కాని, అదంతా వాదంపరకే. వైయక్తికంగా రాగద్వేషాలు లేవు. రచన, శాస్త్రవిషయం క్షుణ్ణంగా చర్చితమై విగ్గుదేరాలన్నదే పరిషత్తు పరమార్థం. వాదతీవ్రతలో వైయక్తిక దూషణ తిరస్కారాలుకూడా లేకపోలేదు క్వచిత్తుగా. పరస్పరం శపించుకోడం, న్యాయస్థానాలకు ఎక్కడం కూడా కద్దు. అయినా, అదంతా పాండిత్య ప్రకర్ష ప్రఖ్యాపనకే; వ్యక్తిగత సౌశీల్య దౌశ్శీల్యాల ప్రసక్తితో కాదు.

రచయిత తన రచనను చదివి వినిపించడం, ఎవరో ఒకరు ఆక్షేపించడం, మరొకరు సమాధానం చెప్పడం, దానిపై మరొకరింకోటి, దానిని ఇంకొకరు పూర్వపక్షం చేయడం, రచయిత అభిప్రాయంతెలుసుకోవడం, సిద్ధాంతీకరించడం—ఇలాటి ప్రాచీన సంప్రదాయాన్ని ఆంధ్ర సాహిత్య పరిషత్తువారు చాలాకాలం పాటించేవారు.

మన ప్రాచీన సాహిత్య పత్రిక "అముద్రిత గ్రంథ చింతామణి" సాగించిన సమకాలిక విమర్శలు కూడా నిష్పాక్షికంగాను, ధీరోత్తంగానూ ఉండేవే. "ఈ నరమాంస విక్రయమను కన్యాశుల్కము ముఖ్యముగ నింగ్లీషు వాసన తెలియని వారిలో నిపుడు జరుగుచున్నది. దాని నాపవలయునని గ్రంథకర్తగారి యుద్దేశము, అట్టివారికి స్పష్టముగ దెలియుటకై గ్రామ్యోక్తు లిందు జేర్పబడినందులకై మే మామోదించితిమి. ఇట్టి గ్రంథములకు సలక్షణమగు గ్రాంథికభాష నిరుపయోగము గాన "శశిరేఖ"యభిప్రాయముతో మే మేకీభవింపము గాని యింగ్లీషు పదములు విశేషముగ జేర్చినందులకై మాత్రము కొంచె మాలోచించుచున్నాము. గ్రంథకర్త యభిప్రాయానుసారముగ నీ కాలమునందలి తెలుగు సంభాషణలలో నింగ్లీషు పదములు జేరుచున్న వనుట నిజమే. అయిన నవి యందరకు వాడుకగా నుండు పైడ్డు కాలువ, మిటికేషన్...అనునట్టి సర్వసాధారణ పదములవలెగాక సింప్లిసిటీ, లవ్ సిగ్నల్స్, ఇన్సిన్సిరిటీ, కంపారిజన్, డ్రెడ్ ఫుల్లీ ఇన్ లవ్—లోనగు నపూర్వ పదము లింగిలీషు రానివారి కెట్లు బోధపడునో తెలియదు. సర్వసాధారణమగు సంభాషణ కానందున గ్రంథకర్తగారి యుద్దేశమునకు భంగము కలిగునదని సంశయించు చున్నారము. నాటకరంగమున నిట్టిమాట లుచ్చరించుటయు నందులకై లోకము నవ్వుటయు నొక ముఖ్యోద్దేశము కాదు గదా! అర్థముగానినా డిది బధిర శంఖారావమేగాని వేరుగాదు...ఇంగ్లీషు పదములలో వాడుకలో నుండువానిని ప్రయోగించినచో నా భాషా జ్ఞానము లేనివారికి దెలియునని మా వాదముగాని, వాని బొత్తుగా బ్రయోగింప గూడదని కాదు. ప్రాకృతమునకు ఛాయవ్రాసినట్లుగ నట్టి వాడుకలేని ఇంగ్లీషు మాటలకు నొక తెలుగర్థముగల ఛాయ సంపూర్ణముగా నున్నను గొంత మేలని తోచెడి. అది నాటక రంగమునకు నిష్ప్రయోజన మైనను జనులకు గ్రంథము జదువునపు డుపయోగపడునని నమ్ముచున్నాము ..." (1899 మార్చి సం-11, సంచి-3) అని ఆపత్రిక గురుజాడవారి కన్యాశుల్కాన్ని విమర్శించింది.

"నలచరిత్రమును దమ యిష్టానుసారముగ గొంత మార్చి, మరి కొంతజేర్చి యిందు వ్రాసియున్నారు. పీఠికలో వ్రాయబడిన విధముగా నేది యెట్లున్నను నలదమయంతులకు బరస్పరానురాగము గలిగించిన హంస ప్రచార మిందులేకుండుట కథకు లోపము గలిగించు చున్నదని మా యాశయము. సంస్కృతాంధ్ర నైషధ గ్రంథములయందును హంస ప్రస్తావ మున్నది గదా! ఇట్లెవరికి వా రిష్టానుసారముగ గ్రొత్తగ్రొత్త యుక్తుల గల్పించి వ్రాసినచో గొంతకాలమునకు నలుని చరిత్రలో ననేక భేదము లగపడి వాస్తవము మరుగు పడుచున్నది. ఇంకను గొన్ని నూతన కల్పనలు వ్రాయబడియున్నవి. మూలానుసరణముగ వ్రాయవలయునని మా యిష్టము. అప్పుడెట్టి శంకయుం బుట్టదు గదా!" (1895 మే, సం-8, సంచి-5.) అని చిత్రనళీయాన్ని విమర్శించింది. విమర్శ ఎంత ఉదాత్తంగాను, సంయమ సంయుతంగాను ఉండెదో పాఠకులకు విదితమే.

కవులు తమ కావ్యం ప్రజల సొమ్ము అనుకున్నప్పుడు, విమర్శకుడు తన విధి సంఘసేవ అనుకున్నప్పుడు, ఈలాంటి సద్విమర్శ సాధ్యం. అప్పుడు సంయమం, సహృదయత వాటంతట అవే అగుపడుతాయి. అయితే, కవి తన రచన ప్రజల దనుకోవడం, విమర్శకుడు తన పని సంఘసేవ అనుకోడం-ఈ రెంటికీ యౌగపద్యం కూడా అవసరం. ఈ రెండిటిలో ఏ ఒక్కటి ఉన్నా ప్రయోజనం విపరీతమే. కవి తన రచన—తన సృష్టి కనుక—గొప్పదనుకొని మురిసిపోతాడు. అందువల్ల ఎలాటి విమర్శనూ సహించలేడు. ఈ అసహనం చూచి విమర్శకుడు మరీ మరీ రెచ్చగొడుతాడు: కనుక విమర్శ అభివృద్ధికివాదోపవాదాల ఆర్భటి ఎలాంటిదైనా సుఖాంతమైన—సహనం మూలబంధం కావాలి.

ఈ సహనం మనలో ఇతరజాతుల అభ్యుదయం చూచైనా అభివృద్ధి కావలసింది: స్వాతంత్ర్యానంతరం. పొంగి పొర్ల వలసింది; పరాయి పాలనవల్ల కలిగిన అసహనం, అసంతృప్తి చీకటివేళ్ళతో కూలిపోయాయి గనుక. కాని ఎందుకో అలా జరుగలేదు. పరాయివాడు మొదుతూ వున్నప్పుడే మనలో మనం సహనంతో మెలిగేవారేమో నన్న అభిప్రాయమూ పొతుకుంటూంది కొన్ని రంగాల పరిణామ విపర్యాసం చూస్తే. స్వాతంత్ర్య సముపార్జనతో సమసిపోవలసిన కులమత తత్త్వం-విశృంఖలత కారణంగానో ఏమో మరింత సత్తువ చేకూర్చుకుని సాహిత్య రంగంలో తిష్ఠ వేసింది. పదవులు, ప్రాపకాలు, ఎన్నో దాక్షిణ్యాలు-వీటితో విలువకట్టే విచిత్ర పరిస్థితులు ఏర్పడ్డాయి. సహన సురభిలమైన కవి హృదయమూ, చిత్తశుద్ధి చిందులాడే విమర్శకుని మనస్సూ ఈ విపరీత పరిస్థితిలో తమ స్థాయిని నిలుపుకోడం ఎలా? రాజకీయరంగంలోని కుక్కమూతి పిందెలు సాహిత్య రంగంలోను పుట్టుకువచ్చినప్పుడు, దానిలోని ముఠా మనస్సు ఇక్కడా ముందుకు వచ్చినపుడు సద్విమర్శ-విమర్శ వికాసం-ఎలా సాధ్యం? వక్తలోను, శ్రోతలోను, సహృదయతతో పాటు సంయమం అవసరమని ఇదివరకే గుర్తించాము. ఇప్పటి విద్యా విధానం అలాటి నిస్పృక్ష శక్తినిగాని, సంయమాన్ని కాని, మనస్సును కాని పెంచిందా-అంటే మీన మేషాలు లెక్కపెట్టవలసిందే. కనుకనే విమర్శకుని దృష్టి కామిలా దూషితం కావడం, రచయిత దృష్టి అహంపూరితం కావడం సంభవించాయి.

సద్విమర్శ రావడానికి కావ్యం-చిన్నదైనా, పెద్దదైనా—విశిష్టత ఉండాలి. దాని కొక ప్రతీక స్థాయి ఏర్పడాలి. దాన్ని గుర్తించడానికి కొంతకాలం పడుతుంది. ఇప్పుడు వస్తున్న రచనలలో చాలవాటిలో సాంఘిక దృష్టితో పరిశీలించినా, తాత్త్వికదృష్టితో తరచినా పరిణతి చాలదు. కనుక అవి పండిత విమర్శకుల దృష్టికి ఆగడంలేదు: ఆగేవి కొన్ని ఉన్నా: వాటి రచయితలు విమర్శనను సహించరు.

కొందరు స్వాతంత్ర్యోద్యమం పుణ్యమా అని ప్రబోధకావ్యాలు వ్రాసి పెద్దవారయారు. వారిని కళాదృష్టితోగాని విషయైక దృష్టితో గాని విమర్శించడం సాధ్యం కావడంలేదు. అలాగే కొన్ని కవితాప్రస్థానాలకు మూర్ధాభిషిక్తులై ముడుచుకు కూర్చున్నవారూ ఉన్నారు. వర్తమాన స్థితిగతుల్లో ఆ ప్రస్థానాలనుగాని, కవిత్వాన్నిగాని, సూటిగా, సునిశితంగా విమర్శించడం ద్వేషం కోరి తెచ్చుకోవడమే: పగ పండించుకోడమే. అలాంటప్పుడు విమర్శకుడు రచయితతోనో, రచయితల వర్గం (ముఠా) తోనో సామానాధికరణ్యంగల అంశాలే ఏరుకొని శ్వేతాంబర సంయములలాగా చూచి చూచి తడివి తడివి అంగలు వేయవలసి వస్తుంది; వేస్తున్నాడు: "ఇదేమిటండీ మీరు పరోక్షంలో అలా అన్నారు; ప్రత్యక్షంలో ఇలా అంటున్నారు. అంతరంగములో అలా అన్నారు; బహిరంగంలో ఇలా అంటున్నారు" అని ప్రశ్నిస్తే, "ఎవరికి కావాలండీ గిల్లి కజ్జాలు వారితో? కొరివితో తల గోక్కోమంటారా?" అని ఎదురు ప్రశ్నలు;

వేస్తాడు. "మరి మీ చిత్తశుద్ధి, నిష్పాక్షికబుద్ధి, రససిద్ధి ఏమయూయండీ?" అని అంటే, "అనుకూల పరిస్థితి, సహనంతో వినేవాడూ ఉన్నప్పుడు అవన్నీని. కానప్పుడు నా నొసటనే పొద్దు పొడిచిందా? నాతో పాటు సంఘం—కనీసం ఆ రచయితా—పెరగనివ్వండి. నేను నోరు తెరవకపోతే శబ్దజాలమే నశించి పోదుకదా?" అంటాడు.

ఈ వైరస్యానికి కారణమేమిటి? మన మనస్సు—ముఖ్యంగా రచయితల మనస్సు—పెరగక పోవడమే. ప్రతివారూ, పెరవారిని విమర్శించినప్పుడు సంబర పడతారుగాని తమవరకూ వస్తే గింజుకుంటారు; గుంజుకుంటారు.

అదృ! నవీనుల్లో విమర్శాసహనం, స్తోత్ర ప్రియత్వం మితిమీరిపోయాయంటే అతిశయోక్తి కాదు. నేడు నేల నాలుగు చెరగులూ ఏకమౌతున్నాయి; వివిధ సంస్కృతుల సమ్మేళనం కారణాన. నవీనులలో ఆ సంస్కృతి సమ్మేళన దీధితులు ప్రసరించనే ప్రసరించాయి. ఆ వెలుగుతో తమ లోవెలుగును వారు మిళాయించడంలేదు. అనధికార పర్యాలకు పూనుకుంటారు. అర్హులెవరైనా ఆక్షేపిస్తే కస్సుమంటారు. అర్హతా, అంతరంగ పారిశుద్ధ్యం సంతరించుకొనడానికి మారు వ్యక్తిగత పరాభవంగా గ్రహించి కసి పెంచుకొని, మనసులోనే కుమిలికుమిలి మసి అవుతారు. తమ కెంతో భవితవ్యముంది కదా? మనస్సు పాదులో సామరస్యపు నీరుతో సహనపు నారును పెంచుకోవద్దూ!

ఈ పరిస్థితులలో ఎవరు పూర్వులలాగ 'వజ్రాయుధం' ఎత్తుతారు? ఎవరు 'ఉదయిని' తో జ్ఞానం ఉదయింపజేస్తారు? ఎవరు 'పరశువు'తో ప్రత్యక్షమౌతారు? ఎవరు 'చింతామణి'తో దోషామయాలు నివారిస్తారు? కనుకనే చిత్తశుద్ధి శూన్యమైపోతూంది రచయితల్లో.

మరి అయితే, రాబోయే విమర్శలు ఎలా ఉంటాయి? ఎలా రూపు దీర్చుకుంటాయి? వ్యంగ్యం ప్రధానంగా, ఉత్ప్రాస రచనల రూపంగా వస్తాయేమో! ఈ పద్ధతి అభిలషణీయంకాదు. మనకు నేటికీ ఒరవడి పడమటి గడ్డేకదా? అక్కడి ఉత్తమ స్థాయి సాహిత్య పత్రికలు తిరగవేస్తే తెలుస్తుంది; విమర్శలు ఎంత వీరవిహారం చేస్తాయో? సాహిత్యంలో అభిప్రాయభేదాలు వైయక్తిక స్నేహగౌరవాలకు అడ్డురావనే సత్యం ఎలా వెదజల్లుతూ ఉంటాయో? — నని.

సంఘంలో అలాంటి స్థితిని—సహృదయ సుందర మైనస్థితిని, సహనబంధురమైనస్థితిని — కల్పించడానికి, తద్ద్వారా సాహిత్యంలో అలాటి ఉన్నతిని సృష్టించడానికి మన మందరం పాటు పడవద్దూ! మనం ప్రతి దానికీ పంచవర్ష ప్రణాళికలు సిద్ధపరచుకుంటున్నాము: విమర్శ వికాసానికీ ఒక పంచవర్ష ప్రణాళికనో పంచదశవర్ష ప్రణాళికనో చివరకు పంచాదశద్వర్ష ప్రణాళికనో సిద్ధపరచుకుందామా?

ప్రతిరంగంలోను విమర్శ అభివృద్ధికి చిహ్నం కదా!

హేమ్నః సంలక్ష్యతే హ్యగ్నౌ
విశుద్ధిః శ్యామికాపి వా."

---

'సాహితీసుగతుని స్వగతం' (భారతి, 1959)
నుండి పునర్ముద్రితం

---





Open House:
May 31 & June 1
10.00 AM to 6.00 PM

Next Program
Begins
June 14

# Logistic Computer Training

*A Computer Training School With a Difference*

*Guaranteed job for the Top 10% students**

*Placement Assistance is available for all students through our consulting division*

*Logistic Solutions, Inc. (LSI)*
120 Centennial Avenue
Piscataway, NJ 08854
Minutes Away from Route 287, Exit 5
**Visit us at : www.logistic-solutions.com**

* Subject to compliance with LSI's criteria

*With over 7 years experience in consulting, LSI is now offering training programs for Beginners, which will train you in*

- *Fundamentals of computing*
- *Operating Systems : Windows, Unix and DOS*
- *Programming in "C*
- *RDBMS : Oracle with PL/SQL, Pro*C, Forms 4.5, Report 2.*
- *GUI : Visual Basic / Powerbuilder*

*Each of these modules can also be taken as a separate certificate course*

*Learn from the basics and become a Computer Pro in 160 hours*

**1-888-LSI TRAIN**


## ప్రకృతి–పరమేశ్వరుడు

ఆ నీల గగనమే నీ కేశపాశం
ఆ అరుణ బింబమే నీ ఫాల నేత్రం
ఆ తెల్ల మబ్బులే నీ భూతిరేకలు
ఆ సన్న గాలులే నీ వేడి ఊపిరులు

తలఊచు తరువులే ఫణి విప్పు నాగములు
భువినంటు కిరణములె నీ మేని కాంతులు
వినిపించు ఉరుములే ఢమరుకమునాదములు
చిటపటల చినుకులే కరుణ రస బిందువులు

ఎదలోని తలపులే కర్పూర హారతులు
ఈ యశ్రు బిందువులె అభిషేక తోయములు
ప్రార్థించు మనసులే పూజించు కుసుమాలు
ఇలకు జారెడి విరులె నీ మధుర దీవెనలు

--సుప్రభ

# పాహిమాం

మ.కో. అద్రిపైనను నాట్యమాడెడి అంబికేశ్వర చెప్పరా
రుద్రుడంచును ధాత్రినిచ్చట రూఢినొందితి వేలనో
భద్రమూర్తిగ నీవుకన్పడ భావమందున నాకిటన్
ముద్ర ఏలనొ రౌద్రమూర్తిగ భూతనాధుని కీభువిన్
మ.కో. విత్తమేమియు నీకు కాన్కగ యీయలేను శుభంకరా
చిత్తమొక్కటె యివ్వజాలిన చిన్నదానిని శంకరా
కత్తిసాములు చేయలేనిక కావరా కరుణాకరా
రిత్తజేయక నాతిపూజలు వేగరమ్మిక బ్రోవగన్
మ.కో. బాలచంద్రుడ కాకపోతిని పైడిపూవుగ నవ్వగన్
కాలసర్పము కాకపోతిని కంఠమందున ఆడగన్
ఫాలమందున వెల్గగానట పావకుండను కానిటన్
నీలకంథర కావరాయిక నిల్వలేనిక భూమిపై
తరల. గరళకంఠుడ వంచు నన్నిట గారవింపగ నా మదిన్
గరళమీయగ నాకు యీవిధి గౌరినాధుడ నాయమా?
ఉరగహారికి నీకు చెల్లును యుంచశ్రీనట కంఠమున్
తరుణి కేవిధి సాధ్యమౌనుర దక్షనాశక చెప్పరా!
మ.కో. కానిదయ్యెన? నీకు శంకర కల్కినిత్యము కొల్వగన్
ఏనుగైనను మ్రింగలేనిది యీవిషంబిట నీయగన్
మేనిపైనను మచ్చచూపను, మిత్తి గొంగవు నీవలెన్
శ్రీనిమింగియు చూపుదిచ్చట చిత్తమందున ప్రేమమున్
మ.కో. పన్నగేంద్రుని మేనదాల్చెడి పాపహారికి నీకిటన్
విన్నపంబుల చేసికొందును వేదవేద్యుడ వంచిలన్
చిన్నదానిని తప్పిదంబులు చిత్తముంచక శీఘ్రమే
కన్నతండ్రిగ ఆదుకొమ్మిక కాలకంఠుడ ప్రేమతో...
తరల. శుభములిచ్చెడి సామివంచును చూపి భక్తిని నీపయిన్
విభుడవంచును సంతతంబును వేడుచుందును యీధరన్
త్రిభువనార్చిత చంద్రశేఖర రేపుమాపని చెప్పకన్
అభయమిమ్మిక వెంటనేయిట అంబికాపతి, ప్రేమతో
మ.కో. పాహియంటిని పాదమంటుచు ఫాలలోచను భర్గునిన్
దేహచింతయు వీడి యిచ్చట దేహియందును దేవరా
మోహమేమియు చూపబోనిట మృత్యునాశక శ్రీహరా
స్నేహభావము చూపినీవిక చేరదీయర శంకరా!

--సుప్రభ

# స్మృతిలో ముగ్గు

ధనుర్మాసపు చలిలో వాకిట్లో వేసిన సంక్రాంతి ముగ్గు
నా స్మృతి ఫలకంలో ప్రతిఫలించిన జ్ఞాపకాల ముగ్గు

అయ్యా! అమెరికాలో ఈ చలి ఎలా తగ్గు?
పుచ్చుకో వెచ్చగా గ్లాసులో స్కాచ్ పెగ్గు
కప్పుకోవయ్యా నిండుగా ఒక వులెన్ రగ్గు
లేదా, ఉండనే ఉంది త్రిమూర్తులకు కూడా తప్పని జవరాలి హగ్గు!
ప్రొద్దున్నే శరీరానికి చైతన్యం తెచ్చిన కాఫీ మగ్గు

పండుగ పబ్బాల్లో మస్తుగా జీడిపప్పు వేసిన సగ్గు
బియ్యపు పరమాన్నాల రుచులలో ఏమిటి తగ్గు?
నీటిలో చేతితో పిసికి తీసిన చింతపండు మగ్గు
మన వంటలకి ప్రాణం పోసిందని చెప్పడానికి లేదు నాకు సిగ్గు
గుర్తుందా నీకిప్పటికీ? మన చిన్ననాటి రైల్వే బొగ్గు
డేగిసా క్రింద పొయ్యిలో చుయ్యి మంటున్న ఆరీఆరని మసిబొగ్గు

మండుతున్న వేసవుల్లో పట్టిన చెమట పోతల మగ్గు
గుమ్మాల ముందు దిగిన సైకిళ్ళపై పాల జగ్గు
చిన్నారులకు పట్టలేదా గోకర్ణాలతో పాల ఉగ్గు?
పట్టవా మరి చంటి పిల్లలకు జలుబూ, దగ్గూ?

శోభనంలో ఒలకబోసిన జవరాలి తొలిసిగ్గు
కొత్తవారి సన్నిధిలో అమ్మ చెంగు వదలని చిన్నారి సిగ్గు
బట్టతల బాబులకి కుర్రతనాన్ని ప్రసాదించిన విగ్గు

నీతీ, నిజాయితీ కరవైన ఈ జీవితపుటెడారిలో స్వార్థం భగ్గు
మంటున్నా, లెక్కచేయక నీతో కొనిపో మంచితనమనే మంచినీటి జగ్గు
వీలయితే ఉన్నతాశయాలతో ఈ జీవన సంగ్రామంలో నెగ్గు
కానీ తల పెట్టకు ఎన్నడూ ఇతరులకు ఎగ్గు
చరాచర ప్రకృతిలో ఆ సర్వాంతర్యామి ముందు నీ తలని మొగ్గు

-- 'సన్యాసి'



# ప్రస్తుతం వస్తున్న సినిమాల్లో స్త్రీ పాత్రలు

– జి. కృష్ణమోహన్



ఆంధ్రజ్యోతి తెలుగు కళా సమితి (న్యూజెర్సీ) రాజాలక్ష్మి ఫౌండేషన్ (మద్రాస్), 'కథలు, వ్యాసాల' పోటీలో 'సినిమాల్లో స్త్రీ పాత్రలు' అనే అంశంపై ఎంపికై 500/- రూపాయిలు పొందిన ఉత్తమ వ్యాసం.

మన సినిమాల్లో స్త్రీ పాత్రల వైచిత్రి విలక్షణమైంది. అవి చాలా చిత్రంగా కూడా కనిపిస్తుంటాయి. భారతదేశంలో సినిమాలు మొదలుపెట్టిన దగ్గర నుంచి ఇప్పటి వరకు స్త్రీలు ప్రధానంగా వెండితెరపై అలంకరించబడిన బంగారు బొమ్మలగానే చిత్రీకరించబడుతున్నారు. జీవమున్న పాత్రలు, మనుషులుగా రూపొందించబడిన పాత్రలు మన సినిమాల్లో అరుదుగా కనిపిస్తాయి. వ్యాపారచిత్రాలలో స్త్రీ పాత్రలను ప్రధానంగా మూడు రకాలుగా మనం గుర్తించవచ్చు. అవి పవిత్రత–పతిత–సూపర్ ఉమెన్. ఈమధ్య సినిమాల్లో స్వతంత్ర భావాలకు – పాతివ్రత్యానికీ మధ్య సంఘర్షణకు గురయ్యే పాత్రలు కనిపిస్తున్నాయి. అయితే ఇంత చరిత్ర గల భారతీయ సినిమాల్లో స్త్రీలనూ, వారి సమస్యలను సానుభూతితో సహజంగా, సవ్యంగా చిత్రించిన సినిమాలు లేవా అంటే వున్నాయి. అరుదుగానైనా మంచి సినిమాలేవున్నాయి.

నాగరికత పెరిగేకొద్దీ నైతికత దిగజారుతోందని ప్రస్తుతం వస్తున్న సినిమాల్లోని స్త్రీపాత్రల చిత్రీకరణను చూస్తే తెలుస్తుంది. గత దశాబ్ద కాలంగా చిత్రరంగం సాంకేతికంగా ఎంతో అభివృద్ధి చెందినది. పాత్రల వేష భాషల్లో, చిత్రీకరణలో, కథా గమనంలో ఊహించని మార్పులు వచ్చాయి. కానీ స్త్రీని జనాభ్యుదయానికి దోహదపడే విధంగా వుండే పాత్రలు అరుదుగానే వచ్చాయని చెప్పాలి. వ్యాపారచిత్రాలనలావుంచితే, ఇటీవల పాపులర్ సినిమాలు, ఆర్ట్ ఫిలింలు అని పేరుబడిన కొన్ని సినిమాల్లో స్త్రీ పాత్రలను, సమస్యలనూ చాలా సున్నితంగా, వాటికున్న సంక్లిష్టతను అర్థం చేసుకుంటూ చిత్రించడం ముదావహం. తల్లిగా, సోదరిగా, భార్యగా, ప్రియురాలుగా పాత్రలపరంగా ఇదివరకటికంటే సినిమాల్లోలాగా స్త్రీ పాత్రలు పూర్తిగా పురుషునిపై ఆధారపడివుండేవిగా కాకుండా, కథానాయకి ప్రధాన భూమిక గల చిత్రాలు నిర్మించడం నిజంగా ఆహ్వానించదగిన విషయం. అప్పడప్పుడూవచ్చే ఇటువంటి సినిమాలను మినహాయిస్తే వాటికీ, నేటికీ ఎన్నో చిన్న చిన్న మార్పులు తప్పిస్తే మౌలికమైన మార్పులు చెప్పుకోదగినంతగా లేవని చెప్పవచ్చు. అయితే స్త్రీపాత్రల స్వరూప చిత్రీకరణలో మాత్రం విపరీతమైన మార్పు కనిపిస్తోంది. ఆశ్చర్యంకల్గించే విషయం ఏమిటంటే పాత్రల స్వభావ, స్వరూపాల మధ్య తారతమ్యం అగాథమయమే అవుతోంది. అశ్లీలత అందలమెక్కుతోంది. అసభ్యత అంచెలంచలుగా ఎదుగుతోంది. మానభంగం వంటి అకృత్య సంఘటనలు వుంటే వాటిని దర్శకులు తమ ప్రతిభా పాటవాలతో ఆ విషయాన్ని సింబలైజ్ చేసి చూపించడమే కాక, ఆ సంఘటన తాలుకు బాధను, వ్యధను కూడా ప్రేక్షకులకు కలిగేలా చిత్రీకరించేవారు. కానీ నేటి దర్శకులు వాస్తవికత, యదార్థత అనే పేర్లతో నగ్నత్వాన్ని నఖశిఖపర్యంతం చిత్రీకరించి, అదికూడా ఒక కళగానూ, తమ ప్రతిభాపాటవాలుగానూ చాటుకుని ప్రేక్షకుల బలహీనతను సొమ్ము చేసుకుంటున్నారు. ఎక్కడో ఒక కుగ్రామంలో ఒక స్త్రీని ఆ గ్రామ పెత్తందార్లు శిక్షపేరుతో నడిరోడ్డు మీద నగ్నంగా నడిపిస్తే, ఆ దౌర్జన్య, దౌర్భాగ్య సంఘటనను యదార్థ కథ పేరుతో యదాతథంగా చిత్రీకరించి దేశం మొత్తానికి – కాదు కాదు – మొత్తం ప్రపంచానికే చూపించడం నేటి స్త్రీపాత్రల చిత్రీకరణ ప్రక్రియకు పరాకాష్ఠ.

ఇక పాటల విషయానికి వస్తే పాత్ర స్వభావానికి ఎంత మాత్రం సంబంధంలేని, పొంతనలేని దుస్తులతో, అశ్లీల సాహిత్యంతో, అసందర్భ అంగాంగ ప్రదర్శన నేటి సినిమాల్లో అతిముఖ్య భాగం పాత్రోచితంగానే దుస్తులు ధరిస్తున్నామనీ, నటిస్తున్నామనే తారామణుల స్టేట్‌మెంట్లు, 'నభూతో నభవిష్యతి' అనే నిర్మాత, దర్శకుల సూక్తోపదేశాలూ ఉన్నంత కాలం స్త్రీ పాత్రల్లోనూ, వాటి చిత్రీకరణల్లోనూ, ఆరోగ్యకర మార్పులను ఆశించలేం. విత్తునుబట్టి వృక్షం అని నానుడి. విత్తే విత్తు సరియైనదైనపుడు మంచిచెట్టే పుట్టుకొస్తుంది. సినీ రంగంలో సరియైన విత్తు, అంటే ఇతివృత్తము. పాత్రల స్వరూప, స్వభావాలు వాటిని ఎంచుకోవలసినది సినిమారంగంవారే కనుక వారే ఈ విషయాలకు, వాటి తదుపరి ప్రభావాలకూ బాధ్యత వహించవలసి ఉంటుంది. కాబట్టి సినీరంగంవారు సమాజంయెడ, ముఖ్యంగా సినిమాల ప్రభావానికి గురయ్యే యువతయెడ, తమ బాధ్యతలను గుర్తెరిగి పాశ్చాత్య సినిమాల ప్రభావాలకు లోనుగాక, మన సంస్కృతీ, సంప్రదాయాలకు అనుగుణంగా మన ప్రస్తుత సమాజ వాస్తవ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని తదనుగుణంగా ప్రయోజనాత్మక, ప్రదర్శనాత్మక సినిమాల నిర్మాణానికి పూనుకుంటారని ఆశిద్దాం, సినీకళను సమాజానికి సత్‌సందేశాన్ని అందివ్వగల ముఖ్య కళగా ఋజువు చేస్తారని ఆకాంక్షిద్దాం.

Corals, Pearls, Jade, Crystals
Turquoise and Costume Jewelry
AT DISCOUNT PRICES

NEETHA CORALS

IMPORTER

Call: Neeta Acharya
34-36, 70th Street
Jackson Hts. NY 11372

* 4 Blocks from Sam & Raj
* 2 Miles from Hindu Temple via Northern Boulevard
* Open 7 days by appointment
* Mail Orders Welcomed

(718) 779-2947

LAKSHMI VADAPALLI, M.D.

Board Certified in Internal Medicine

* SPECIALIZING IN DIABETES *

New Patients Welcomed

Accept Co-Med, Medicare, Pru-Care, Aetna Metlife

(908) 821-0873

3084 Highway 27
Kendall Park, NJ 08824

Call for Hours and Appointment
Weekend and Evening Hours Available

**The Telugu Fine Arts Society, Inc.**
(A TAX EXEMPT & NOT FOR PROFIT CORPORATION)
10 Taylor Run
Holmdel, NJ 07733
తెలుగు కళా సమితి

## MEMBERSHIP APPLICATION FORM

From__________ To__________ (New/Renewal)
(Month/Year) (Month/Year)

MEMBER: (Dr./Mr./Mrs./Ms.) __________ Last Name __________ First Name

SPOUSE: (Dr./Mr./Mrs./Ms.) __________ Last Name __________ First Name

SPOUSE: (Dr./Mr./Mrs./Ms.) __________ Maiden Last Name __________ Maiden First Name

CHILDREN/ DATE OF BIRTH __________ __________

ADDRESS: __________
Number Street Apartment No.
__________
City State/Zipcode

PHONE: __________ Home (Member) __________ Office (Member)
__________ E-Mail __________ Office Phone (Spouse)

OCCUPATION: __________ Member __________ Spouse

I do not have any objection to publish my name/spouse's name/children's names/ children's ages/dates of birth/address/phone number/e-mail number/my occupation /spouse's occupationIn TFAS annual directory.
(PLEASE STRIKE OUT UNWANTED ITEMS)

SIGNATURE: __________ DATE: __________

**MEMBERSHIP DUES: ( ) LIFE $150 ( ) ANNUAL $25**

**Please make checks payable to Telugu Fine Arts Society and mail it along with duly completed application form to: TFAS, c/o Rao P. Potharlanka, 30 conduit St., Succasunna, NJ 07876.**

Children of members automatically become members of TFAS Youth Association. Children above 18, working and living away from home should seek membership separately.

Telugu Jyothi is being sent every month to the members of the Telugu Fine Arts Society by THIRD CLASS BULK MAIL. The US Postal Authorities told us that it normally takes one to three weeks to deliver. We cannot afford to send it by First Class Mail as it costs $0.98 per issue. The Post Office will not redirect the Third Class Mail unless specific instructions are given to the mail person. When the magazine is returned to TFAS, it is charged $0.30 - $0.45 for each such returned issue. Therefore it is imperative on the part of the members to send in their CHANGES IN ADDRESSES. Telugu Jyothi is the only Telugu Magazine published in the United States and distributed nationally to all members since 1984 without fail. Please help us to help you.

**********************************************

**Matrimonials.................................. February 1998**

**F98011002**: Telugu Brahmin parents, Koundinyasa Gotram, seek a groom for their daughter, 26 yrs., height 5'4½", MS (Biology), F-1 Visa. Send biodata with photo to the address given below.

**F98011012**: Correspondence invited from professionals, non-smokers, non-alcoholics, vegetarians, US Educated, for Telugu Brahmin Attorney, Educated here, 28 yrs, 5'3", US Citizen, employed in Manhattan. Family from Mid-Atlantic Area, P.O.Box 2319, Jenkintown, PA 19046.

**F98021021:** Alliance invited for Telugu Brahmin girl, MA, age 32, 5'3", fair, beautiful with a pleasant nature from people settled in USA or India. Please send photo, biodata and horoscope if available to the address given below.

**M97090805**: Hindu parents invite alliance for their handsome engineer son 27 yrs., 5'10" from good family, educated, beautiful girls, 22-25 yrs, 5'6"-5'8". Please reply with biodata and photo to the address given below.

**M97110814:** Well-settled Telugu Speaking Brahmin Physician parents in U.S.A. seek alliance for their 5'11 1/2" smart, handsome son, M.B.A., from beautiful, tall, accomplished, talented professional girls between ages 25 and 29 with similar background in U.S.A./India/UK/Canada. Please respond with photo and bio-data to the address below.

**M98010822:** Correspondence invited from Brahmin girls with H1 visa/US Citizens/Green card holders getting citizenship shotly, for handsome Telugu Brahmin Doctor, 31, 5'6"/120 lb/excellent USMLE scores. Pl. respond with returnable photograph for early marriage.

**M9802831:** Sister invites correspondence for a fair and good looking brother - 29 yrs, 5'8", M.S. Comp(U.S.), Kapu, H-1, owns a consulting firm- from engineer/MCA/ or any professional brides, below 28 yrs. Please call (732) 605-0377.

**Address for correspondence when the advertisers request to send to an address:** 1 Woodlake Drive, Piscataway, NJ 08854. When responding to this address please send us the particulars of the respondent. TFAS, TJ or any of its members are not responsible for any consequences arising out of this column.

For members of TFAS of good standing (for their immediate family like brothers, sisters, daughters and sons) the matrimonial ad appears SIX consecutive times free of charge. If they would like to continue the ad for another six times in a batch, a written request has to be made. This is only to avoid repetition for a longer period. For non-members, the ad donation is $5 per insert per month. We request the members not to insert on behalf of not-immediate family.

**Coding: 1st ltr: Male or Female; Next two digits: Year, Next two digits: Month in which the ad appeared first. Next three digits: Serial number; Next digit: Number of times it appeared.**




## తృతీయ ఉత్తమ రచనల పోటీ

"బహుధాన్య" నామ సంవత్సర ఉగాది (మార్చి 29, 1998) సందర్భంగా, అమెరికాలో నివసిస్తున్న తెలుగు రచయితలను ఉత్తేజ పరిచే ఉద్దేశంతోనూ, ఔత్సాహిక రచయితలను ప్రోత్సహించే అభిలాష తోనూ, ఈ ఉత్తమ రచనల పోటీని నిర్వహిస్తున్నాం. వరుసగా ఇది మూడో సారి. బహుమతి గ్రహీతలకి ప్రశంసా పత్రం, పారితోషికం ఇవ్వబడతాయి. ఈ పోటీలో పాల్గొని, మా ఆశయాలని సఫలీకృతం చేయమని తెలుగు రచయితలని అర్థిస్తున్నాం.

**ఉత్తమ కథానిక**

ప్రథమ బహుమతి: $116, ద్వితీయ బహుమతి: $58

**ఉత్తమ కవిత**

ప్రథమ బహుమతి: $116, ద్వితీయ బహుమతి: $58

**ఉత్తమ నవల: $200**

కథలు, గేయాలు, నవలలు మాకు చేరవలసిన ఆఖరి తేదీ: మార్చి 29, 1998 (ఉగాది)

ముఖ్య అంశాలు:

1. తెలుగులో కథానికలు పది పేజీలు, గేయాలు నాలుగు, నవల రెండు వందల పేజీలు వ్రాత ప్రతిలో మించ కూడదు.
2. ఉత్తర అమెరికా నివాసులైన రచయితల అముద్రిత, స్వీయ రచనలు మాత్రమే పోటీకి అంగీకరించ బడతాయి. కలంపేరు తో వ్రాసినా, అసలు పేరు, చిరునామా, ఫోన్ నెంబరు, ఈ-మెయిల్ అడ్రసు మాకు తెలియ పరచాలి.
3. రచనలు వ్యావహారికంలో గాని, గ్రాంథికంలో గాని ఉండవచ్చు.
4. ఉత్తమ రచనల నిర్ణయం డా. పెమ్మరాజు వేణుగోపాల రావు (అట్లాంటా) గారి ఆధ్వర్యంలో అజ్ఞాత న్యాయ నిర్ణేతలు ఐదు ఏడు గురు, కలిసి, నిర్ణయిస్తారు.
5. బహుమతి పొందిన రచనలు, ప్రచురణార్హమైన ఇతర రచనలు వీలుని బట్టి పుస్తక రూపేణా ప్రచురించ బడతాయి.
6. రచనలు వేలూరి వారి "పోతన" ఫాంట్స్ లో టైప్ చేసి పంపించి, మాకు సహాయ పడితే చాలా కృతజ్ఞతలు.

**రచనలు పంపించ వలసిన చిరునామా**

Vanguri Foundation of America , Inc
P.O. Box 1948
Stafford ,TX. 77497

**For more information :**

Dr. P. Venugopala Rao
Home phone: (404) 634 4982
Work phone: (404) 727 4297
Fax phone: (404) 727 0873
E-mail: phspvr@physics.emory.edu

Dr.Vanguri Chitten Raju
Home phone: (281) 493 9054
Work phone: (281) 277 0445
Fax phone: (281) 277 6050
E-mail: pantex@wt.net



## ప్రప్రథమ
## అమెరికా తెలుగు సాహితీ సదస్సు

(First Telugu Literary Symposium Of America)

## MAY 23-24, 1998
## Atlanta, GA

అమెరికాలో తెలుగు భాషని ఉత్తమ స్థాయిలో నిలబెట్టి, సముచిత గౌరవం ఆపాదించాలనే ఆసక్తి ఉన్న వారు, రచయితలు, భాషాశాస్త్రంలో పండితులు మొదలైన తెలుగు భాషాభిమానులందరూ కలుసుకునే సదవకాశం కలిగించే సదుద్దేశంతో, అమెరికాలో మొదటి తెలుగు సాహితీ సదస్సు అట్లాంటా (జార్జియా) లో మే నెల, 23-24, 1998 జరగ బోతోంది.

(Memorial Day Week End, 1998)

ఈ సభలలో పాల్గొనదలిచిన వారూ, సభా నిర్వహణ లో తోడ్పడదల్చుకున్న వారూ, ఈ క్రింది వారిలో ఎవరినైనా సంప్రదించండి.

వంగూరి ఫౌండేషన్ ఆఫ్ అమెరికా
హ్యూస్టన్, టెక్సాస్

వంగూరి చిట్టెన్ రాజు
Home Phone: (281) 493-9054
Work Phone: (281) 499-4444
Fax: (281) 499- 8179
E- mail: pantex@wt.net

పెమ్మరాజు వేణుగోపాల రావు
Home Phone: (404) 634-4982
Work Phone: (404) 727-4297
Fax: (404) 727-0873
E-mail: PHSPVR@PHYSICS.EMORY.EDU

## Answers to 20 Questions:

1. Delaware 2. Hawaii 3. Alaska 4. Rhode Island 5. New Jersey 6. Virginia 7. Washington 8. Florida 9. Minnesota 10. Georgia 11. Louisiana 12. Idaho 13. Michigan 14. New York 15. Wyoming 16. Texas 17. Pennsylvania 18. California 19. Tennessee 20. Massachusetts.

---


# MEL'S AUTO REPAIR
**(NORIN GAS STATION)**

*Affordable Prices, Quality Work & Guaranteed*

157 English Town Road, Old Bridge, NJ

**723-0095**

ASK FOR ANJAN OR JOHN

- Fuel Injection, diagnostics, head gaskets & motor work
- Tires - Pirelli, Cooper, General at wholesale prices
- Preventive maintenance on all vehicles foreign and domestic. 15K, 30K, 60K, at discount prices

**20% OFF**
Timing Belts Or Muffler/Exhaust Installation Or Shocks/Struts Installation
20% Off Discount Cannot Be Used In Conjunction With Other Services Shown
Not Valid With Any Other Offer
With Val-Pak Coupon Only
Expires 5/31/97

***OIL CHANGE FILTER & LUBE**
Up To 5 Qts. 10W30 Oil
Only $12.95*
*On Most Cars
Not Valid With Any Other Offer
With Val-Pak Coupon Only
Expires 5/31/97

**BRAKE SPECIAL**
FOR LIMITED TIME
Two Wheel Disc/Drum Brakes*
$45.00*
Install new pads or shoes, inspect calipers and master cylinder, check lines, hoses, resurface drums or rotors. Warrantied up to two years or 24,000 miles. *Semi metallic pads extra, hub type rotors and rear disc extra.
Not Valid With Any Other Offer
With Val-Pak Coupon Only
Expires 5/31/97

**BASIC TUNE-UP**
Only 4 Cyl.
$29.95
6 & 8 Cyl Slightly Higher
Not Valid With Any Other Offer
With Val-Pak Coupon Only
Expires 5/31/97

0297/0198

WE ACCEPT VISA/MC,AMEX,DISCOVER.

QUALITY WORK,AFFORDABLE PRICES &WARRANTY


---


Tel:(212) 888-3900

Fax: (212) 888-4783

**SVR SECURITIES, INC.**
**155 E. 55TH STREET..SUITE 4K**
**NEW YORK, NY 10022**
Member NASD/SIPC

**Vaikunta Murty Gulivindala**
***President***

**(800) 469-5592**

*SVR* is successful brokerage house offering a wide range of investment choices. Our investment philosophy consists of capital preservation, growth, personalized service and client satisfaction.

SVR

*Investment Choices*

*STOCKS & BONDS
*Treasuries & Options
*IRA and Pension Plans
*Mutual Funds
*Zero Coupon Bonds & CD's

***Accounts Insured up to $50 million***

***Clearing Agent***
***Pershing/DLJ Secutities***

***Traders and Broker Inquiries welcome!***

1296/1197



Sekhar Vemparala MBA, CFP

## American Express Finanical Advisors Inc.

# When You Empty Your Desk, Should You Empty Your 401(k)?

Regardless of why you left your job, don't leave your 401(k) behind; it could limit your options and restrict your financial flexibility at a time when you may need it most.

Discuss your changes and your options with someone who's part of your future, not your past. Call today for a free, no-obligation consultation.

*Personal advice for personal change.*

**Sekhar Vemparala MBA, CFP**

**61, South Paramus Road, Mack Center IV, Paramus NJ 07652**

**(800) 437-8526**

AMERICAN EXPRESS®

FINANCIAL ADVISORS

# Shanthi Travel, Inc.

194 DIAMOND BRIDGE AVENUE
HAWTHORNE, NEW JERSEY 07506

**Phone: (973) 423-4444**
**Fax: (973) 423-4459**

AUTHORIZED AGENT FOR AIR INDIA
DELTA, LUFTHANSA & SINGAPORE AIRLINES

FRIENDLY & COURTEOUS SERVICE

FULLY COMPUTERIZED

WE SPEAK TELUGU, HINDI, KANNADA & URDU

ALL DOMESTIC & INTERNATIONAL TRAVEL

TICKETS SENT BY FEDERAL EXPRESS FOR NEXT DAY DELIVERY

COMPLETE VACATION & BUSINESS TRAVEL

Please call
**Satyam Srikonda CTC**
**Shanthi Srikonda CTC**

**HOURS**
Mon. – Fri. : 10 am - 6 pm
Saturday : 10 am - 2 pm

PLEASE CALL (973) 423-4444 ANY TIME FOR EMERGENCIES

AMERICAN EXPRESS **Travel Agency** Representative

Member ASTA American Society of Travel Agents